# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 18, జులై 2026 16 పేజీలు




# రామయ్య సేవకు వైదికుల.. నియామకం

**రవీంద్రభారతిలో పారదర్శకంగా నియామకం**

**మంత్రి చేతుల మీదుగా అర్హులకు పత్రాలు**

భద్రాచలం కల్చరల్, జూలై 17 (ప్రభాతవార్త) భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో ఖాళీగా ఉన్న వైదిక, మతపర సేవా పోస్టుల భర్తీ ప్రక్రియకు శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా జరిగినది. మొత్తం 21 వైదిక పోస్టులకు అర్హులైన అభ్యర్థులకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఎంపిక ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్య, కమిషనర్ హనుమంతరావు, అదనపు కమిషనర్లు జ్యోతి, శ్రీనివాసరావు, భద్రాచలం దేవస్థానం ఈవో దామోదర్ రావు, దేవాదాయ శాఖ సలహాదారు గోవింద హరి, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్, చీఫ్ ఎగ్జామినర్ శ్రీరామ ఘనపాటి, సీతా డైరెక్టర్ విజయ రాఘవాచార్యులు, యాదాద్రి ఈవో భవాని శంకర్, వివిధ దేవాలయాల ఈవోలు, పరీక్షల

2వ పేజీలో...




# పిల్లల ప్రాణాలకు విలువ లేదా..?

**ప్రైవేట్ విద్యాసంస్థల బస్సుల్లో నిబంధనలకు తూట్లు..**

**భద్రతను గాలికొదిలేసిన యాజమాన్యాలు..!**

**మద్యం మత్తులో కేఎల్ఆర్, ఎస్ఆర్‌డిజి కళాశాలల బస్సు డ్రైవర్లు**

**కేసులు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు**

కొత్తగూడెం క్రైమ్, ప్రభాతవార్త

ఉదయం పిల్లలను ఇంటి వద్ద నుంచి కళాశాలలు, పాఠశాలలకు తీసుకెళ్లే బస్సుల్లో వారి భద్రత ఎంత మేర ఉందన్న ప్రశ్న ఇప్పుడు జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల పాల్వంచలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ప్రైవేట్ కళాశాలకు చెందిన బస్సు డ్రైవర్ మద్యం సేవించి విద్యార్థులతో ప్రయాణిస్తుండగా పట్టుబడిన ఘటనతో ప్రైవేట్ విద్యాసంస్థల బస్సుల నిర్వహణపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో వందలాది ప్రైవేట్ స్కూల్, కాలేజీ బస్సులు ప్రతిరోజూ వేలాది మంది విద్యార్థులను తరలిస్తున్నాయి. అయితే నిబంధనల ప్రకారం డ్రైవర్ల అర్హతలు, అనుభవం, వైద్య పరీక్షలు, వాహనాల ఫిట్‌నెస్, భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేస్తున్నారా అనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం కనిపించడం లేదు.పిల్లల ప్రాణాలకు విలువ లేదా..?తాజా ఘటనలో డ్రైవర్ మద్యం సేవించి విధులు నిర్వహించడమే కాకుండా విద్యార్థుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడం తీవ్ర నిరక్ష్యాన్నికి

2వ పేజీలో...

# ప్రత్యామ్నాయ పంటలే సాగుచేయండి



2వ పేజీలో...

**తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉండనున్నాయి**

**శాస్త్రవేత్తల అంచనా ప్రకారం నడుచుకోవాలి**

**ప్రత్యామ్నాయపంటలనే సాగుచేయాలి..**

**కూసుమంచి మండలం పోచారం గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

కూసుమంచి, జూలై 17 (ప్రభాతవార్త) :
సూపర్ ఎల్ నినో ప్రభావంతో తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు నెలకొననున్ననేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయపంటలనే సాగుచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సూచించారు. శుక్రవారం కూసుమంచి మండలం పోచారం గ్రామంలో వరిసాగుచేస్తున్న రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...వరి పంట సాగుచేయడానికి ఈ సారి సరిపోయేంత వర్షపాతం నమోదు కాదని, ఎక్కువ నీటి ఆధారంతో సాగయ్యే పంటలను

# దమ్మపేట దారుణాలపై.. కలెక్టర్ సీరియస్?

**కీలక రెవెన్యూ అధికారుల సస్పెన్షన్ తప్పదా**

**కొద్దిరోజుల్లోనే రూ.10కోట్ల ఏజన్సీ భూమి హాంఫట్**

**రూ.లక్షల లంచాలు దండుకున్నట్లు ఆరోపణలు**

**నాగుపల్లి..ముష్టిబండ.. గొల్లగూడెం రెవెన్యూల్లో బరితెగింపు**

**మళ్ళ సత్యం వ్యవహారంలో ఇంతకీ పోలీస్ కేసు ఎవరిమీదో**

**సమస్యకు కాలదోషం పట్టించే ప్రయత్నమేనా**

**సమాచారం ఇచ్చేందుకు జంకుతున్న యంత్రాంగం**

**ఆర్ఓఆర్ ప్రొసీడింగ్సే లేవంటున్న ఓ ప్రబుద్ధుడు**

అశ్వారావుపేట/దమ్మపేటప్రభాతవార్త :
దమ్మపేట రెవెన్యూ దారుణాలపై జిల్లా కలెక్టర్ చాలా సీరియస్‌గా ఉన్నట్లు రూఢీగా తెలుస్తున్నది. ఏజన్సీలో కేవలం "వారసత్వ మాడ్యుల్" కి మాత్రమే సావకాశం ఉన్నందున.,దీన్ని అడ్డుపెట్టుకుని ఇక్కడి యంత్రాంగం సాగించిన అరాచకాలు అన్నీఇన్నీ కావు. ఛస్తేనే వచ్చేది వారసత్వం కాబట్టి..అడ్డగోలుగా ఎవరినో ఒకరికి దొంగ మ్యుటేషన్ ఇచ్చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు దోచిపెట్టేందుకు.,బతికున్న వాళ్లని రికార్డుల్లో నిలువునా చంపేయడం ఇక్కడ ఆనవాయితీగా మారింది. వీళ్ళకి పై అధికారుల భయం లేదు. రెవెన్యూ మంత్రి అంటే లెక్కేలేదు. మళ్ళ సత్యం రోడ్డెక్కడంతో దమ్మపేట రెవెన్యూ భాగోతం బట్టబయలైంది తప్పా.,నాగుపల్లి లో 6 ఎకరాలు, ముష్టిబండలో తాజాగా 2ఎకరాల 2 కుంటల భూమిని 1/70 సవరణలకు విరుద్ధంగా స్వయంగా తహశీల్దార్ నాయకత్వంలోనే గిరిజనేతర రైతుల మధ్యన (వాళ్ళు ఒక కుటుంబంలోని వారసులు కాకున్నా) సక్సెషన్స్ ఇచ్చిపారేశారు.

2వ పేజీలో...



# దమ్మపేట దారుణాలపై కలెక్టర్ సీరియస్ !?

## మొదటి పేజీ తరువాయి..

నాగుపల్లి వ్యవహారంలోనైతే "పార్టేషన్" చేశారు. నిజానికి భూభారతిలో ఈ వీలు లేకున్నా "పాత తహశీల్దార్ అవినీతికి టెంకాయ కొడితే ప్రస్తుత అధికారి ఈ మహా యజ్ఞాన్ని" విజయవంతంగా పూర్తిచేశారు. ఈ భాగోతానికి సంబంధించి ఒరిజినల్ పట్టాదారులెవరు., ప్రస్తుతం మ్యుటేషన్ పొందింది ఎవరు., వీళ్ళంతా ఒక కుటుంబంలోని వారేనా.,అసలు పార్టేషన్ మాడ్యుల్ లేకున్నా ఎలా చేశారు., దీనిపై త్వరలో ప్రబాతవార్త సమస్త ఆధారాలతో కూడిన కథనాలను అందించనున్నది. దీన్ని కాసేపలా పక్కన పెడితే గొల్లగూడెం మళ్ళ సత్యం దురదృష్టకర అవినీతి వ్యవహారానికి కాలదోషం పట్టించే పనిలో యంత్రాంగం పడినట్లు కనిపిస్తున్నది.

**ఇంతకీ పోలీస్ కేసు పెట్టారా లేదా**

గొల్లగూడెం మళ్ళ సత్యం వ్యవహారం రాష్ట్రవ్యాప్త సంచలనం కావడంతో ఉన్నతాధికారులూ స్పందించక తప్పలేదు. కొత్తగూడెం ఆర్‌డిఓ ఓ పూట విచారణ జరిపారు. దాన్లోని అంశాలేమిటో వారు ఇప్పుడే చెప్పకున్నా ఎప్పుడైనా సమాజానికి చెప్పక తప్పదు. అదే క్రమంలో నాల్గురోజుల క్రితం ఇంకేముంది..తన సంతకాన్ని ఫోర్జరీ చేసి మోసం చేశారంటూ ఓ ముగ్గురిమీద దమ్మపేట పోలీస్ స్టేషన్లో తహశీల్దార్ రాంనరేష్ ఫిర్యాదు చేసినట్లు వాట్సాప్‌గ్రూపుల్లో సమాచారం వచ్చింది. అంతలోనే "డ్యూటు టెక్నికల్ ఇష్యూ ఎఫ్ఐఆర్ పోస్టుపోన్డ్" అంటూ పోలీస్ వారు చెప్పినట్లుగా కూడా అదే మాధ్యమాల్లో కనిపించడం గమనార్హం. ఆ తర్వాత ఏమయిందో టెక్నికల్ ప్రాబ్లమ్స్ సరి అయ్యాయో లేదో.,ఎవరెవరిమీద ఎఫ్ఐఆర్ చేశారో తెలియరాలేదు. ఐతే ఇక్కడే సవాలక్ష సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మళ్ళ సత్యం విషయంలో అతని 5 ఎకరాలను బోగస్ డెత్ సర్టిఫికెట్ ద్వారా సొంతం చేసుకున్నది "ఓమహిళ". అంటే ఒకవేళ తహశీల్దార్ కేసు పెట్టాలనుకుంటే నేరుగా ఈమెమీదనే క్రిమినల్ ప్రొసీడింగ్స్ ఉండాలి. ఎందుకంటే ఈమెనే "అల్టిమేట్ బెనిఫిషరీ". ఐపిసి సెక్షన్లు 468 అయినా.,లేదా 420 అయినా అందులోని ప్రధాన "కంటెంట్" ఇదే. మరి ఆమెను వదిలేసి ఎవరో సాక్షుల్ని లేదా ఆమె కుటుంబీకుల్ని డిఫెక్టో కంప్లయింట్‌లో పెట్టడం వల్ల.,అది తేలిగ్గా క్వాష్ అవుతుంది. ఎందుకంటే ఫోర్జరీ చేసింది వీళ్ళేనని చెప్పడం కష్టం. ఈ దేశంలోని 140కోట్లమందిలో ఎవరు చేశారో ఎవరూ చెప్పలేరు. కాబట్టి ఫోర్జరీద్వారా లేదా మోసం ద్వారా ఎవరైతే లబ్ధిపొందారో వాళ్ళు మాత్రమే ప్రాసిక్యూషన్ ఎదుట ముద్దాయిగా నిలబడాలి. కాబట్టి దీంతో సంబంధంలేని బయటి వ్యక్తులు ఎవరిని పెట్టినా వృధాప్రయాసే. ఇంకో ప్రధాన విషయం ఏమంటే ఏదేని ఒక డాక్యుమెంట్ మీద సాక్షుల సంతకాల విషయంలో హైకోర్టు గత తీర్పులు గమనిస్తే.."సాక్షి సంతకం పెట్టినంత మాత్రాన అందులోని అంశాలతో ఆ సాక్షికినిమిత్తం ఉండదని" చాలా స్పష్టంగా తెలుస్తుంది. నిజానికి ఈ సూత్రం సివిల్ ప్రొసీజర్ కోడ్‌లోనిదే అయినా.,క్రిమినల్ ప్రొసీజర్లో కూడా ఆ సాక్షుల నేరాన్ని ప్రాసిక్యూషన్ ఎన్నో కోణాల్లో రుజువు చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ చాలా పెద్దది. ఇందులో చాలా కేసుల్లో పోలీస్‌లు విజయం సాధించ లేకపోయినట్లు అనేక సైటేషన్లున్నాయి. కాబట్టి ఎవరో దారినపోయే సాక్షులు సంతకాలు పెట్టినంత మాత్రాన వాళ్ళు ఈ నేరంలో భాగస్వాములని తేల్చడం అంత తేలికైంది కాదనే చెప్పాలి. అందువల్ల ప్రస్తుత వేడి తగ్గించి కాలయాపన చేస్తే సమాజం ఎలాగూ మర్చిపోతుందనే సిద్ధాంతాన్ని అమలు చేస్తున్నారా అనే విమర్శలున్నాయి.

**కలెక్టర్ సీరియస్**

ఈ భాగోతాలపై జిల్లా కలెక్టర్ చాలా సీరియస్‌గా ఉన్నట్లు వార్తలు వెలువడు తున్నాయి. ఆయన ఆర్‌డిఓ విచారణ ద్వారా సమగ్ర నివేదిక ఇప్పటికే తెప్పించుకున్నట్లు సమాచారం. డెత్‌సర్టిఫికెట్ అసలు ఎలా పుట్టింది., 2018 జనన మరణాల రిజిస్టర్లో నమోదయిందా లేదా ఒకవేళ రికార్డ్ అయినట్లయితే., ఆ ఎంట్రీ ఎప్పుడు పడింది.,ఇవేమీ లేకపోయినా కార్యదర్శి ఫైల్‌పెడితే.,జిపిఓ అప్రూవ్ చేశారా.,దాని ఆధారంగా ఎఫ్ఎంసి పుట్టించింది ఎవరు.,ఆ ఫోర్జరీ ఎవరో పాత తహశీల్దార్‌ది అయితే పోనీ ప్రస్తుత నరేష్ గమనించలేకపోయారని అనుకోవచ్చు.,కానీ ఈయన సంతకాన్నే ఎవరో బయటివ్యక్తులు పెడితే.,ఈయన ఎందుకు కనిపెట్టలేదు.,అనే అనేక అంశాలపై కలెక్టర్ సంపూర్ణ అధ్యయనం చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం. ఈ క్రమంలో ఒకటిరెండు రోజుల్లో కొందరు కీలక అధికారులపై క్రమశిక్షణాచర్యలు తప్పవంటున్నారు. ఇదిలా ఉంటే నాగుపల్లి.. ముష్టిమండ.. గొల్లగూడెం.. అక్రమ ఆర్‌ఓఆర్ ల ఫైళ్ళు ఇప్పటికే మాయమైనట్లు తెలుస్తున్నది. వీటికోసం ఆర్‌టిఐ ద్వారా దరఖాస్తు చేయగా., దమ్మపేట తహశీల్దార్ ఆ సమాచారం ఇవ్వడానికి ధైర్యం చేయలేకపోవడం విడ్డూరంగా ఉన్నది. చివరికి ఆర్‌డిఓ కి అప్పీల్ వేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. అసలీ ఫైళ్ళు కనిపించ డంలేదని ఓ కీలక అధికారి ప్రభాతవార్తతో అన్నారు. మరి అదే నిజమైతే దమ్మపేట రెవెన్యూ ఏస్థాయికి దిగజారినట్లో మాటల్లో చెప్పలేం.

# పిల్లల ప్రాణాలకు విలువ లేదా..?

## మొదటి పేజీ తరువాయి..

నిదర్శనంగా మారింది. ఇలాంటి ఘటనలు బయటపడకపోతే ఇంకా ఎన్ని బస్సులు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయనే అనుమానాలు తల్లిదండ్రుల్లో వ్యక్తమవుతున్నాయి. పలు విద్యాసంస్థల్లో అనుభవం తక్కువ ఉన్న డ్రైవర్లను నియమించడం, డ్రైవర్ల ఆరోగ్య పరీక్షలను నిరక్ష్యం చేయడం, బస్సుల ఫిట్‌నెస్‌పై సరైన పర్యవేక్షణ లేకపోవడం వంటి ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. లాభాల కోసం విద్యార్థుల భద్రతను పక్కన పెట్టే ధోరణిపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రతి విద్యాసంస్థ బస్సు భద్రతా ప్రమాణాలు పాటించాల్సిన బాధ్యత యాజమాన్యానిదే. డ్రైవర్ విధులకు హాజరయ్యే ముందు అతని సామర్థ్యం, ఆరోగ్య పరిస్థితి, మద్యం సేవించలేదని నిర్ధారించే వ్యవస్థ ఉండాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**భద్రతను గాలికొదిలేసిన యాజమాన్యాలు..!**

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడేలా మద్యం మత్తులో వాహనాలు నడిపే డ్రైవర్లపై ఎలాంటి రాజీ ఉండదని, ఇలాంటి ప్రత్యేక తనిఖీలు జిల్లాలో నిరంతరం కొనసాగుతాయని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. అలాగే పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు తమ డ్రైవర్లపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ నిర్వహించి, విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని తల్లిదండ్రులు సూచించారు. ఈ ఘటనను దృష్టిలో ఉంచుకుని జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రైవేట్ స్కూల్, కాలేజీ బస్సులపై ఆర్టీఓ, ట్రాఫిక్ పోలీసులు, విద్యాశాఖ అధికారులు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే విద్యార్థుల భద్రతకు భరోసా కలుగుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.మద్యం మత్తులో రెండు కళాశాల బస్సుల డ్రైవర్లు పట్టివేత.. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు చెందిన బస్సులపై ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ మెరుపు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి విధులు నిర్వహించేందుకు వచ్చిన ఇద్దరు బస్సు డ్రైవర్లు పట్టుబడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం... పాల్వంచలోని కేఎల్‌ఆర్ ఇంజినీరింగ్ కళాశాల బస్సు డ్రైవర్ సనప భాస్కర్, అలాగే కొత్తగూడెంలోని ఎస్‌ఆర్‌డీజీ కళాశాల బస్సు డ్రైవర్ మేడి అజయ్ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో మద్యం సేవించినట్లు తేలింది. దీంతో ఇద్దరు డ్రైవర్లపై మోటార్ వెహికల్స్ చట్టం సెక్షన్ 185 కింద కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్ తెలిపారు.

జిల్లా రవాణా అధికారి వెంకటరమణ వివరణ కోరగా.. ఈ విషయం ఇంకా తమ దృష్టికి రాలేదని, కచ్చితంగా పూర్తి విచారణ జరిపించి ఆయా పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మద్యం మత్తులో స్కూల్ కాలేజీ బస్సులను నడిపితే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు విద్యాసంస్థలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉన్నత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు.



# రామయ్య సేవకు వైదికుల నియామకం

## మొదటి పేజీ తరువాయి..

నిర్వహణలో పాల్గొన్న నిపుణులు హాజరయ్యారు.

**భద్రాద్రి సేవకు కొత్త బలం**

దేవస్థానంలో అర్చకులు, శివాలయ అర్చకుడు, దివ్యప్రబంధ పారాయణదారులు, కృష్ణ యజుర్వేద పారాయణదారు, డోలు, సన్నాయి, మృదంగం, సహాయ వంటస్వామి, పరిచారకులు, పురోహిత్ తదితర పోస్టులను భర్తీ చేశారు. వీరిలో అధిక సంఖ్యలో భద్రాచలానికి చెందిన వైదికులు ఎంపిక కావడం విశేషం. నియామకాలతో ఆలయంలో నిత్యకైంకర్యాలు, వైదిక సేవలు మరింత సమర్థవంతంగా కొనసాగనున్నాయని అధికారులు పేర్కొన్నారు.

ఎంపికైన పోస్టులు – సంఖ్య

అర్చకులు – 2, శివాలయ అర్చకుడు – 1, దివ్యప్రబంధ పారాయణదారులు – 2, కృష్ణ యజుర్వేద పారాయణదారు – 1,డోలు – 2, సన్నాయి – 2, మృదంగం – 1, సహాయ వంటస్వాములు – 2, పరిచారకులు – 7, పురోహిత్ – 1, మొత్తం పోస్టులు: 21

# ప్రత్యామ్నాయ పంటలే సాగుచేయండి..

## మొదటి పేజీ తరువాయి..

సాగుచేయవద్దని శాస్త్రవేత్తల సూచనమేరకు ప్రభుత్వ ఆదేశానుసారం ఈ అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. బోరుబావుల మీద ఆధారపడి అధికమొత్తంలో వరిసాగు చేస్తే భూగర్భజలం అందక బోరుకింద వరి ఎండిపోయే పరిస్థితులు ఉంటాయని సూచించారు. బావులు సైతం ఎండిపోయే పరిస్థితి భవిష్యత్తులో ఉండబోతుందని, అందుకు అనుగుణంగా కంది, మినుము, పెసర, బొబ్బర్లు, అలసంద, జొన్న, ఇతర అపరాలు సాగుచేయాలని, వాటికి కూడా మార్కెట్ లో ధర బాగానే ఉందని, రైతులు అంతా ఆచరించాలని కోరారు. రైతు పెట్టుబడి పెట్టి నష్టపోతే కుటుంబాలు అప్పుల పాలవుతాయని సూచించారు. యూరియా కష్టాలకు యాప్ తో చెక్..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత లేదని రైతుల సేద్యానిక సరిపోను నిల్వలు ఉన్నాయని అన్నారు. వ్యవసాయాధికారిణి వాణి సమాచారం ప్రకారం ఇప్పటివరకు మండలంలో 20,400 యూరియా బస్తాలు బుక్ చేయగా, రైతులకు అవసరమైన మేర సరఫరా జరుగుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులు యాప్ వాడకం ఇబ్బందిగా ఉందని తెలపగా...కలెక్టర్ స్పందిస్తూ..అలాంటి సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే వ్యవసాయాధికారులను సంప్రదించాలని సూచించారు. యాప్ వాడకం తెలియని, స్మార్ట్ ఫోన్ లేని రైతులు అధికారుల సహాయం కోరితే ఇబ్బందులు తొలగుతాయన్నారు.కోతుల సమస్య పరిష్కరించాలి..పోచారం గ్రామంలో రైతులు కోతుల సమస్య పరిష్కరించాలని కలెక్టర్ కు మొరపెట్టుకున్నారు. తాము త్రుణధాన్యాలైన పెసర, కంది, ఇతర ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలంటే కోతులు తమ పంటలను దక్కనీయడంలేదని, కోతుల సమస్య లేకుంటే తామంతా ప్రత్యామ్నాయపంటవైపే మొగ్గుచూపుతామని ముక్తకంఠంతో చెప్పారు. దీంతో కలెక్టర్ కోతుల సమస్య జిల్లా వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ఉందని రెండు,మూడు రోజులలో పరిష్కారమార్గాలు తెలుపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, తహసీల్దార్ డీ సైదులు, మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి, ఆర్ ఐ రాము, ఏఈవోలు రవి, జానీ, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు రక్షణ ప్రమాణాలను పాటించాలి

## నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని సాధించాలి

## మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్ (పీపీ)కొప్పుల వెంకటేశ్వర్లు

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 17:**

సింగరేణి సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరు అత్యున్నత రక్షణ ప్రమాణాలను పాటిస్తూ, నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని సాధించాలని సింగరేణి డైరెక్టర్ (పీపీ) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు.ఆయన శుక్రవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటన లో భాగంగా ఏరియా జీఎం దుర్గం



రామచందర్‌తో కలిసి పీకేఓసీ2, పీకేఓసీ4 ఓపెన్‌కాస్ట్ గనులను సందర్శించి బొగ్గు ఉత్పత్తి, ఓవర్‌బర్డెన్ తొలగింపు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ.. 202627 ఆర్థిక సంవత్సరానికి సంస్థ నిర్దేశించుకున్న 65 మిలియన్ టన్నుల లక్ష్యంలో మణుగూరు ఏరియా కీలక పాత్ర పోషించాలన్నారు. ఏరియాకు కేటాయించిన 96.26 లక్షల టన్నుల వార్షిక లక్ష్యాన్ని సాధించేందుకు అధికారులు, సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గనిలో కార్మికులు, ఆపరేటర్లతో నేరుగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ రంగానికి సింగరేణి బొగ్గు ఎంతో కీలకమని, బొగ్గులో మట్టి, రాళ్లు కలవకుండా నాణ్యత పాటించాలన్నారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనలో రక్షణ విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, ప్రతి ఉద్యోగి సురక్షిత వాతావరణంలో పనిచేసేలా అధికారులు శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి. వెంకట రామారావు, ఏజీఎం రాంబాబు, ఏరియా ఇంజినీర్ మధన్ నాయక్, పీఓ శ్రీనివాస్, ప్రాజెక్ట్ మేనేజర్ సౌరభ్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో ప్రమాదం

## ఇద్దరికి తీవ్ర గాయాలు

*దమ్మపేట, జూలై 17 ప్రభాతవార్త:*

దమ్మపేట మండల పరిధిలోని అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో గురువారం అర్ధరాత్రి ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. విధి నిర్వహణలో ఉన్న ఇద్దరు కార్మికులు, వేడి నీళ్లు ఒంటిపై పడి తీవ్రంగా గాయపడ్డారు. ఫ్యాక్టరీలోని ఎంఈఈ (మల్టిపుల్ ఎఫెక్టివ్ ఎవాపరేటర్) విభాగంలో రాత్రి 11 గంటల సమయంలో వాటర్ లైన్ జామ్ అయిందనే సమాచారంతో ఆపరేషనల్ మెయింటెనెన్స్ సిబ్బంది శివరాం, గణేష్ అక్కడకు చేరుకుని పైపు లైను పరిశీలిస్తున్న క్రమంలో పైపునకు అమర్చి ఉన్న వ్యూ గ్లాస్ పేలిపోయింది. ఒక్కసారిగా అందులో ఉన్న తీవ్రమైన వేడి నీళ్లు ఇద్దరు కార్మికుల పై పడటంతో చర్మం కాలిపోయి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే ఫ్యాక్టరీ మేనేజర్ నాగబాబు స్పందించి తన సిబ్బందితో కలిసి, క్షతగాత్రులను సత్తుపల్లి లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించి, అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ తరలించారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన కామేపల్లి నూతన ఎంపీడీవో సోమలాల్

*కామేపల్లి, జూలై 17 ప్రభాతవార్త:*

కామేపల్లి నూతన ఎంపీడీవో డి.సోమలాల్ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఎంపీడీవో పచ్చటి మొక్కను అందజేశారు.ఎమ్మెల్యే ఎంపీడీవో కు స్వీట్స్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.మండల సమగ్ర అభివృద్ధికి



కృషిచేసి ఎంపీడీవో వృత్తికే వన్నె తేవాలని,ప్రభుత్వ పథకాలను పటిష్టంగా అమలు చేసి అర్హులైన వారికి అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందించాలని,ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు క ల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో మండల పంచాయతీ అధికారి వివి ఎస్ శాస్త్రి, మండల ప్రజా పరిషత్ పర్యవేక్షకులు తన్నీరు నరేందర్ పాల్గొన్నారు.

## పస్తుత పరిస్థితులలోఆరుతడి పంటలే మేలు

*నేలకొండపల్లి, జూలై 17 ప్రభాతవార్త :*

ప్రస్తుత పరిస్థితులలో రైతులు ఆరుతడి పంటలను సాగు చేయడమే మేలని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ వెల్లడించారు. శుక్రవారం బోదులబండ, కట్టుకాచారం, గువ్వలగూడెం, రాయగూడెం, నాచేపల్లి, చెన్నారం గ్రామాలలో పంటల సాగు పై రైతులకు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోఅవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఏవో యం.రాధ మాట్లాడుతూవాతావరణం సూచనలకు అనుగుణంగా రైతులు పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. వర్షపాతం చాలా తక్కువగా ఉందని అన్నారు. భూగర్భ జలాలు ఎండుతున్నందున నీటి శాతం తక్కువగా ఉన్నందున్న రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలను సాగు చేయాలని ఆమె చెప్పారు. పెసర, కంది. మినుములు, నువ్వులు, కొర్రలు. జొన్నలు వంటి పంటల పై రైతులు దృష్టి సారించాలన్నారు. రైతులు ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటల ను సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోదులబండ సర్పంచ్ కట్టెకోల నాగార్జున, వ్యవసాయ విస్తీరణాధికారులు బీ.శిరీష, శివ, శ్రీకాంత్, ఈశ్వరీ, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.



## మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో 6 నిందితుడు అరెస్ట్

### వివరాలు వెల్లడించిన డిఎస్పీ ఆదినారాయణ

*కొత్తగూడెం క్రైమ్, జూలై 17 ప్రభాతవార్త:*

కొత్తగూడెం 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై లైంగిక దాడికి సంబంధించిన కేసులో ఏ6 నిందితుడు, బెటాలియన్ కానిస్టేబుల్ వెంకటేష్‌ను కొత్తగూడెం 2 టౌన్ పోలీసులు అరెస్ట్ చేసిన కేసు వివరాలను కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ వెల్లడించారు. కేసు వివరాల ప్రకారం.. నిందితుడు మైనర్ బాలికను కొత్తగూడెం పాత డిపో ప్రాంతంలోని ఒక గదికి తీసుకెళ్లిన సమయంలో, ఆ గదిలో నిందితులకు ఆశ్రయం కల్పించిన ఏ6 బెటాలియన్ కానిస్టేబుల్ వెంకటేష్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి బాధితురాలి తల్లి 11.07.2026న కొత్తగూడెం 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఏ 6 నిందితుడు వెంకటేష్‌ను కొత్తగూడెం 2 టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు.



## ఆర్టీసీ బస్సు కిందపడి వ్యక్తి మృతి.

*.పెనుబల్లి, జులై 17, ప్రభాతవార్త*

ఆర్టీసీ బస్సు కిందపడి వ్యక్తి మృతి చెందిన దుర్ఘటన మండల పరిధి లోని కొత్త లంకపల్లి వద్ద చోటుచేసుకుంది. శుక్రవారం ఖమ్మం నుండి



సత్తుపల్లి వెళ్తున్న సత్తుపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ డీలక్స్ బస్సు వెనుక చక్రాల కిందపడి తల్లాడ మండలం రామానుజవరం గ్రామానికి చెందిన జంగం రత్నాకర్ (35) దుర్మరణం పాలయ్యాడు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన విదానాన్ని పరిశీలించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం మృతుడు కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తెలిసింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ షాక్ గుర్రై యువకుడికి తీవ్ర గాయాలు.

*పినపాక,ప్రభాత వార్త,జులై 17*

.విద్యుత్ షాక్ గురై యువకుడికి తీవ్ర గాయాలు అయినా ఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం పాండురంగపురం గ్రామానికి చెందిన పూనెం వెంకటేష్ తన ఇంటి వద్ద వెల్డింగ్ పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ తో గురై తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు స్పందించి 108 వాహనానికి సమాచారం అందించగా స్పందించిన వైద్య సిబ్బంది బాధితునికి ప్రథమ చికిత్స అందించి అనంతరం మెరుగైన వైద్యం కోసం మణుగూరులోని 100 పడకల ఆసుపత్రికి తరలించారు.






## ఆగి ఉన్న లారీని ఢీ కొని వాహనదారుడు మృతి

*ప్రభాత వార్త న్యూస్ 17 జూలైతిరుమలాయపాలెం*

తిరుమలాయపాలెం మండలంలోని దమ్మాయిగూడెం గ్రామ సమీపంలో గల బ్రిక్స్ ఫ్యాక్టరీ వద్ద మరమ్మత్తుకు గురై ఆగి ఉన్న లారీని మరిపెడ బంగ్లా వైపు నుండి ఖమ్మం వైపు బండిపై వెళ్తున్న జోగా సతీష్, తండ్రి పేరు



కోటేశ్వరరావు, 33 సంవత్సరాలు, ప్రవేటు ఉద్యోగం, శ్రీ సిటీ ఖమ్మం రూరల్ కి సంబందించిన అను అతడు గురువారం రాత్రి సుమారు 09:30 గం, ల సమయంలో ఆగి ఉన్న లారీని వెనుక వైపునుండి గుద్దుకొని అక్కడికక్కడే చనిపోవడం జరిగింది.. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, ట్రాఫిక్ క్లియర్ చేసి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించడం జరిగింది. అ తర్వాత మృతుడి తండ్రి అయిన కోటేశ్వరరావు పోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ కూచిపూడి జగదీశ్ కి ఇచ్చిన పిర్యాదు ప్రకారం ఎటువంటి హేచ్చరికలు లేకుండా, జాగ్రత్త లు పాటించకుండా రోడ్డుపై లారీ నిలిపిన డ్రైవర్ పై కేసు నమోదు చేసి.. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని అన్నం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది.

## మహిళా ఆత్మహత్య కేసులో ఆరుగురికి జైలు శిక్ష, జరిమానా

*కొత్తగూడెం లీగల్, జూలై 17 ప్రభాతవార్త:*

మహిళా ఆత్మహత్య కేసులో ఆరుగురికి మూడు సంవత్సరాలు చొప్పున జైలు శిక్ష, రు.2000 జరిమానా విధిస్తూ కొత్తగూడెం అదనపు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కవిత కర్నాటి శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా... 2010 డిసెంబర్ 16న అప్పటి కొత్తగూడెం మండలం అని శెట్టిపల్లె గ్రామ నివాసి జల్లారపు లక్ష్మణ్ రావు తన భార్య సత్యవతి కి మంత్రాలు వస్తాయని అదే గ్రామానికి చెందిన తన బంధువులైన జల్లారపు నాగేశ్వరరావు, పద్మ రవికుమార్, నవ్య, మల్లికార్జున్, కుమారి లు ఊరి పెద్ద మనుషుల ద్వారా పంచాయతి నిర్వహించారని బొడ్రాయి వద్ద ప్రమాణం చేయమనగా తన భార్య సత్యవతి ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసినది, అయిన వదలకుండా జల్లారపు నాగేశ్వరరావు, రవికుమార్లు చేతులతో కొట్టి తన్ని కింద పడవేసినారని వెంటనే కొత్తగూడెం డాక్టర్ నాగరాజు హాస్పిటల్ లో జాయిన్ చేయగా డిసెంబర్ 18న చనిపోయిన చికిత్స పొందుతూ చనిపోయినదని కొత్తగూడెం మూడవ టౌన్ పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా అప్పటి ఇన్స్పెక్టర్ బి. అశోక్ కుమార్ కేసు నమోదు చేసుకొని సెక్షన్ 17 సి. ఆర్. పి. సి నమోదు చేసుకొని దర్యాప్తును రద్దు చేశారు. అనంతరం కొత్తగూడెం సీనియర్ న్యాయవాది అరకల రవికుమార్ ప్రైవేటు ఫిర్యాదు దాఖలు చేయగా కోర్టు నమోదు చేసి, కోర్టులో 10 మంది సాక్షులను విచారించారు. పై ఆరుగురి పై నిందారోపణలు రుజువైనవి మనిషికి ఒక్కంటికి మూడు సంవత్సరముల జైలు శిక్ష, రు. 2,000 జరిమానా విధిస్తూ తీర్పుచెప్పారు.ప్రాసెక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారం రాజారావు నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ జి.రాఘవయ్య, కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్ ( కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సి. జి.హెమ్ లాల్ లు సహకరించారు.

## గుండెపోటుతో హోంగార్డు మృతి

### నివాళులర్పించిన పోలీసు అధికారులు

*మధిర జూలై 17 ప్రభాతవార్త*

మధిర సర్కిల్ పరిధిలోని ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డుమేడబోయిన వీరాస్వామి(52) గురువారం అర్ధరాత్రి గుండెపోటుకు గురై మృతి చెందాడు. వీరస్వామి కొంతకాలంగా అనారోగ్యానికి గురై విధులకు దూరంగా ఉంటూ చికిత్స పొందుతున్నాడు. ఇతనికి భార్య ఇరువురు ఆడపిల్లలు ఉన్నారు. విషయాన్ని తెలుసుకున్న మధిర రూరల్ సీఐ డీ మధు ఎరుపాలెం ఎస్సై ఎం.రమేష్ సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల సిబ్బంది సహచర హోంగార్డులు విభాగం అధికారులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. విధి నిర్వహణలో సౌమ్యంగా అందరితో కలుపుగోలుగా ఉండే వీరస్వామి మృతి దిగ్భ్రాంతికి గురి చేసిందని తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.



# సాగు నీటిని సద్వినియోగం చేసుకోండి

### తాలిపేరు కుడి, ఎడమ కాలువలకు నీటి విడుదల

### ఎమ్మెల్యే డా,తెల్లం వెంకట్రావు

**చర్ల, జులై17, ( ప్రభాతవార్త )**

మండలంలోని తాలిపేరు మద్యతరహ ప్రాజెక్ట్ దాదాపు పూర్తి జలకళ సంతరించుకోవడంతో శుక్రవారం ఎంఎల్ ఏ వెంకట్రావు ప్రాజెక్టు చెందిన కుడి ఎడమ కాలువల గేట్లను ఎత్తి పంట పొలాలకు నీటిని విడుదల చేసారు.చర్ల దుమ్ముగూడెం 24,700 ఎకరాలకు సాగునీటిని అందించే తాలిపేరు కాలువల గేట్లు తెరుచుకోవడంతో ఆయకట్టు రైతుల ఆనందం వ్యక్తం చేసారు.నీటి వీడుదల అనంతరం ఆయన మాట్లాడుతూ, వ్యవసాయమే ఈ ప్రాంత ప్రజల జీవనాధారమని, రైతులకు సకాలంలో సాగునీరు అందించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తాలిపేరు ప్రాజెక్టు ద్వారా విడుదలైన సాగునీటిని రైతులు సద్వినియోగం చేసుకుని పంటలను విజయవంతంగా సాగు చేసుకోవాలని సూచించారు.ఎలినివో ప్రభావంతో ఈ ఏడాది వర్షబావ పరిస్థితులు తలెత్తవచ్చని ఇప్పటికే శాస్త్రవేత్తలు వెల్లడించారని ఆ ప్రభావం వ్యవసాయ రంగానికి తీవ్రలోటు కనిపిస్తుందని అన్నారు.వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు.నాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో తాలిపేరు ప్రాజెక్ట్ నిర్మాణం జరగడం ఎంతో



ఆనందంగా ఉందని నా నియోజకవర్గంలో తాలిపేరు ప్రాజెక్టు ఉండటంతో ఈ ప్రాంత రైతాంగం పండించే పంటలకు దిగులు లేదని ఆశాభావం వ్యక్తం చేసారు.సాగునీటి పొదుపుగా వాడుకొని పంటలు సంవృద్ధిగా పండించుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పెదముడ ిసిలేరు సర్పంచి బెండబోయిన సుహసిని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ చీమలమర్రి మురళి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ విజయ్ నాయుడు బ్రహ్మానంద రెడ్డి లంక రాజు ఆత్మ కమిటీ చైర్మన్ ఇందుల బుచ్చిబాబు ఇందుల రమేష్ సీతాపతి రాజు చీమకుర్తి భద్రం ఇరిగేషన్ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాధికారతకు భద్రగిరి మార్ట్ ఆదర్శం

### పీవో రాహుల్ కృషిని కొనియాడిన చింతూరు పీవో శుభం నక్వాడ్

ఉత్పత్తులకు జాతీయ మార్కెట్ దిశగా అడుగులు

మధ్యవర్తుల దోపిడీకి చెక్ నేరుగా మార్కెట్

అటవీ ఉత్పత్తులకు భద్రగిరి మార్ట్ వేదిక

**భద్రాచలం, జూలై 17 (ప్రభాతవార్త):**

గిరిజన మహిళలు స్వయంగా తయారు చేస్తున్న ఆహార, అటవీ, హస్తకళా ఉత్పత్తులకు స్థిరమైన మార్కెట్ కల్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష ్యంతో భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్ ఆదర్శప్రాయమైన కార్యక్రమమని చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నక్వాడ్ (ఐఏఎస్) ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్తో పాటు ఆయన బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.శుక్రవారం చింతూరు ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన గిరిజన శిల్పకారుల ఎంపానెల్మెంట్ మేళాలో పాల్గొన్న శుభం నక్వాడ్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజన మహిళలు ఏర్పాటు చేసిన వెదురు కళాఖండాలు, తేనె, చిరుధాన్యాలు, హస్తకళా వస్తువులు, సాంప్రదాయ ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్కెటింగ్ సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గిరిజన మహిళల సమస్యలను గుర్తించిన భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్ భద్రగిరి మార్ట్ ద్వారా వారికి శాశ్వత మార్కెట్ను అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు. మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్లు, ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులు, పచ్చళ్లు, తృణధాన్యాలు, నిత్యావసర వస్తువులను నేరుగా విక్రయించే అవకాశం కల్పించడం ద్వారా గిరిజన కుటుంబాల ఆదాయం



పెరుగుతోందన్నారు.అలాగే గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, గోత్రాల చరిత్ర, జీవన విధానాన్ని భావితరాలకు పరిచయం చేసేందుకు ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. గిరిజన సంక్షేమం కోసం కృషి చేస్తున్న భద్రాచలం ఐటీడీఏ అధికారుల సేవలను ఆయన కొనియాడారు.ప్రస్తుతం నిర్వహిస్తున్న గిరిజన శిల్పకారుల ఎంపానెల్మెంట్ మేళా ప్రధాన ఉద్దేశం గిరిజన శిల్పకారులను నమోదు చేసి, వారికి జాతీయ స్థాయిలో ప్రదర్శనలు, ఎగ్జిబిషన్లు, విక్రయ వేదికల్లో అవకాశాలు కల్పించడం అని తెలిపారు. ఎంపికైన కళాకారుల ఉత్పత్తులను భద్రాచలంలోని భద్రగిరి మార్ట్లో కూడా విక్రయించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ సందర్భంగా భద్రాచలం ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్ మాట్లాడుతూ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 70 ఎస్హెచ్జీ మహిళా సంఘాలు, గిరిజన రైతులు, సూక్ష ్మ పరిశ్రమల ద్వారా తయారవుతున్న ఉత్పత్తులను మధ్యవర్తుల ప్రమేయం లేకుండా కొనుగోలు చేసి భద్రగిరి మార్ట్లో విక్రయించడం ద్వారా వారికి మెరుగైన ఆదాయం అందిస్తున్నామని వివరించారు.అనంతరం ట్రైబల్ మ్యూజియానికి సంబంధించిన జ్ఞాపికతో పాటు భద్రగిరి మార్ట్లో విక్రయిస్తున్న పలు గిరిజన ఉత్పత్తులను చింతూరు ఐటీడీఏ పీవో శుభం నక్వాడ్కు అందజేశారు.కార్యక్రమంలో పీవీటీజీ అధికారి గన్యా నాయక్, జీసీసీ మేనేజర్ జయరాజ్, చింతూరు ఐటీడీఏ వివిధ విభాగాల అధికారులు, గిరిజన మహిళలు, శిల్పకారులు తదితరులు పాల్గొన్నారు




## రామయ్య సేవకు 21 మంది వైదికుల నియామకం

రవీంద్రభారతిలో పారదర్శకంగా నియామమం

మంత్రి చేతుల మీదుగా అర్హులకు పత్రాల అందజేత

**భద్రాచలం కల్చరల్, జూలై 17 (ప్రభాతవార్త):**



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఖాళీగా ఉన్న వైదిక, మతపర సేవా పోస్టుల భర్తీ ప్రక్రియకు శుక్రవారం హైదరాబాద్లోని రవీంద్రభారతి వేదికగా జరిగినది. మొత్తం 21 వైదిక పోస్టులకు అర్హులైన అభ్యర్థులకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఎంపిక ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్య, కమిషనర్ హనుమంతరావు, అదనపు కమిషనర్లు జ్యోతి, శ్రీనివాసరావు, భద్రాచలం దేవస్థానం ఈవో దామోదర్ రావు, దేవాదాయ శాఖ సలహాదారు గోవింద హరి, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్, చీఫ్ ఎగ్జామినర్ శ్రీరామ ఘనపాటి, సీతా డైరెక్టర్ విజయ రాఘవాచార్యులు, యాదాద్రి ఈవో భవాని శంకర్, వివిధ దేవాలయాల ఈవోలు, పరీక్షల నిర్వహణలో పాల్గొన్న నిపుణులు హాజరయ్యారు.భద్రాద్రి సేవకు కొత్త బలందేవస్థానంలో అర్చకులు, శివాలయ అర్చకుడు, దివ్యప్రబంధ పారాయణదారులు, కృష్ణ యజుర్వేద పారాయణదారు, డోలు, సన్నాయి, మృదంగం, సహాయ వంటస్వామి, పరిచారకులు, పురోహిత్ తదితర పోస్టులను భర్తీ చేశారు. వీరిలో అధిక సంఖ్యలో భద్రాచలానికి చెందిన వైదికులు ఎంపిక కావడం విశేషం. నియామకాలతో ఆలయంలో నిత్యకైంకర్యాలు, వైదిక సేవలు మరింత సమర్థవంతంగా కొనసాగనున్నాయని అధికారులు పేర్కొన్నారు.

## ఆరుతడి పంటలనే ఎంచుకోండి

### వ్యవసాయ అధికారి లావణ్య



**చర్ల, జులై 17, ( ప్రభాతవార్త)** ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు అధికంగా ఉండే అవకాశం ఉందని ఖరీఫ్ సీజన్ లో సాధారణ కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతవరణ శాస్త్రవేత్తలు ఇప్పటికే వెల్లడించిన నేపద్యంలో దీర్ఘకాలికా ( నీటి ఆధారిత ) పంటలపై మొగ్గు చూపకుండా తక్కువ నీటితో పండే పెసర, మినుము,జొన్న వంటి ఆరు తడి పంటలను సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి లావణ్య రైతులకు సూచించారు.శుక్రవారం సుబ్బంపేట గ్రామ రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు ఎప్పటికప్పుడు గమనిస్తూ వ్యవసాయ శాఖ అందించే సూచనలు పాటించాలని అన్నారు.ఈ సమావేశంలో సుబ్బంపేట సర్పంచి కాక సత్యనారాయణ ఏఈవీ అఫ్రిద్ పంచాయతి కార్యదర్శి సర్వేశ్వర రావు రైతులు పాల్గొన్నారు.

## ఎల్నినో ప్రభావంపై రైతులకు అవగాహన

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులను ముందుగానే అప్రమత్తం చేసేందుకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.బుధవారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని సోంపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు రైతులతో మాట్లాడుతూ వర్షాలు ఆలస్యమైనా లేదా తక్కువగా కురిసినా ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సి న చర్యల గురించి వివరించారు.తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల సాగు, వర్షపు నీటి సంరక్షణ, సూక్ష ్మ సేద్య పద్ధతులను అవలంబించడం, విత్తన ఎంపికలో తీసుకోవాల్సి న జాగ్రత్తలపై రైతులకు సూచనలు చేశారు. అలాగే ప్రభుత్వం అందుబాటులో ఉంచిన పథకాలు, సబ్సి డీల గురించి కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని అధికారులు ఇచ్చిన సలహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పవన్, రైతులు పాల్గొన్నారు.



## నీట్లో ప్రతిభ చాటిన మోడెం మేఘన

**సారపాక, ప్రభాతవార్త: బూర్గంపహాడ్** మండల పరిధిలోని మోతే పట్టి నగర్ గ్రామం :మోడం మేఘన కష్టపడే తత్వం పట్టుదల ఉంటే ఆర్థిక ఇబ్బందులు విజయానికి అడ్డుకావని మరోసారి నిరూపించింది. మోడెం మేఘన. ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకుంది.మేఘన తల్లిదండ్రులు మోడెం వెంకటేశ్వర్లు, వెంకటరమణ . నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ చిన్నప్పటి నుంచే చదువుపై ఆసక్తి పెంచుకుని నిరంతర శ్రమతో ఈ విజయాన్ని సాధించింది.మేఘన పదో తరగతిని సారపాకలోని ఎంఎస్ఆర్ స్కూల్లో ఉత్తమ ఫలితాలతో పూర్తి చేసింది. అనంతరం భద్రాచలంలోని లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివి అత్యధిక మార్కులు సాధించింది. అదే క్రమశిక్షణతో నీట్ పరీక్షకు సిద్ధమై విశేష ప్రతిభ కనబరిచింది.మేఘన విజయంపై కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా సేవలందించాలని ఆకాంక్షిస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు. మేఘన విజయం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు.



# భూ రీసర్వే పనులు వేగవంతం చేయాలి

## ఎల్‌నినోకు అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్



**పాల్వంచ టౌన్,జూలై 17,ప్రభాత వార్త:** భూ రీసర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రైతులు పంటల మార్పిడి చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీప్రైమరీ ప్రవేశాలను రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

### భూ రీసర్వే పనుల పరిశీలన:

శుక్రవారం పాల్వంచ మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ ముందుగా సారేకల్లు గ్రామంలో కొనసాగుతున్న భూ రీసర్వే పనులను పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా భూముల హద్దులు ఖచ్చితంగా నిర్ధారించబడటంతో పాటు భూ రికార్డులు నవీకరించబడతాయని తెలిపారు.దీంతో భూ వివాదాల పరిష్కారానికి దోహదపడటంతో పాటు భూ యజమానులకు పారదర్శకమైన రికార్డులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,ప్రజలతో సమన్వయం చేసుకుంటూ నిబంధనల మేరకు సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.సారేకల్లు గ్రామంలో 28 సర్వే నంబర్ల పరిధిలో 84 ఎకరాల్లో రీసర్వే పనులు కొనసాగుతున్నాయని,మరో రెండు రోజుల్లో పూర్తవుతాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు.

### ఎల్‌నినో ప్రభావంపై రైతుల అవగాహన సదస్సు:

అనంతరం కోడిపుంజుల వాగు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్‌నినో ప్రభావంపై రైతుల అవగాహన సదస్సులో పాల్గొన్న కలెక్టర్,వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా సజ్జలు, రాగులు, జొన్నలు, కొర్రలు, సామలు వంటి చిరుధాన్యాలతో పాటు కంది,పెసర, మినుము, నువ్వులు,



పొద్దుతిరుగుడు వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను సాగు చేయాలని సూచించారు.మార్కెట్లో డిమాండ్ ఉన్న కూరగాయల సాగుపై దృష్టి సారించాలని,పంటల వైవిధ్యీకరణ, నీటి పొదుపు,శాస్త్రీయ సాగు విధానాలను అనుసరించడం ద్వారా ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపారు.రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సాంకేతిక సూచనల మేరకు సాగు ప్రణాళికలు రూపొం దించుకోవాలని సూచించారు.

### పాఠశాల తనిఖీ నాణ్యమైన భోజనం,విద్యపై ఆదేశాలు:

తదనంతరం కరకవాగు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, మధ్యాహ్న భోజన పథకం అమలు,ఆహార నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించారు .విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థుల హాజరు,బోధన విధానం, అభ్యాస స్థాయిని పరిశీలించిన ఆయన, ఐదో తరగతి విద్యార్థులతో ఇంగ్లీష్‌లో మాట్లాడించి వారి భాషా నైపుణ్యాలను పరీక్షించారు. విద్యార్థుల్లో ఇంగ్లిష్ ప్రావీణ్యం పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ అందించాలని ఉపాధ్యా యులకు సూచించారు.

### ప్రీప్రైమరీ ప్రవేశాల పూర్తికి ఆదేశాలు:

ప్రీప్రైమరీ విభాగంలో లక్ష్యంగా ఉన్న 20 మంది విద్యార్థులకు గాను ప్రస్తుతం 14 మంది మాత్రమే చేరినట్లు గుర్తించిన కలెక్టర్,మిగిలిన విద్యార్థుల చేరికల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టి రెండు రోజుల్లో ప్రవేశాల ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు,హాజరు,బోధన నాణ్యత,అభ్యాస ఫలితాల మెరుగు దలకు అధికారులు,ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ పర్యటనలో కొత్తగూడెం ఆర్డీవో మధు,పాల్వంచ తహ సీల్దార్ ధారాప్రసాద్,కోడిపుంజుల వాగు గ్రామ సర్పంచ్ మహేశ్వరి,సర్వే, వ్యవసాయ,విద్యాశాఖ, రెవెన్యూ శాఖల అధికారులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల మృతదేహ సంరక్షణకు ప్రత్యేక గదులు కేటాయించాలి

**పాల్వంచ టౌన్,జూలై 17 (ప్రభాత వార్త):**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని పాల్వంచ పట్టణ హిందూ స్మశాన వాటికలో ఖిపార్థివ దేహాల సంరక్షణ గదులఖి నిర్మాణానికి ఎంపీలాడ్స్ నిధులు కేటాయించాలని కోరుతూ కార్పొరేటర్ భవిత కిరణ్ మాలంపాటి రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం నాడు కార్పొరేటర్ భవిత కిరణ్ మాలంపాటి ఆధ్వర్యంలో ఎంపీ రేణుకా చౌదరిని మర్యాద పూర్వకంగా కలిసి ఈ సమస్యపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ, పాల్వంచ పట్టణంలో అద్దె ఇళ్లలో నివసించే నిరుపేద కుటుంబాలకు చెందిన ఎవరైనా మరణిస్తే,వారి భౌతిక కాయాలను ఉంచేందుకు తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా ఇళ్ల యజమానుల ఆంక్షల వల్ల మృతుల కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక వేదనను అనుభవిస్తున్నారని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మానవీయ సమస్యను పరిష్కరించడానికి దాతల సహకారంతో అందుబాటులో ఉన్న స్థలంలో ఈ ప్రత్యేక భౌతిక కాయాల సంరక్షణ గదులనుఖి నిర్మించాలని భావిస్తున్నట్లు తెలిపారు.ఇందుకు అవసరమైన నిధులను ఎంపీలాడ్స్ నిధుల నుండి మంజూరు చేయాల్సిందిగా కోరారు.దీనిపై రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి సానుకూలంగా స్పందించారు. నిరుపేదల కష్టాలను,సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న ఆమె,సమస్య పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని,తగిన నిధుల కేటాయింపుకు హామీ ఇచ్చారు.ఈ నిర్మాణం పూర్తయితే నిరుపేద కుటుంబాలు తమ ఆప్తులకు గౌరవప్రదమైన రీతిలో తుది వీడ్కోలు పలికే అవకాశం కలుగుతుందని కార్పొరేటర్ భవిత కిరణ్ మాలంపాటి పేర్కొన్నారు.సమాజ శ్రేయస్సు కోసం,మానవీయ విలువలను కాపాడే ఈ ప్రయాణంలో సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం నూతన కార్యవర్గ కమిటీల పదవీ స్వీకారం

**లక్ష్మీదేవిపల్లి, జూలై 17 (ప్రభాతవార్త):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పట్టణ, మరియు వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం నూతన కార్యవర్గ కమిటీల పదవీ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఘనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు మాట్లా డుతూ... పార్టీ బలోపేతానికి ఎస్సీ సెల్ విభాగాలు నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలను, ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో ఎస్సీ సెల్ నాయకులు కీలక పాత్ర పోషించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ ఆహ్వాన పత్రికల విడుదల కార్య క్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెదబాబు, చుంచుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జెమ్స్ సునీల్, కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ పరమేష్ యాదవ్, పాల్వంచ మండల అధ్యక్షులు భువన సుందర్ రెడ్డి, సర్పంచ్ లైలా, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం నాయకులు నాగరాజు గద్దల, రమేష్, పునెం శ్రీనివాస్, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

# చింత సురేష్ మృతికి నివాళులర్పించిన ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్

**లక్ష్మీదేవిపల్లి, జూలై 17 ప్రభాతవార్త:**



లక్ష్మీదేవిపల్లి, మండల పోలీస్ స్టేషన్‌లో గతంలో తాత్కాలిక జీపు డ్రైవర్‌గా పనిచేసిన చింత సురేష్ మరణవార్త తెలుసుకుని కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. సురేష్ మరణవార్త ఆలస్యంగా తెలిసినప్పటికీ, ఎస్ఐ ప్రవీణ్ గారు వెంటనే స్పందించి ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింత సురేష్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఎస్ఐ ప్రవీణ్ ఘన నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తాను గతంలో లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్హెచ్ఓ గా బాధ్యతలు నిర్వహించిన సమయంలో, సురేష్ తో గడిపిన క్షణాలను ఎస్ఐ ప్రవీణ్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సురేష్ ఎంతో నమ్మకస్థుడని, విధి నిర్వహణలో అంకితభావంతో ఉండేవారని కొనియాడారు. ఆయన అకాల మరణం అత్యంత బాధాకరమని, వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ అంతిమయాత్రలో స్థానిక పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పూనెం.శ్రీనివాస్, తాటి.పద్మ మృతుని బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్‌కు డీపీవీ విద్యార్థుల ఎంపిక.

**పాల్వంచ టౌన్,జూలై 17 (ప్రభాత వార్త):**



హైదరాబాద్‌లోని కోట్ల భాస్కర్ ఇండోర్ స్టేడియంలో ఆగస్టు 1,2 తేదీల్లో నిర్వహించనున్న 2వ అంతర్జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్‌కు పాల్వంచ డీపీవీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపిక కావడం విశేషం. పాల్వంచలోని ఎక్స్‌ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో గ్రాండ్ మాస్టర్ కోనే సూరిబాబు ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న జి.హర్షిక,జి.నిహాస్రీ, ఎం.మనుశ్రీ,బి.రోజసా,ఆర్.దితికలు ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు ఎంపికయ్యారు.ఈ అంతర్జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్‌కు ప్రముఖ సినీ నటుడు డా.సుమన్ తల్వార్ ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్‌గా ఎం. కన్నన్ గౌడ్ వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను డీపీవీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ నైస్ షాజీ,వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్,ఎక్స్‌ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ కోనే సూరిబాబు అభినందించారు.పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పాల్వంచకు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# కెజిబివి సమస్యలపై ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు ఉద్యమం

## డిజిటల్ హెల్త్ కార్డ్ ప్రారంభించడం పట్ల హర్షం

## టీఎస్ యుటిఎఫ్



**బోనకల్, ప్రభాతవార్త:** టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేజీబీవీ సమస్యలపై పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టనైనది. ఈకార్యక్రమాన్ని కేజీబీవీ బోనకల్ నందు మధ్యాహ్న భోజన సమయంలో శుక్రవారం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ ప్రారంభించారు. .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీ టీచర్లను శ్రమదోపిడి చేస్తున్నారని, శ్రమకు తగ్గ మినిమం టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, పోస్ట్ కు తగ్గ మినిమం వేతనం ఇవ్వాలని, రెగ్యులర్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల వినియోగించు కున్న సెలవులన్నీ వినిగించుకునే విధంగా అవకాశం కల్పించాలని, హాస్టళ్లకు కేర్ టేకర్లను నియమించాలని, ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని, ఆరోగ్య కార్డులు కేజీబీవీ ఉద్యోగులందరికీ అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వార్షిక ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, పిఆర్సి విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులు లేకుండా, పెండింగ్ డిఎలు లేకుండా ముఖ్యమంత్రి హామీలు అమలు చేయాలని కోరారు .మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల సమయసారిణిని మార్చాలని, గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్ధతి ద్వారా వేతనం చెల్లించాలని, ఆరోగ్య కార్డులు అందించాలని ఆయా పాఠశాలల సమావేశాల వద్ద వారు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. సమస్యలు పరిష్కారం కానిచో దశల వారి పోరాటం చేస్తామని తెలియజేశారు. హెల్త్ కార్డులు ప్రారంభించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు చిన్న రంగారావు, సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు కె. లక్ష్మణరావు, కే. సురేష్, శశికళ, కేజీబీవీ ఎస్ ఓ సక్కుబాయి, రాణి, మరియమ్మ ,చంద్రకళ, జీవినిర్మల, శైలజ, వి.జయ కుమారి, ఝాన్సీ, సుధారాణి, సుజాత, సునీత తదితరులు పాల్గొన్నారు.

# బాల బాలికలకు ఆడపిల్లల అక్రమ రవాణాపై అవగాహనా కార్యక్రమం

## నళిని శ్రీ ప్రిన్సిపాల్...







**బోనకల్, ప్రభాత వార్త :** నేటి బాలలే రేపటి పౌరులు అని వారిని కాపాడుకోవడం మన అందరి బాధ్యత ముఖ్యంగా యువత అక్రమ రవాణా, సైబర్ ట్రాఫికింగ్ పై అవగాహనా పెంచుకుని మంచి సమాజాన్ని నిర్మించడం లో ప్రముఖ పాత్ర పోషించాలి. తెలిసి తెలియని వయసులో యువత చెడు దారిలో వెళ్తూ, జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. మొబైల్ ఫోన్, చెడు సహవాసాలు చేయడం ద్వారా అనైతిక కార్యక్రమాలకు అలవాటు పడుతున్నారు. ఇలాంటి అవగాహనా కార్యక్రమం ల ద్వారా అవగాహనా పెంచుకుని అప్రమతంగా ఉండాలని అన్నారు జోనథన్ స్టూడెంట్ కౌన్సిలర్ : అక్రమ రవాణా అనేది ప్రపంచ వ్యాప్తంగా అతి పెద్ద నేరంగా ఉంది. ఉద్యోగం సినిమా అవకాశలు, ప్రేమ పెళ్లి లాంటి వాటి ద్వారా మోసాలు చేసి వారిని శారీరకంగా ఉపయోగించుకుంటున్నారు, విద్యార్థులు అప్రమతంగా ఉండి మంచి జీవితాన్ని అనుభవించాలి అన్నారు యుక్త వయసులో పిల్లలను, వారి ప్రవర్తనను తల్లి తండ్రులు గమనిస్తూ ఉండాలని ఏదైన సమస్యలో ఉన్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత అధికారి లేదా స్వచ్ఛంద సంస్థ సిబ్బందిని సంప్రదించాలని అన్నారు. సురేష్ కుమార్ ప్రజ్వల సమన్వయకర్త : ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు పద్మ శ్రీ అవార్డు గ్రహిత సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 34500 మంది అమ్మాయిలను చిన్న పిల్లలను కాపాడడం జరిగింది ముఖ్యంగా యువత ఆల్కహాల్ సేవించడం మరియు అస్లీల చిత్రాలు చూడడం ద్వార చెడు దారిలో పయనిస్తూ జీవితాన్ని నాశనం చేయనుకుంటున్నారు, వీటి నిర్మూలనకు ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ జిల్లా విద్యాశాఖ ద్వారా అవగాహనా కార్యక్రమాలను బాలబాలికలకు నిర్వహిస్తుంది. మనం అందరం కలిసి కట్టుగా దీనిపై పోరాటం చేయాలనీ, విద్యార్థుల భవిష్యత్ కాపాడాలని దీని కొరకు విద్యార్థులు సైబర్ ట్రాఫికింగ్, అక్రమ రవాణా అంశాలపై అవగాహనా కలిగి ఉండాలని మరియు వీటి బారినపడినట్లు గ్రహిస్తే వెంటనే 100 పోలీస్ కి గాని, 1930 సైబర్ ట్రాఫికింగ్ టోల్ ఫ్రీ నంబర్స్ ను సంప్రదించాలి అని సూచించారు పిల్లలు ప్రమాదంలో ఉంటే 1098, మహిళలు ప్రమాదంలో ఉంటే 181, సైబర్ సంబంధిత ప్రమాదంలో ఉంటే 1930 నెంబర్ లను సంప్రదించాలని అన్నారు లఘు చిత్రాలు, పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అవగాహనా కల్పించడం జరిగింది.ముఖ్యంగా యువతులకు ఉద్యోగం సినిమా అవకాశాలు, డబ్బు ఆశ చూపి, వేరే ప్రాంతాలకు తరలించి అసాంగిక కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు, దీన్ని నివారించడానికి యువత అవగాహనా పెంచుకొని సమస్య లు ఎదురైనప్పుడు పోలీస్, షీ టీం లను సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రజ్వల సిబ్బంది భూపాల్, హరీష్, కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ జోనతాన్ బాబు , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అంతోటి. తిరుపతి రావు, లెక్చరర్లు రాజేందర్ కుమార్, లక్ష్మి కాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేందర్, ప్రియకుమార్ రెడ్డి, మురళి కృష్ణ, యశోద, శాంతి ప్రియా, లైబ్రరియన్ మోహన్, సీనియర్ అసిస్టెంట్ మధార్, జశ్వంత్, బుజ్జమ్మ, అరుణ విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి ఇంకుడు గుంత తప్పనిసరి

## వర్షపు నీటిని ఒడిసి పట్టి జల వనరులను కాపాడుకుందాం

## జల్ సంచయ్ జన్ భగీదారి కార్యక్రమంలో

## చైర్ పర్సన్ సామినేని సుజాత

**మధిర జూలై 17 ప్రభాతవార్త** ప్రతి ఇంటిలో ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో తప్పనిసరిగా ఇంకుడు గుంటలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం అన్నారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నజల్ సంచయ్ జన్ భగీదారి 3.0 కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఇంకుడు గుంటను పున రుద్ధరించి కౌన్సిలర్లు కార్యాలయ సిబ్బందితో కలిసి జల వనరుల ను కాపాడుకునేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మానవహారం గా ఏర్పడి నీటి వనరుల సద్వినియోగంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వర్ష పరిస్థితుల నేపథ్యంలో పడిపోతున్న భూగర్భ జలాలను పునరుద్ధరించడం,వర్షపు నీటిని ఒడిసి పట్టి జల వనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. నేటి ప్రకృతి వైపరీత్యాలు,నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని,జల పొదుపును ఒక ఉద్యమంగా చేపట్టాలని కోరారు.ప్రతి ఇంటిలో, విద్యాసంస్థల్లో,ప్రభుత్వప్రైవేట్ కార్యాలయాల్లో ఇంకుడు గుంతల (రైన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్) ఏర్పాటును తప్పనిసరి చేసుకోవాలి.వర్షపు నీటిని వృథా చేయకుండా భూమిలోకి మళ్లించడం ద్వారానే భావితరాలకు సురక్షితమైన జల భవిష్యత్తును అందించగలం అని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుండి పట్టణ ప్రధాన వీధుల గుండా భారీ అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజల్లో చైతన్యం నింపారు.అనంతరం సి.పి.ఎస్ పాఠశాల విద్యార్థులకు జల సంరక్షణ అంశంపై నిర్వహించిన డ్రాయింగ్, వ్యాస రచన పోటీలు ఆలో చింపజేసేలా సాగాయి. ప్రతిభ కనబరిచిన విజేతలకు చైర్పర్సన్, మున్సిపల్ కమిషనర్ కె. సామ్యూల్ బెనెటిక్ ఇజ్రాయెల్ పాల్, వైస్ చైర్మన్ కోనదని కుమార్,వార్డు కౌన్సిలర్లు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,మెప్మా సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.






# వర్షాభావం...ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

## మండల వ్యవసాయ అధికారి, పి. వినయ్ కుమార్



**బోనకల్, ప్రభాతవార్త:** ప్రస్తుత వర్షభావ పరిస్థితులు, భూగర్భ జలాల క్షీణతను దృష్టిలో ఉంచుకొని రైతులు వరి మరియు మిర్చి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగు వైపు మొగ్గు చూపాలని బోనకల్ మండల వ్యవసాయ అధికారి పి. వినయ్ కుమార్ పేర్కొన్నారు.బోనకల్ మండలం లో ఎక్కువగా రాపల్లి, కలకోట, పెదబీరవల్లి, మోటమర్రి, నారాయణ పురం గ్రామాల్లో వరి సాగు చేస్తున్నారు కావునా ఎల్ నినో ద్వారా వర్షాభావం ఏర్పడే అవకాశం ఉంది కావున పంటల సరళిని మార్చి తక్కువ వ్యవధిలో గల పంటలను వేసుకోవాలి.మండల పరిధిలోని రాపల్లి గ్రామంలో రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వర్షపాతం తక్కువగా ఉన్న తరుణం లో నీటి లభ్యతను బట్టి రైతులు తమ పంటల ప్రణాళికను మార్చు కోవా లన్నారు. వరికి బదులుగా తక్కువ నీటితో , తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అందించే ఆరుతడి పంటలైన పెసర, కంది ,మినుములు, నువ్వులు ,కొర్రలు జొన్నలు ,వంటి పంటలను సాగు చేయాలని సూచిం చారు .అదేవిధంగా రైతుల పొలాల్లో నీటినిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం నూరు శాతం సబ్సిడీతో పంట కుంటలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు ఈ కుంటల ద్వారా వర్షపు నీటిని నిలువ చేసుకొని పంటలకు అవసరమైన సమయంలో వాడుకోవచ్చుని ,తద్వారా భూగర్భ జలాల మట్టం కూడా పెరుగుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్కే హుస్సేన్ సాహెబ్, సొసైటీ ఛైర్మన్ నాగేశ్వరరావు రైతులు పుల్లారావు, వెంకటేశ్వర్లు, జనార్ధన్, ప్రసాద్, నరసింహారావు, పాల్గొన్నారు

# ఓటు మన రాజ్యాంగ హక్కు..

## హక్కులను కాపాడే ఒక గొప్ప ఆయుధం.

## రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి.



**కొత్తగూడెం టౌన్, జూలై 17 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ ఆర్టికల్ 326 ప్రకారం 18 ఏళ్ల దాటిన ప్రతి భారత పౌరుడు కి ఓటు వేసి హక్కు ఉందని సమాజం మార్పు కోసం పారదర్శకమైన ప్రజాస్వామ్యం కోసం ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కుని రక్షించు కోవాలని రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి అన్నారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ జాబితా ప్రత్యేక సామాగ్రా సవరణ ఎస్ ఐ ఆర్ జూన్ 25 నుండి జులై 24వ వరకు ఉన్న గడవును ఆగస్టు 3 వరుకు పొడిగిస్తూ స్టేట్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఉత్తర్వులు జారీ చేశారని. నిర్దిత సమయంలో మీరు మీ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఒకవేళ చేసుకోకపోతే మీరు మీ ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉందని కావున ప్రజాస్వామ్యం రక్షణ కోసం పీడిత ప్రజల హక్కుల సాధన కోసం ఓటు హక్కును ఆయుధంగా మలుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్లేపల్లి కాశి విశ్వనాథం, మంచి కంటి వెంకయ్య, జుబేద్ ఆలం, ఇర్ఫాన్, యకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# అనేక సమస్యలతో పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి

### సదుపాయాల మెరుగుదలకు

### ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి.

పాల్వంచ టౌన్, జూలై 17(ప్రభాత వార్త):





పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న మౌలిక సదుపాయాల కొరతపై ఐద్వా (అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం) పాల్వంచ పట్టణ కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. శుక్రవారం ఐద్వా నాయకులు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన సర్వేలో పలు సమస్యలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. పాల్వంచతో పాటు సమీప గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో పేద ప్రజలు ఈ ఆసుపత్రికి చికిత్స కోసం వస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం 50 పడకలతో ఉన్న ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా విస్తరించాలని డిమాండ్ చేశారు. భవనం పైకప్పు లీకేజీల కారణంగా వర్షాకాలంలో నీరు కారుతుండటం, డోర్లు దెబ్బతినడం, పార్కింగ్ షెడ్ లేకపోవడం, వంటశాలకు సరైన రహదారి లేకపోవడం, ఆసుపత్రిలోని ఏసీలు పనిచేయకపోవడం, బాత్రూములు దెబ్బతినడం వంటి సమస్యలు రోగులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. భవన విస్తీర్ణం సరిపోకపోవడంతో మరో అంతస్తు నిర్మించి అదనంగా 50 పడకలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, మొత్తం భవనానికి పెయింటింగ్ వేయించాలని కోరారు. ఆసుపత్రిలో ప్రస్తుతం 20 మంది నర్సింగ్ సిబ్బంది మాత్రమే ఉన్నారని, మరో 10 మంది అవసరమని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్ వివరించినట్లు తెలిపారు. వంటశాల సిబ్బందికి ప్రస్తుతం నెలకు కేవలం రూ.8 వేల వేతనం మాత్రమే అందుతుండగా, పెరిగిన ధరలకు అను గుణంగా వారి వేతనాలను పెంచాలని కోరారు. అలాగే థైరాయిడ్, కిడ్నీ, లివర్, కాల్షియం వంటి కీలక వైద్య పరీక్షల సౌకర్యం లేకపోవడంతో రోగులను ప్రైవేట్ ల్యాబ్‌లు లేదా కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి పంపాల్సి వస్తోందని ఆసుపత్రి సిబ్బంది వెల్లడించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో ప్రైవేట్ సంస్థ ఆధ్వర్యంలో డయాలసిస్ కేంద్రం నడుస్తున్నప్పటికీ, ప్రభుత్వం నుంచి రోగులకు అవసరమైన సౌకర్యాలు అందడం లేదని ఐద్వా నాయకులు ఆరోపించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే డయాలసిస్ రోగులకు టిఫిన్, భోజనం, రాత్రి బస వంటి సౌకర్యాలు లేవని, చికిత్సకు అవసరమైన కొన్ని మందులను బయట కొనుగోలు చేయాల్సి వస్తోందని రోగులు వాపోయారని తెలిపారు. డయాలసిస్ సమయంలో అత్యవసర పరిస్థితులు తలెత్తితే చూసేందుకు నెఫ్రాలజిస్టు (కిడ్నీ వైద్యుడు) అందుబాటులో లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ సమస్యలపై స్పందించి ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడంతో పాటు రోగులకు అవసరమైన అన్ని వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఐద్వా పాల్వంచ పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ అధ్యక్షురాలు బి.కాంతి, పట్టణ కార్యదర్శి వి.సత్యవాణి, పట్టణ కమిటీ సభ్యులు మాధవి, సులోచన, రహిమ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా టీవీవీపీ ఆసుపత్రులకు 69 మంది స్టాఫ్ నర్సుల కేటాయింపు

### జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం, జూలై 17 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) పరిధిలోని ఆసుపత్రుల్లో స్టాఫ్ నర్సుల కొరతను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ చొరవతో రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలకు సానుకూల స్పందన లభించింది. ఇటీవల జరిగిన రెగ్యులర్ నియామకాలలో జిల్లాకు 69 మంది స్టాఫ్ నర్సులను కేటాయించారు. ఈ నర్సుల నియామకంతో అత్యవసర, ఇన్‌పేషెంట్, ప్రసూతి, శస్త్రచికిత్స, ఐసీయూ తదితర వైద్య సేవలు మరింత బలోపేతం కానున్నాయి. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత అందుబాటులోకి రానున్నాయి. ఈ సందర్భంగా డీసీహెచ్ఎస్ డాక్టర్ జి. రవి బాబు, జిల్లాలోని టీవీవీపీ ఆసుపత్రుల నర్సింగ్ సూపరింటెండెంట్లు జిల్లా కలెక్టర్ అంకిత్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. నర్సుల కేటాయింపుకు సహకరించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్. చోంగ్తుకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డా. జి. రవి బాబు, డా. వీరబాబు, నర్సింగ్ సూపరింటెండెంట్లు ఫ్లోరెన్స్ పద్మ, భారతి, రేవతి, జయ, ఝాన్సీ, ఆశా వర్ధిని, శారద, సీత, రాధాకుమారి పాల్గొన్నారు.

# పీపీ పి.వి.డి. లక్ష్మికి ఘనంగా సన్మానం

కొత్తగూడెం లీగల్, జూలై 17 ప్రభాతవార్త:

ఖమ్మం ఎస్సీ/ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానానికి బదిలీ అయిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి ని ఈసీ బార్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈసీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ ముధులకర్, ప్రధాన కార్యదర్శి గడిపల్లి మహేష్, సంయుక్త కార్యదర్శి గడదాసు నాగరాజు, క్రీడా కార్యదర్శి బానోత్ దేవదాస్, సీనియర్ న్యాయవాది రవిలాల రామారావు తదితరులు మాట్లాడుతూ... పి.వి.డి. లక్ష్మి విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీతో పనిచేసి న్యాయవాదుల అభిమానం సంపాదించారని కొనియాడారు. ఖమ్మం ఎస్సీ/ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానంలో కూడా ఆమె విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆమెకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ రబ్బానిని పరామర్శించిన ప్రెస్ క్లబ్ సభ్యులు



**చంద్రుగొండ ప్రభాతవార్త** కానుక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నూరే రబ్బానిని చంద్రుగొండ మండల ప్రెస్ క్లబ్ సభ్యులు పరామర్శించారు. శుక్రవారం చంద్రుగొండ మండల కేంద్రంలోని అయ్యన్నపాలెంలో ఉన్న రబ్బాని ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఇటీవల ఇంటి మరమ్మత్తులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి మెరుగైన చికిత్స చేయించి ఇంటికి తీసుకొచ్చారు. ఈ విషయం తెలుసుకున్న చంద్రుగొండ మండల ప్రెస్ క్లబ్ సభ్యులు రబ్బానీ నికలుసుకొని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం కుదుటపడినంతవరకు విశ్రాంతి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు... ఎస్ వెంకటేశ్వర్లు, ఎస్ కే జాఫర్, పణీతి రవి, రాచకొండ నాగేశ్వరరావు, కొదుమూరి సత్యనారాయణ, తాళ్లూరి రామదాసు, తేజావత్ వెంకటేష్, కంచర్ల కృష్ణ ప్రసాద్, గుర్రం సురేష్, బానోత్ ప్రసాద్, పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# కొత్తగూడెంకు నైపుణ్యాభివృద్ధి కేంద్రం మంజూరు

### రూ.10కోట్ల రూపాయల నిధులు మంజూరు

### ఏడాదికి వెయ్యి మంది యువతకు శిక్షణ

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు

### కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం, జూలై 17 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం లో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ (నైపుణ్యాభివృద్ధి కేంద్రం) భవన నిర్మాణానికి ప్రభుత్వం పరిపాలనా అనుమతి ఉత్తర్వులు జారీ చేసిందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. శుక్రవారం అయన ఇందుకు సంబందించిన వివరాలు వెల్లండించారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఈ శిక్షణ కేంద్రం ఏర్పాటు కోసం శుక్రవారం ప్రభుత్వం జీవో నెంబర్ 398 ద్వారా మొదటి విడతగా రూ.10కోట్ల నిధులను మంజూరు చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు విడుదల చేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ నియోజకవర్గ యువతకు ఎంతో ప్రయోజనకరంగా మారనున్న ఈ భవనాన్ని మూడు ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్నట్లు ఆయన వివరించారు. ఈ శిక్షణ కేంద్రం అందుబాటులోకి వస్తే ఏడాదికి వెయ్యి మంది నిరుద్యోగ యువతీ యువకులు వివిధ రకాల వృత్తి నైపుణ్యాలలో శిక్షణ పొందే అద్భుతమైన అవకాశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి పర్యవేక్షణ ఛార్జీలు లేకుండా ఈ నిర్మాణ పనులను రోడ్లు, భవనాల శాఖ ద్వారానే పూర్తి చేయించడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, ఇందుకు సంబంధించిన నిధులను నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ కార్పస్ ఫండ్ నుండి భరిస్తారని ఆయన స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి, యువత ఉపాధికి ఎంతో తోడ్పడే ఈ కేంద్రాన్ని మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు, రోడ్లు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# సులభ్ కార్మికుల హక్కుల కోసం సింగరేణి హెడ్ ఆఫీస్ ముట్టడి

కొత్తగూడెం, జూలై 17 ప్రభాతవార్త:

సింగరేణి సులభ్ కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్, బోనస్ తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యం లో శుక్రవారం సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జీఎం (పర్సనల్ఐఆర్) అజయ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ నాయకులు మాట్లాడుతూ, సులభ్ కార్మికులకు ఇతర కాంట్రాక్ట్ కార్మికుల మాదిరిగా సంక్షేమ సౌకర్యాలు కల్పించడం లేదని ఆరోపించారు. ఈఎస్ఐ, ఈపీఎఫ్, బోనస్, ప్రమాద బీమా, రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా, శిథిలావస్థలో ఉన్న సులభ్ కాంప్లెక్స్‌ల మరమ్మతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే సింగరేణి వ్యాప్తంగా అన్ని జీఎం కార్యాలయాల ఎదుట నిరసనలు నిర్వహించి, హైదరాబాద్‌లోని సీఎండీ కార్యాలయాన్ని ముట్టడి స్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎన్. సంజీవ్, టి. శ్రీనివాస్, ఎ. వెంకన్నతో పాటు పలువురు కార్మిక నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వాలు అందిస్తున్న సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలి

### ఏకలవ్య పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



విద్యార్థులకు ప్రభుత్వాలు అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు



దుమ్ముగూడెం మండలం సీతారాంపురం గ్రామం వద్ద ఉన్న ఏకలవ్య మోడల్ పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించి పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు ఇంగ్లీషులో ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు ఇంగ్లీషులోనే సమాధానం చెప్పారు దీంతో ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేసి గతంలో తాను చదువుకునే రోజుల్లో ఇటువంటి సదుపాయాలు ఇటువంటి బిల్డింగులు లేవని ప్రస్తుతం ప్రభుత్వాలు విద్యార్థుల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి వారి ఉన్నత విద్యకు అనేక సదుపాయాలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు భోజనం క్వాలిటీతో ఉందని సిబ్బందిని మెచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో ఏకలవ్య పాఠశాల సిబ్బంది స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

### పాల్గొన్న పలువురు సర్పంచ్‌లు

పినపాక, ప్రభాత వార్త, జులై 17

మండల పరిధిలోని సీతారాంపురం గ్రామపంచాయతీలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎల్‌నినో వ్యవసాయంలో ప్రభావం పై రైతులకుమణుగూరు డివిజన్ ఏడీఏ తాతారావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాతావరణ మార్పులు, తక్కువ వర్షపాతం కారణంగా వర్షాధరా పంటలలో ఎదురయ్యే సవాళ్లను అధికారులు రైతులకు వివరించారు. ముఖ్యంగా అధిక నీటి అవసరం ఉన్న వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలైన పెసర, మినుము, వేరుశనగ, బొబ్బర్లు, నువ్వులు, జొన్నతో పాటు వివిధ రకాల కూరగాయల సాగును చేపట్టాలని సూచించారు. పంటల మార్పిడి విధానాలను అనుసరించడం వలన పంట దిగుబడులు మెరుగుపడటంతో పాటు నష్టాలను తగ్గించుకోవచ్చని రైతులకు వివరించారు. రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. అనంతరం రైతులు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులపై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో సర్పంచ్ అనిత, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ



విస్తరణ అధికారి నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

మల్లారం గ్రామపంచాయతీ గొట్టెల్ల గ్రామంలో సర్పంచ్ ఇర్పా సాంబశివరావు ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ అధికారులు ప్రస్తుత ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని స్థానిక రైతులకు సూచనలు, సలహాలు ఇస్తూ ప్రత్యామ్నాయ పంటలుగా పెసర, మినుము, కంది, బొబ్బర్లు, జొన్నలు, వేరుశనగ, కూరగాయలు తదితర పంటలను సాగు చేయాలని తెలిపారు. జులై ఆగస్టు సెప్టెంబర్ నెలల్లో వర్షాలు పడే అవకాశం లేదని తెలిపారు బోర్ల ఆధారంగా వరిసాగు చేసే రైతులు వరి విస్తీర్ణం తగ్గించి పప్పు ధాన్యాలు సాగుచేయాలని రైతుభరోసా పొందాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నాగేశ్వరరావు, గ్రామ రైతు కొమరం సురేష్, వెంకటేశ్వర్లు, ముత్తయ్య రైతులు పాల్గొన్నారు.




# ఎస్ఐఆర్ ప్రక్రియలో బీఆర్ఎస్ శ్రేణులు ముందుండాలి

### పినపాక పార్టీ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్ దిండిగాల రాజేందర్

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 17:



ఓటర్ల నమోదుకు సంబంధించిన ఎస్ఐఆర్ ప్రక్రియలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు క్రియాశీలకంగా వ్యవహరించాలని పార్టీ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్ పిలుపునిచ్చారు. ఆయన శుక్రవారం మణుగూరులోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. గత నెల 25న ప్రారంభమైన ఎస్ఐఆర్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలిస్తూ.. అర్హత గల ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు వచ్చేలా చూడాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎక్కడైనా పొరపాట్లు జరిగి ఉంటే వాటిని వెంటనే గుర్తించి సరిచేయాలని సూచించారు. బూత్ లెవెల్ అధికారులు మందకోడిగా అందిస్తున్న ఎన్యూమరేషన్ ఫారాలను త్వరితగతిన ప్రజలకు అందేలా చూడాలని కోరారు. సమయం దగ్గర పడుతున్నందున బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కురి నాగేశ్వరరావు, మాజీ పట్టణ అధ్యక్షుడు కుంట లక్ష్మణ్, పార్టీ నాయకులు ఎడ్ల శ్రీను, ప్రభుదాస్, వేల్పుల సురేష్, జావిద్ పాషా, వాసం ఆదిలక్ష్మి, దాసరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# బీటీపీఎస్‌లో విద్యుత్ జేఏసీ నిరసన

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 17:




యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీయస్) లోని స్టేజ్1, స్టేజ్2 లలో యాష్, కోల్ ప్లాంట్లను ప్రైవేటీకరించే ప్రతిపాదనలకు వ్యతిరేకంగా తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం బీటీపీఎస్ ప్రధాన గేటు ఎదుట ఉద్యోగులు భారీ నిరసన చేపట్టారు. జెన్కో పరిధిలో ఆందోళనలు చేస్తే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని యాజమాన్యం గురువారం హెచ్చరించినప్పటికీ, ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి పెద్ద సంఖ్యలో ఈ నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ రీజినల్ కన్వీనర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. యాజమాన్యం బెదిరింపు సర్క్యులర్లతో భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తోందని, వీటికి లొంగకుండా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని పిలుపునిచ్చారు. ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి బి. రవిప్రసాద్ మాట్లాడుతూ, ఉద్యోగులపై కక్షసాధింపు చర్యలకు దిగితే జేఏసీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యుత్ సంఘాల నాయకులు నరేష్, మహేష్, ప్రసాద్, వెంకట్రాం, కృష్ణ, శోభన్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ పీడీ సవైరం, ఎంపీడీవో మర్యాదపూర్వక భేటీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

నూతనంగా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ)గా బాధ్య తలు స్వీకరించిన



సవైరంను ఎంపీడీఓ జమలరెడ్డి, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) ఉదయ్ కిరణ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో విజయ వంతంగా పనిచేసి ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆకాంక్షించారు. జిల్లాలోని పేదలందరికీ ఇళ్లు అందించే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు సహకరిస్తామని తెలిపారు.

# పేదలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యం

### వైద్యురాలు లావణ్య



**పినపాక, ప్రభాత వార్త, జులై 17** మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన స్టాలిన్ హాస్పిటల్‌ను భద్రాచలంలోని నీరజ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ నీరజా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఇ బయ్యారం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు కోడం నరసింహారావు కుమార్తె డాక్టర్ లావణ్య ఎంబీబీఎస్ పూర్తి చేసి స్వగ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. తన తండ్రి చూపిన సేవా మార్గంలోనే ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించాలని నిర్ణయించుకున్నట్లు డాక్టర్ లావణ్య తెలిపారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఆసుపత్రిని ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పేరం వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సతీష్ రెడ్డి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నిమ్మల వెంకన్న, టీడీపీ మండల అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు, గ్రామీణ వైద్యుల సహాయక సంఘం అధ్యక్షులు రవి శేఖర్ వర్మ, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరామ్, రాంబాబు, లాజారస్, సమ్మయ్య, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, వైద్యులు, గ్రామస్తులు పాల్గొని ఆసుపత్రి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# వలస ఆదివాసి గ్రామంలో హెల్త్ క్యాంప్

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 17:



మండల పరిధిలోని బుగ్గ పంచాయతీ దట్టమైన అటవీ ప్రాంతంలో గల వలస ఆదివాసి గిరిజన గ్రామమైన బుడుగులలో శుక్రవారం మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వైద్య శిబిరం, గృహ సందర్శన నిర్వహించారు. జ్వర పీడితుల నుండి రక్త నమూనాలను సేకరించగా, ఒకరికి మలేరియా నిర్ధారణ కావడంతో వారికి వెంటనే మందులు అందజేశారు. మిగిలిన అనుమానిత రక్త నమూనాలను ల్యాబ్‌కు పంపారు. వర్షాల నేపథ్యంలో మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, వారంలో ఒకరోజు తప్పనిసరిగా డ్రై డేపాటించాలని సబ్ యూనిట్ ఆఫీసర్ వీరాస్వామి ప్రజలకు సూచించారు. అనంతరం ఖమ్మంతోగు, బుగ్గ గ్రామాల్లోనూ హెల్త్ క్యాంప్ నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బుగ్గ సర్పంచ్ మాధవి, సూపర్‌వైజర్ అనసూర్య, ఎంటీఎస్ అరుణ్ బాబు, రాంప్రసాద్, కృష్ణ, సుజాత, కౌసల్య, శ్రావణి, సమ్మక్క, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# చదులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలి

**చర్ల జులై 17, ( ప్రభాతవార్త )** శుక్రవారం చర్ల మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే డా, తెల్లం వెంకట్రావు ఆకస్మికంగా స్థానికంగా ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం( కేజిబివి ) సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. విద్య, వసతి తాగునీరు బోజనం పారిశుద్ధం, భద్రత తదితర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటశాలను పరిశీలించి విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధం చేస్తున్న ఆహార పదార్థాలను నిశితంగా పరిశీలించి మెను వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల



అభివృద్ధికి అవసరమైన మోలిక వసతుల కల్పనకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు చేపట్టాలని కస్తూర్బా ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, భోజనం మరియు అన్ని ప్రాథమిక సౌకర్యాలు అందించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసరావు ఎంఈవో పరిటాల వెంకటరమణ కస్తూర్బా ప్రధానోపాధ్యాయులు ప్రియాంక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రకృతి సంపద మట్టి పై...కృష్ణ మాఫియా పంజా..!

**అక్రమ తవ్వకాలతో లక్షల వ్యాపారం..**

**అధికారుల మౌనం ఎందుకు..?**

**అనుమతులు లేని భూముల్లో యథేచ్ఛగా మట్టి తవ్వకాలు**

**పగలు-రాత్రి తేడా లేకుండా టిప్పర్లు, ట్రాక్టర్లతో మట్టి రవాణా**

**అక్రమాలను ప్రశ్నించిన గ్రామస్తులకు బెదిరింపులు**

**ఫిర్యాదులు చేసినా చర్యలు శూన్యం..**

**కలెక్టర్ స్పందించాలని కోరుతున్న ప్రజలు**



**ఇల్లందు, జూలై 17, ప్రభాతవార్త:** ఇల్లందు-కారేపల్లి మండలాల సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. అనుమతులు లేని భూముల్లో భారీ యంత్రాలతో మట్టిని తవ్వి టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా ఇల్లందు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలకు తరలిస్తూ కొందరు లక్షల రూపాయలు ఆర్జిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రకృతి సంపదను విచక్షణారహితంగా కొల్లగొడుతున్నా సంబంధిత శాఖలు పట్టించుకోకపోవడం వల్లే అక్రమ దందా రోజురోజుకూ విస్తరిస్తోందని గ్రామస్తులు మండి పడుతున్నారు. మూడునెలలుగా ఆగని అక్రమ మట్టి రవాణాగత మూడు నెలలుగా ఎలాంటి అనుమతులు లేకుండానే రాత్రింబవళ్లు మట్టి తవ్వకాలు జరుగు తున్నాయని స్థానికులు చెబుతున్నారు. టిప్పర్‌కు రూ.3,500, ట్రాక్టర్‌కు రూ.800 చొప్పున వసూలు చేస్తూ భారీ స్థాయిలో మట్టిని విక్రయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. బడి, గుడి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మట్టి అవసరమనే పేరుతో అక్రమ రవాణా కొనసాగుతోందని, అయితే వాస్తవానికి ఇది భారీ వ్యాపారంగా మారిందని గ్రామస్తులు పేర్కొంటు న్నారు. మైనింగ్-రెవెన్యూ శాఖల మధ్య బాధ్యతా రాహిత్యం...

అక్రమ తవ్వకాలపై మైనింగ్, రెవెన్యూ శాఖలకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "అది మా పరిధి కాదు" అంటూ ఒక శాఖపై మరో శాఖ బాధ్యత నెట్టివేస్తోందని, కానీ చర్యలు తీసుకోవడంలో మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయని విమర్శి స్తున్నారు. అధికారుల అలసత్వం వల్లే మట్టి దందా మరింత విస్తరిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. పోలీసుల హెచ్చరికలు బేఖాతరుగతంలో స్థానికుల ఫిర్యాదుల మేరకు పోలీసులు కొన్ని ట్రాక్టర్లను సీజ్ చేసి హెచ్చ రించినప్పటికీ అక్రమ రవాణా కొద్దిరోజులకే మళ్లీ ప్రారంభమైందని గ్రామస్తులు చెబు తున్నారు. రాత్రి వేళల్లో భారీ సంఖ్యలో టిప్పర్లు, ట్రాక్టర్లు రహదారులపై తిరుగుతూ మట్టిని తరలి స్తున్నాయని, చట్టాన్ని సవాల్ చేస్తున్నట్లుగా వ్యవ హరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. దుమ్ముతో ఉక్కిరిబిక్కిరి.. ప్రమాదాల బారిన ప్రజలు మట్టి రవాణా కారణంగా గ్రామ రహ దారులపై దుమ్ము ధూళి విపరీతంగా ఎగసిపడుతూ ఇళ్లలోకి చేరుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. వేగంగా వెళ్తున్న టిప్పర్లు, ట్రాక్టర్ల వల్ల ఇప్పటికే పలు ప్రమాదాలు జరిగినా సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రశ్నిస్తే బెదిరింపులే సమాధానంఅక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న గ్రామస్తులను మట్టి దందా నిర్వాహకులు బెదిరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. "అడ్డొస్తే అంతు చూస్తాం" అంటూ హెచ్చరిస్తున్నప్పటికీ తాము వెనక్కి తగ్గేది లేదని, గ్రామ భవిష్యత్తు కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేస్తున్నారు. ఎమ్మెల్యేకు ఫిర్యాదు.. కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ఈ వ్యవహారాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లామని, అక్రమ మట్టి తవ్వకాలపై వెంటనే చర్యలు తీసుకునేలా చూడాలని కోరామని గ్రామస్తులు తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వయంగా జోక్యం చేసుకుని మైనింగ్, రెవెన్యూ, పోలీసు, అటవీ శాఖలతో సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమ తవ్వకాలను పూర్తిగా అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆదాయానికి గండి.. ప్రకృతి సంపదకు ముప్పు అక్రమ మట్టి తవ్వకాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం వాటిల్లడమే కాకుండా ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ రవాణాకు ఉపయోగిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తూ, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి మట్టి మాఫియాకు అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# నూతన గ్రంథాలయ భవనం శంకుస్థాపన

**35 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రంథాలయ భవనం ..**

**ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాజ్యసభ మెంబర్ రేణుక చౌదరి**

**చేతుల మీదుగా శంకుస్థాపన**





టేకులపల్లి మండల వ్యాప్తంగా పేద మధ్యతరగతి గిరిజన విద్యార్థినీ విద్యార్థులు సంబంధిత గ్రూపులకు సంబంధించిన పోటీ పరీక్షలకు సన్నద్ధం అవడానికి వారికి ఇతర జనరల్ నాలెడ్జ్ కి సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉండేలా అధునాతన సౌకర్యాలతో గ్రంథాలయం నిర్మాణం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని గిరిజన విద్యార్థినీ విద్యార్థులే కాకుండా గ్రూప్స్ ప్రిపేర్ అయ్యే విద్యార్థులు ఎవరైనా గ్రంథాలయంకు వచ్చి అందుబాటులో ఉన్న పుస్తకాలు చదువుకొని పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి అన్నారు ఐటీడీఏ నిధుల నుండి 35 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టే నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఐటీడీఏ పీవో బి రాహుల్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రంథాలయాలు సమాజ అభివృద్ధికి, విద్యార్థుల విజ్ఞాన వికాసానికి, యువత పోటీ పరీక్షల సన్నద్ధతకు ఎంతో కీలకమైన కేంద్రాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన గ్రంథాలయ సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్యార్థులు, యువత, ఉద్యోగార్థులు, పుస్తక ప్రియులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు ప్రజలకు మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించడంలో భాగంగానే ఈ నూతన గ్రంథాలయ భవన నిర్మాణాన్ని చేపట్టామని, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. మారుమూల ప్రాంతాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు ఇతర పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవడానికి అధునాతన సౌకర్యాలతో ముఖ్యంగా ఐటిడిఏ నిధులతో గ్రంథాలయం నిర్మాణానికి చేయూత అందించిన ఐటీడీఏ పిఓ రాహుల్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆమె అన్నారు. ఇతర కాంపిటేటివ్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థులు తప్పనిసరిగా గ్రంథాలయంలో అందుబాటులో ఉంచిన కాంపిటేటివ్ పరీక్షల పుస్తకాలను ప్రతిరోజు ఒక గంట సమయం కేటాయించుకొని చదువుకొని కాంపిటేటివ్ పరీక్షలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వీరబాబు, ఎమ్మార్వో వీరభద్రం, ఎంపీడీఓ శ్రీదేవి ,ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్ ప్రజా ప్రతినిధులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# ఏ రైతుకూ అన్యాయం జరగదు

**ప్రతి పైసా రైతుల ఖాతాల్లోకే**

**మొక్కజొన్న రైతులందరికీ పూర్తి చెల్లింపులు**

**: పీఏసీఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ**

**వర్షాలతో దెబ్బతిన్న 3700 బస్తాల ధాన్యంపై**

**పరిహార చర్యలు..**

**అవసరమైతే పీఏసీఎస్ నుంచే చెల్లింపులు**



**ఇల్లందు, జూలై 17, ప్రభాతవార్త:** పీఏసీఎస్ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం చెల్లింపుల విషయంలో జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవాలు లేవని పీఏసీఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ స్పష్టం చేశారు. రైతులకు రావాల్సిన ప్రతి రూపాయి సకాలంలో అందేలా చర్యలు చేపట్టామని, ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగనివ్వబోమని ఆయన హామీ ఇచ్చారు. శుక్రవారం పీఏసీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న విక్రయించిన రైతులకు చెల్లింపుల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు. ఇప్పటివరకు 50 శాతం కంటే ఎక్కువ మంది రైతుల ఖాతాల్లో నగదు జమ అయిం దని, మిగిలిన రైతులందరికీ వచ్చే సోమవారంలోగా పూర్తి స్థాయి లో చెల్లింపులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు, చెల్లింపులన్నీ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా జరుగు తున్నాయని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేదన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారు విక్రయించిన ధాన్యానికి సంబంధించిన మొత్తాన్ని లెక్కల ప్రకారమే వారి ఖాతాల్లో జమ చేస్తామని స్పష్టం చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా సుమారుగా 3700లకు పైగా ధాన్యం బస్తాలు తడిసి దెబ్బతిన్నట్లు గుర్తించామని, నష్టపోయిన ప్రతి రైతు వివరాలను సేకరించి మార్క్‌ఫెడ్ అధికారులకు నివేదించామని తెలిపారు. రైతుల నష్టాన్ని పూడ్చేలా అధికారులతో చర్చలు కొనసాగుతున్నాయని, అక్కడి నుంచి సానుకూల స్పందన రాకపోయినా రైతులు నష్టపోకుండా పీఏసీఎస్ నుంచే చెల్లింపులు చేయడానికి సిద్ధంగా ఉన్నామని మెట్ల కృష్ణ పేర్కొన్నారు. రైతుల ప్రయో జనాలే తమకు ముఖ్యమని, తప్పుడు ప్రచారాలను నమ్మి ఎవరూ ఆందోళన చెందవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ బండారి శ్రీను, డైరెక్టర్లు కెన్నెర నర్సయ్య, రావూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఘనంగా సన్మానం

**కొత్తగూడెం లీగల్, జూలై 17 ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లాకు బదిలీపై వెళుతున్న కొత్తగూడెం పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి ని కొత్తగూడెం న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ... లక్ష్మి తన పదవీకాలంలో నిజాయితీ, నిష్పాక్షికత, అంకితభావంతో విధులు నిర్వహించి న్యాయవ్యవస్థ గౌరవాన్ని మరింత పెంచారని కొనియాడారు. పోలీసు అధికారులు, న్యాయవాదులు మరియు న్యాయస్థాన సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తూ అనేక కేసులలో సమర్థవంతంగా వాదనలు వినిపించి విశిష్ట సేవలు అందించారని ప్రశంసించారు. అనంతరం ఆమెకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి, ఖమ్మంలో కూడా ఆమె మరింత ఉన్నత సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## యువత భవిష్యత్తుకు గ్రంథాలయాలు పునాదులు

### గ్రంథాలయ శంకుస్థాపనలో రేణుక చౌదరి పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే జారె, గ్రంథాలయ చైర్మన్, ఐటీడీఏ పీవో

*దమ్మపేట రూరల్ జూలై 17 ప్రభాతవార్త :*

గ్రంథాలయాలు నిరుద్యోగ యువతకు పునాదులని రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి అన్నారు. శుక్రవారం రూ:35 లక్షల తో నిర్మించనున్న అధునాతన గ్రంథాలయ శంకుస్థాపన లో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె, ఐటీడీఏ పీవో రాహుల్, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు లతో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ ఎమ్మెల్యే జారె అని, ఆయన పట్టుదల గా ప్రజలకు ఇచ్చిన మాట కోసం గ్రంథాలయ ఏర్పాటు చేస్తున్నారని, అభివృద్ధి కోసం శ్రమించే వ్యక్తిని ఎమ్మెల్యేగా మీరు గెలిపించుకున్నారని, మీ ప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యే శ్రమిస్తున్నారన్నారు. ఈ ప్రాంతాన్ని చూసినప్పుడు హైదరాబాద్ సిటీలో ఉన్నట్టుగా ఉందన్నారు. అంతగా కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో గిరిజన యువతకు, నిరుద్యోగ యువతకు గ్రంథాలయం చాలా అవసరమని వారి భవిష్యత్తు నిర్ణయాన్ని గ్రంథాలయాలు నిర్ణయిస్తాయన్నారు. కాలానికి అనుగుణంగా అధునాతన టెక్నాలజీలతో పోటీపడి యువత భవిష్యత్తును నిర్దేశించుకోవచ్చు అన్నారు. ఈ గ్రంథాలయాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే చాలా పట్టుదల మనిషిని అభివృద్ధి కోసం తను అనుకున్నది సాధించేవరకు నిద్రపోడని చాలా మొండిఘటమన్నారు. సర్పంచ్ అడిగిన విధంగా గ్రామంలో తాగునీటి కొత్త పైపులైన్ కొరకు మంత్రి సీతక్క తో మాట్లాడి పైపులైన్ వేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధిలో తాను భాగస్వామి అవుతానన్నారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ గ్రంథాలయ నిధులు కోసం ఐటిడిఏ పిఓ రాహుల్ విధులు కోరిన వెంటనే స్పందించి గ్రంథాలయానికి రూ:35 లక్షలు మంజూరు చేశారని వారికి అందరి తరపున అభినందనలు తెలిపారు. గ్రంథాలయాన్ని అధునాతన టెక్నాలజీతో నిర్మించనున్నట్లు తెలిపారు. త్వరలోనే 30 పడకల ఆసుపత్రి, బస్టాండ్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరయ్యాయని ప్రజలు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. అలాగే జూనియర్ కళాశాల కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. గ్రంథాలయ భూమిని సాధించడంలో ను, నిధులు సాధించడంలోనూ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విజయం సాధించారని గ్రంథాలయ చైర్మన్ వీరబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కక్కిరాల రమేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వీరభద్రరావు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీను వాసరావు, వార్డు సభ్యులు, దిశ కమిటీ అధ్యక్షురాలు సొంగ యేసుమణి, మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు, గ్రామ శాఖ అధ్యక్షుడు చిన్నశెట్టి చిట్టిబాబు, కాంగ్రెస్ నాయకులు చినశెట్టి యుగంధర్, గోపి, గట్ల సర్వేశ్వరరావు, వెంకటేశ్వరరావు, నాగరాజు, పిట్టల శ్రీను స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాలుకు హామీ..దమ్మపేట మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విజ్ఞప్తి మేరకు హామీ ఇచ్చిన రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, టైలరింగ్, అడల్ట్ ఎడ్యుకేషన్ కు కమ్యూనిటీ హాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచన, వెంటనే ఎస్టిమేషన్ వేసి తనకు అందజేయాలని అధికారులకు ఆదేశం.






## చాంబరఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో సిఐకి సన్మానం

*అశ్వారావుపేట రూరల్, జూలై 17 ప్రభాతవార్త:*

ఇటీవల నిర్వహించిన జోన్4పోలీస్ డ్యూటీ మీట్ 2026లో క్రైమ్ ఇన్వెస్టిగేషన్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రజత పతకం



సాధించిన స్థానిక సిఐ నాగరాజు అశ్వారావుపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు సీఐని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. కేసుల పరిశీలన, శాస్త్రీయ ఆధారాల సేకరణలో సీఐ నాగరాజు చూపిన అద్భుత నైపుణ్యం జిల్లాకు, అలాగే పోలీస్ డిపార్ట్మెంట్‌కు ఎంతో గర్వకారణంగా నిలిచిందని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కంచర్ల భాస్కరరావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి తడికమళ్ళ చంద్రశేఖర్, కోశాధికారి ఉప్పల పవన్‌కుమార్, సంకురాత్రి సతీష్, సత్యనారాయణ, అశ్వారావుపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ వర్తక సంఘ ప్రతినిధులు ప్రముఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో డిపిఓ ఆకస్మిక తనిఖీలు

*దమ్మపేట, జూలై 17 ప్రభాతవార్త:*

దమ్మపేట మండలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీ అధికారి(డిపిఓ) అనూష శుక్రవారం పర్యటించి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మండలంలోని అంకంపాలెం, దమ్మపేట పంచాయతీ కార్యాలయాలను సందర్శించిన డిపిఓ మల్టీపర్పస్ కార్మికులను నేరుగా పిలిచి మాట్లాడారు. ఈ క్రమంలో డిపిఓ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా రక్షణ జాగ్రత్తలు పాటించాలని, మాస్కులు, హ్యాండ్ గ్లౌస్, బూట్లు ధరించాలని సూచించారు. పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, తదితర అంశాలను కార్యదర్శి అనంతకుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ గ్రామాల్లో డ్రైనేజీల నిర్మాణాన్ని ప్రజలు ఎక్కువగా కోరుకుంటున్నారని అన్నారు.



## సబ్ కోర్టు అనుమతికి వినతి

*దమ్మపేట రూరల్ జూలై 17 ప్రభాతవార్త:*

దమ్మపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జస్టిస్ కె. శ్రీనివాసరావు, జస్టిస్ కె. శరత్ లను నేషనల్ లా డే సందర్భంగా



మర్యాదపూర్వకంగా కలిసి దమ్మపేట కోర్టులో సబ్ కోర్టు, సదుపాయాల గురించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళి మాట్లాడుతూ కోర్టులో ఉద్యోగుల కొరత, నూతన సబ్ కోర్టుకు అనుమతి, న్యాయ దేవత విగ్రహం ఏర్పాటుకు విజ్ఞప్తి చేశామన్నారు. దీనిపై జస్టిస్ శ్రీనివాస్ రావు అనుకూలంగా స్పందించారని తెలియజేశారు. అనంతరం జస్టిస్ శ్రీనివాసరావును శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ లక్కినేని రవీంద్రబాబు, కోశాధికారి తామా బాలరాజు, గేమ్స్ సెక్రెటరీ తీర్ణతి సంజయ్, పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో అతిథి ఉపన్యాస కార్యక్రమం

*అశ్వారావుపేట అర్బన్, జూలై 17 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో సహకార ఉద్యమంపై ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని సహకార శాఖ అధ్యాపకులు పి రాజయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ ఉపన్యాసంలో సహకార



ఉద్యమం ఆవిర్భావం, దాని అభివృద్ధి, ప్రపంచ వ్యాప్తంగా సహకార ఉద్యమం ప్రాముఖ్యత, సహకార సంస్థలు, సహకార మంత్రిత్వ శాఖ, సహకార సూత్రాలు, గ్రామీణ స్థాయి సహకార సంస్థలు, ఉపనియమాలు తదితర అంశాలపై విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. విద్యార్థులు సహకార భావనను పెంపొందించుకొని సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం కళాశాల కోఆపరేటివ్ క్లబ్ ఇన్‌చార్జ్ డా కృష్ణ తేజ, డీన్ హేమంత కుమార్, బి రవి తదితరులు పాల్గొన్నారు.

## వంటకార్మికులను తొలగించడం అన్యాయం

*దమ్మపేట, జూలై 17 ప్రభాతవార్త:*

మధ్యాహ్న భోజనం వంట కార్మికులను అకారణంగా తొలగించటం అన్యాయమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించకూడదని కొత్తవారిని నియమించకూడదని కోరుతూ ఎం ఇ ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ మండలంలోని నాయుడుపేట పాఠశాలలో కె నాగమణి గత 12 సంవత్సరాల నుండి వంట నిర్వహిస్తున్నదని నాగమణిని వంట చేయనీయకుండా కొంతమంది గ్రామస్తులు అడ్డుకొని బలవంతంగా విధుల నుండి తొలగించటం దుర్మార్గమని అన్నారు. ఈ విషయమై ఎంఈఓ జగపతికి విన్నవించుకున్న సరిగా పట్టించుకోలేదని అన్నారు. విధుల నుండి తొలగించిన నాగమణిని వంట కార్మికురాలుగా విధుల్లోకి తీసుకోవాలని మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు , రామకృష్ణ, సత్యవతి, ఈశ్వరమ్మ, పార్వతి, వెంకటలక్ష్మి మ్మ, భూదెమ్మ, జయలక్ష్మి మ్మ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారికి శాకంబరి అలంకరణ..

*తల్లాడ జులై 17: ప్రభాతవార్త*



ఆషాడ మాసం లో అమ్మవారికి మూడో రోజు శాకంబరి అలంకరణ ఘనంగా నిర్వహించారు కోట మైసమ్మ తల్లి విగ్రహం వద్ద బాలనాగు భారతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు ఆలయ కమిటీ చైర్మన్ లగడపాటి నెహ్రూ మాధవి పాల్గొన్నారు

# అలసత్వం వీడండి బాధ్యతగా పనిచేయండి

**నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించండి**

**ఫామ్ పాండ్లు, నీటి సంరక్షణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టండి**

**కామేపల్లి నూతన ఎంపీడీవో ధరావత్ సోమలాల్ పంచాయతీ కార్యదర్శులకు, ఈజీఎస్ టి ఏ, ఎఫ్ ఏ లకు పిలుపు**

*కామేపల్లి, జూలై 17 ప్రభాతవార్త:*

విధుల పట్ల అలసత్వం వీడి బాధ్యతగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను అధిగ మించి ఆదర్శంగా నిలవాలని కామేపల్లి నూతన ఎంపీడీవో ధరావత్ సోమలాల్, మండల పంచాయతీ అధికారి వివిఎస్ శాస్త్రి, ఈజీఎస్ ఈసీ దామాల వెంకటేశ్వర్లు కోరారు. కామేపల్లి రైతు వేదికలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ టి ఏ లు, ఎఫ్ఏ లతో నిర్వహించిన



ప్రత్యేక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లు, ఫామ్ పాండ్లు, నీటి సంరక్షణ పనులు, పారిశుధ్యము, త్రాగునీరు, వర్షాభావ పరిస్థితులు, ఎస్ ఐ ఆర్, నర్సరీలు, క్లోరినేషన్, ఫాగింగ్, ప్రజారోగ్యం, సీజనల్ వ్యాధులు, నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, విధులు, బాధ్యతలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై మాట్లాడి వాటిలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కోరారు. విధి నిర్వహణలో బాధ్యతలను విస్మరిస్తే ఉపేక్షి ంచేది లేదన్నారు. పంచాయతీలలో ప్రభుత్వ పనులను వేగవంతంగా నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి నిధులను వినియోగించుకోవాలని కోరారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతంగా నిర్వహించాలని కోరారు. ఫామ్ పాండ్లు లబ్ధిదారులను సత్వరమే గ్రామాల్లో గుర్తించి పనులను ప్రారంభించాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల్లో ప్రభుత్వ పనులను కొనసాగించి అభివృద్ధిపరిచి పంచాయతీలను ప్రగతి పథంలో నడిపించాలని కోరారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు సురక్షి తమైన మంచినీటిని సరఫరా చే యాలని, మంచినీటి పథకాలలో క్లోరినేషన్ చేపట్టాలని అన్నారు. లీకేజీ పనులను కూడా ఎంత మాత్రం ఆలస్యం చేయ కుండా సత్వరమే పూర్తి చేయాలని కోరా రు. ప్రత్యామ్నాయ మంచినీటి వనరులపై కూడా దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు ధరావత్ బాలాజీ, బండి సతీష్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ అంజం రాజు, మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, ఈజిఎస్ టి ఏ లు బావ్ సింగ్, సుప్రియ, కుమార్, ఫీల్డ్ అసి స్టెంట్లు, మండల పరిషత్ సిబ్బంది, ఈ పంచాయతీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# ప్రతి ఓటు ను కాపాడే బాధ్యత కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ లదే

*కామేపల్లి, జూలై 17 ప్రభాత వార్త:*

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సర్ పై బీఎల్ఏ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం నిర్వహించిన ఓటర్ల సవరణ అవగాహన సదస్సులో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. కొత్త ఓటర్లు నమోదు, తొలగింపులపై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సర్ కార్యక్రమంలో ఓటర్ జాబితా సవరణలు, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులు తదితర అంశాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ కు లౌకికవాదానికి అనుకూలంగా ఉండే ఓట్లు తొలగించేందుకు బిజెపి కుట్ర చేస్తుందని విమర్శించారు. ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. బీఎల్ఏ లు కీలకంగా వ్యవహరించాల న్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడటం మన బాధ్యత అని అన్నారు. ఈ సమావేశంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



గ ు జ్జ ో ్ల ఎ ్ర ా డ ి రాంబాబు, పండితాపురం సర్పంచ్ డి. అనురాధ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దినేని రమేష్ బాబు, ఉపసర్పంచ్ మేకల మల్లికార్జున్, మండలం బిసి సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ ఫత్తే

# జల్ సంచయ్ జన్ భాగిధారి (జే.ఎస్.జే.బి) 3.0 కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

*వైరా టౌన్ జూలై 17 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరికీ ముఖ్యమైన విషయం, భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జల్ సంచయ్ జన్ భాగిధారి (జే.ఎస్.జే.బి) 3.0 కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతిపౌరుడు తనవంతు బాధ్యతగా పాల్గొనవలసిందిగా కోరడమైనది. ఈ సందర్భంగా వైరా మున్సిపాలిటీ



పరిధిలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, వ్యాపారసంస్థలు, స్వచ్ఛందసంస్థలు మరియు యువత అందరూ ఈకార్యక్రమంలో చురుకుగా పాల్గొని వర్షపు నీటిసంరక్షణ చర్యలను చేపట్టాలని, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, నీటివృథాను నివారించాలని, భూగర్భజలాలను పెంపొందించాలని, చెరువులు పరిరక్షి ంచాలని, ప్రతిఇంటిలో వర్షపు నీటిసంరక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేయడమైనది. ప్రతి ఇంటివద్ద వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా భూగర్భ జలమట్టం పెరుగుటకు, భవిష్యత్ తరాలకు తగిన నీటి భద్రత కల్పించుటకు మరియు పర్యావరణ పరిరక్షణకు మనమందరం తోడ్పడవచ్చు. నీటి ప్రతి బొట్టు అమూల్యమైనది. భవిష్యత్తరాలకు నీటిభద్రతను కల్పించాలంటే ప్రతిపౌరుడు బాధ్యతతో వ్యవహరించి నీటి సంరక్షణలో భాగస్వామి కావాలి. ప్రజల సహకారంతోనే ఈకార్యక్రమం విజయవంతమవుతుందని, అందరూ స్వచ్ఛందంగా పాల్గొని "జల్ సంచయ్ జన్ భాగిధారి" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేయడమైనది. ఈ ప్రజాఉద్యమాన్ని విజయవంతంచేయడానికి వైరామున్సిపాలిటీతో కలిసి ప్రతిపౌరుడు స్వచ్ఛందంగా పాల్గొని నీటిసంరక్షణకు కట్టుబడి ముందుకు రావలసిందిగా మున్సిపల్ కమీషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ వార్డ్ కౌన్సిలర్స్ మున్సిపాలిటీలోని ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# వ్యర్థ పదార్థాల సమీక్షకు సగం మంది సర్పంచులు డుమ్మా..

**అప్పుడే సర్పంచులకు పదవిపై వ్యామోహం తగ్గిందా**

*తల్లాడ జులై 17: ప్రభాతవార్త*

వ్యర్థ పదార్థాల పై గ్రామపంచాయతీ సర్పంచులకు నిర్వహించిన సమీక్ష సమావేశానికి సగం మంది కి పైగా సర్పంచులు డుమ్మా కొట్టారంటే అప్పుడే వారికి పదవిపై వ్యామోహం తగ్గిందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి శుక్రవారం రైతు వేదికలో గ్రామపంచాయతీ సంబంధించి తెలంగాణ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక మూడు సంవత్సరాలు 2026 27 2027 28 మరియు 2028 29 చేపట్టే కార్యక్రమాలతో పాటు విబి జి ఆర్ ఏ ఎం ఈ మరియు ఎస్ డబ్ల్యూ ఎం వేస్ట్ మేనేజ్మెంట్ వ్యర్థాల నిర్వహణపై ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు ఎం పి ఓ ఆర్ హరికృష్ణ శిక్షకుడు పరశురాం గ్రామపంచాయతీ సర్పంచులకు సమీక్ష సమావేశం నిర్వహించారు సమావేశానికి పంచాయతీ కార్యదర్శులు అందరు కూడా హాజరు కాకపోవడం గమనార్హం ఏది ఏమైనా మండలంలో 27 గ్రామపంచాయతీ లకు గాను 9 మంది సర్పంచులు కూడా హాజరు కాలేదంటే అప్పుడే సర్పంచ్లకు పదవిపై అనాశక్తి నెలకొంది లేక గ్రామపంచాయతీలో షాడోలు ఎక్కువయ్యారని ప్రశ్నలు తలెత్తుతున్నాయి ఈ సందర్భంగా ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సర్పంచులు ప్రణాళికలు రూపొందించడంలో అగ్రభాగాన ఉండాలని గ్రామపంచాయతీలకు జవాబు దారి సర్పంచ్ అనే విషయాన్ని మర్చిపోకూడదని వెల్లడించారు కార్యక్రమంలో తల్లాడ మేజర్ పంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు కటికి కిరణ్ ఎర్రమల రామ్మోహన్ రెడ్డి తాళ్ల రాణి ఏపీఓ సిహెచ్ కోటయ్య పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు






# రావోజి తండా గ్రామ పంచాయతీ లో ఫ్రైడే డ్రై డే

*కారేపల్లి జూలై 17 ప్రభాతవార్త*

సింగరేణి మండలం రావోజి తంగ్రామ పంచాయతీ పరిధిలో రావోజీ తండా, మల్లన్న గూడెం, మునియా తండా, గ్రామంలో, శుక్రవారం ఫ్రైడే



డ్రైడే నిర్వహించారు . ప్రజలకు, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు . జిల్లా మండల అధికారుల ఆదేశానుసారం డ్రై డే కి సంబంధించి పంచాయతీలో మూడు టీములుగా ఏర్పాటు చేశారు. టీం సభ్యులు ఇంటింటికి తిరిగి ఫార్ములాలో పొందుపరిచిన అంశాలను ఇంటి సభ్యులను అడిగి పూర్తి వివరాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలు నాయక్ పంచాయితీ కార్యదర్శి, కొండపల్లి అనిల్ కుమార్ అంగన్వాడీ టీచర్లు, ఐకెపి వివో ఏ ఆశా కార్యకర్తలుమల్టీపర్పస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హాస్టళ్లకు నాసిరకమైన నిత్యవసర వస్తువుల పంపిణీ

**పలు ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు**

**వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**

*కారేపల్లి జులై 17 ప్రభాతవార్త*

జిసిసి ద్వారా గిరిజన హాస్టళ్లకు సరఫరా చేస్తున్న నాసిరకం సరుకుల పంపిణీ నిలిపివేయాలనివిద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం అందివ్వాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం విమర్శించారు. సింగరేణి మండలం గాంధీనగర్ గ్రామం వద్ద గల రెసిడెన్షియల్ స్కూల్‌ను సిపిఎం నాయకుల బృందం శుక్రవారం సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ, జిసిసి ద్వారా గిరిజన హాస్టళ్లకు సరఫరా చేస్తున్న కారం పొడి, పసుపు, చింతపండు వంటి నిత్యావసర సరుకులు నాసిరకంగా ఉన్నాయని, వాటిని వెంటనే ఉపసంహరించి నాణ్యమైన సరుకులను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని భద్రాచలం జిసిసి జనరల్ మేనేజర్ సమ్మయ్య దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అదేవిధంగా సివిల్ సప్లైస్ ద్వారా అందిస్తున్న బియ్యం కూడా నాణ్యమైనదిగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన విద్యార్థుల ఆరోగ్యంతో రాజీపడకుండా పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. విద్యాలయం చుట్టూ భద్రతా దృష్ట్యా వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలని, పాఠశాలలో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సిపిఎం నాయకులు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించారు. భోజనంలో మరింత నాణ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్, వార్డెన్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరావు, కారేపల్లి మండల నాయకులు తలారి దేవప్రకాష్, రేగళ్ల మంగయ్య, కేశగాని ఉపేందర్, యండీ ఇస్మాయిల్, యనమనగండ్ల రవి, బానోత్ కిషన్ నాయక్, కర్కొపల్లి రాయమల్లు, ధారావత్ వినోద్ కుమార్, ఎజు రత్నం, రాచర్ల రణధీర్, పచ్చిపాల యాకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# సీతారామ ప్రాజెక్టు రూప శిల్పి కేసీఆర్

క్రెడిట్ కోసం మంత్రులు కుమ్ములాడుకుంటున్నారు

బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి జులై 17 ప్రభాతవార్త



ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేయాలని నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో సీతారామ ప్రాజెక్టుకు పునాది వేసిన ఘనత కెసిఆర్ అని నేడు దీన్ని క్రెడిట్‌సంపాదించాలని మంత్రుల మధ్య పోటీ ఏర్పడి కుమ్ములాడుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యఆరోపించారు. సత్తుపల్లి లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో హాజరైన మాజీ ఎమ్మెల్యే సండ్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. సీతారామ ప్రాజెక్టు పనులు తీరు గురించి ఒక మంత్రికి తెలియకుండా మరో మంత్రి గురువారం పర్యటనకు రావడం మంత్రుల మధ్య ఉన్న బేధాభిప్రాయాలు తేటతెల్లమవుతున్నాయని సండ్ర



వెంకట వీరయ్య ఎద్దేవా చేశారు. పిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాల కోసం అభివృద్ధిసంక్షేమకార్యక్రమాలు చేసి మంచి పేరు తెచ్చుకుంటారు అనుకుంటే అతను అభివృద్ధి కన్నా కెసిఆర్కుటుంబాన్నితిట్టటమేసరిపోతుందని సండ్ర వెంకటవీరయ్య ఆరోపించారు. ఎల్ నినో ప్రభావంతో కరువు పరిస్థితులు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం వాటిని ఎదుర్కొనేందుకు తగిన చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులు రెండో ఎండాకాలన్నితలపిస్తున్నాయని గోదావరి జలాలను సద్వినియోగం చేసుకొని రైతులకు సకాలంలో సాగునీరు అందించాలని సండ్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏ సర్వే చూసినా రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని తెలియజేస్తున్నాయని ఈ సందర్భంగా సండ్రవెంకట వీరయ్య గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్ కె రఫీ, బిఆర్ఎస్ నాయకులు ఎస్ హరి కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల యువ నాయకుడు వల్లభనేని పవన్, మల్లూరు అంకమరాజు, షేక్ చాంద్ పాషా, ఎం,దామోదర్ రెడ్డి, కాల్నేనివెంకటేశ్వరావు, అనిల్, రఘు, పలువురు ప్రముఖులు, కౌన్సిలర్లు హాజరైన వారిలో ఉన్నారు.




## టీచింగ్ ,నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి



పెనుబల్లి, జులై 17,ప్రభాతవార్త వీఎమ్ బంజర్ జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ నందు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం పెనుబల్లి మండలంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ హైస్కూల్లో సిపిఎం పార్టీ పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో గాయం తిరుపతి రావు అధ్యక్షతన సర్వే నిర్వహించారు. సర్వేలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ గ్రాఫ్ బయాలజీ ఫిజికల్ సైన్స్ సంబంధించి టీచర్స్, నాన్ టీచింగ్ టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, పడమర వైపు ఉన్న ఐదు తరగతి గదుల బిల్డింగ్ శిథిలావస్థకు చేరిందని వర్షం వస్తే గదులు నిండా నీరు చేరి నిరుపయోగంగా ఉండటం వల్ల తక్షణమే ఆ భవనాన్ని తీసి ఆ స్థలంలో మరొక కొత్త భవనాన్ని నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాకాలంలో గ్రౌండ్ మొత్తం బురదమయం కావడంతో విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే మెయిన్ రోడ్డు నుండి ఎస్సీ, బీసీ హాస్టల్ వరకు సిసి రోడ్డు నిర్మాణం చేయాలన్నారు ప్లే గ్రౌండ్ లో మట్టితో ట్రాక్ వేయాలని వర్షపు నీరు వస్తే వాటిని బయటకు వెళ్లే విధంగా మట్టిని పోయించాలని పేర్కొన్నారు. ఈ సర్వే కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మిట్టపల్లి నాగమణి, కండ సత్యం, రాజినేని మంగమ్మ, రజిని తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు కురవాలని కోరుతూ మరియతల్లి స్వరూపంతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు

కల్లూరు, జులై 17,ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండి ఆర్.సి.యం చర్చి పరిధిలో పలు గ్రామాలలో మత గురువులు వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వర్షాలు కురవాలని కోరుతూ మరియ తల్లి స్వరూపంతో వీధి వీధినా తిరుగుతూ ప్రార్థనలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని పెద్ద కోరుకొండి, చెన్నూరు, ఎర్రబోయినపల్లి ,చిన్న కోరుకొండి ,తాళ్లూరు వెంకటాపురం, గ్రామాలలో మరియ తల్లి స్వరూపంతో ఆయా గ్రామాలలో వీధివీధిన ప్రత్యేక ప్రార్థనలతో తిరుగుతూ వర్షాలు బాగా



కురవాలని పాడిపంటలు తో పల్లెలు అభివృద్ధి పొందాలని ప్రజలు చల్లగా ఉండాలని కోరుతూ చర్చిలలో కతోలిక క్రైస్తవులు ఈ వారం రోజులు పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కన్యా స్త్రీలు ఉపదేశకులు సంఘ పెద్దలు సంఘస్తులు యువతీ యువకులు మరియదళ సభ్యులు పాల్గొంటున్నారు

# మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు భారం

కల్లూరు, జులై 17, ప్రభాతవార్త



కల్లూరు మండలం పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం తరఫున మధ్యాహ్న భోజనాన్ని ఏజెన్సీ కార్మికులు విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని పాఠశాలల్లో కష్టమైనా నష్టమైనా అందిస్తున్నారు. మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు 58 పాఠశాలలు ఉండగా 95 ఏజెన్సీల కార్మికులు వంటను తయారుచేసి రోజువారీగా కష్టమైన నష్టమైన అప్పైన సప్పైన భోజనాన్ని తయారుచేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న పేద విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాలుగా అందిస్తూ ఉన్నారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు 3,000 మంది విద్యను అభ్యసిస్తున్నారు .దీనిలో భాగంగా ఒక్కో విద్యార్థికి 16 రూపాయలు లోపు మాత్రమే అందిస్తున్నారు గత కొన్ని సంవత్సరాలుగా నిత్యవసరాలు పెరిగిన కూడా పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం మెనూ ఛార్జీలు పెంచనందున తీవ్రంగా నష్టపోతున్నట్లు ఏజెన్సీ కార్మికుల పేర్కొంటున్నారు ప్రస్తుతం కోడిగుడ్డు ధర ఎనిమిది రూపాయలు ఉండగా ప్రభుత్వం అందించేది ఆరు రూపాయలు మాత్రమే అదేవిధంగా నేటి ధరలను పట్టి కందిపప్పు ఉప్పు నూనె కారం కూరగాయలు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి .ఈ సమయంలో ప్రస్తుతం ఉన్న ధరలు ప్రకారం ఒక్కో విద్యార్థికి 25 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తే గిట్టుబాటు అవుతుందని గత కొన్ని సంవత్సరాలుగా ఆందోళనలో చేసిన కూడా ప్రభుత్వం పట్టించుకోకుండా కార్మికులను ఇబ్బందులు పెడుతుందని వారు వాపోతున్నారు .కనీసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా 10000 వేతనం ఇస్తానని ప్రకటించి రెండు సంవత్సరాలు దాటిన కూడా ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా గ్యాస్ ప్రభుత్వం సరఫరా చేస్తానని నేటికీ సరఫరా లేకపోవడంతో కట్టెలు పొయ్యిలు వద్ద పొగతో ఇబ్బందులు పడుతున్నారు .ఈ ఇబ్బందులు తట్టుకోలేక కొంతమంది ఏజెన్సీ కార్మికులు చేతులెత్తేసి ఇంటి బాట పట్టారు . నిత్యవసరాలు భారం కోడిగుడ్డు ఇంకా కట్టెలు అదనపు భారం మధ్యాహ్న భోజనంలో అప్పుల మంటతో మధ్యాహ్న భోజనాన్ని వడ్డిస్తూ ఇబ్బందులు పాలవుతున్నట్లు వంట కార్మికులు వివరిస్తున్నారు. మెనూ చార్జీలు నిత్యవసరాలను గౌరవ వేతనాలను పెంచాలని ఏజెన్సీ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## అడవి మల్లెల గ్రామపంచాయతీని సందర్శించిన ట్రైనీ డిపిఓ



పెనుబల్లి, జులై 17,ప్రభాతవార్త మండల పరిధిలోని అడవిమల్లెల గ్రామపంచాయతీ కార్యాలయాన్ని శిక్షణలోనున్న జిల్లా పంచాయతీ అధికారి రవిరాజ్ కుమార్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ రికార్డులను ఆయన పరిశీలించారు. గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుధ్య పనుల గురించి, అభివృద్ధి పనుల గురించి గ్రామపంచాయతీ సర్పంచ్ మండదపు లీలావతి, కార్యదర్శి మహేష్ ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ రికార్డుల నిర్వహణ మీద అనేక సూచనలు, సలహాలు చేశారు. అనంతరం గ్రామపంచాయతీ లోని అడివిమల్లెల విలేజ్ పార్క్ ను, పల్లె ప్రకృతి వనాన్ని, అవెన్యూ ప్లాంటేషన్ ను ఆయన సందర్శించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విలేజ్ పార్క్, పల్లె ప్రకృతి వనం నిర్మాణం నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేసి పాలకవర్గాన్ని, గ్రామపంచాయతీ కార్యదర్శిని, సిబ్బందిని అభినందించారు. రవి రాజ్ కుమార్ వెంట మండల పంచాయతీ అధికారి వీరాస్వామి తదితరులు ఉన్నారు.

## వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ డైరెక్టర్



వేంసూర్,జులై 17,ప్రభాతవార్త.ఖమ్మం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ జి.జ్యోతి శుక్రవారం రోజు వేంసూరు ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతిగృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వసతిగృహంలోని విద్యార్థుల హాజరు,వసతి సౌకర్యాలు,భోజన నాణ్యత,వంటశాల పరిశుభ్రత,తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు,విద్యుత్ సదుపాయాలు,భద్రతా ఏర్పాట్లు,స్టాక్ రిజిస్టర్లు,మెస్ రికార్డులు,సంక్షేమ కార్యక్రమాల అమలును క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, భోజన నాణ్యత,విద్యాభ్యాసానికి అనుకూల వాతావరణం, అవసరాలు తదితర అంశాలపై ఆరా తీశారు.విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ,వసతి గృహంలో ఎల్లప్పుడూ పరిశుభ్రమైన వాతావరణాన్ని కొనసాగించాలని,నాణ్యమైన,పోషకాహారాన్ని అందించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ తనిఖీలో సత్తుపల్లి అసిస్టెంట్ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.వీరయ్య,కల్లూరు అసిస్టెంట్ బీసీ అభివృద్ధి అధికారి గ్రేసమ్మ,వేంసూరు వసతిగృహ సంక్షేమ అధికారి డా.తిమ్మిడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయండి

జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య



సత్తుపల్లి జులై 17 ప్రభాతవార్త వర్షాభావ పరిస్థితులు అనుకూలంగా లేని కారణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపాలని ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య రైతులను కోరారు.సత్తుపల్లి మండలంలో ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఎల్ నినో ప్రభావం వల్ల సంభవించే వర్షాల హెచ్చుతగ్గుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య సూచించారు. మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావుతో సత్తుపల్లిలో శుక్రవారం కలిసి పంటల పరిస్థితిని పరిశీలించిన అనంతరం కిష్టారం సొసైటీ నందు జరిగిన ప్రత్యామ్నాయ పంటల సాగు పంట, కుంటల నిర్మాణం కార్యకమానికి ముఖ్య అతిథిగా హాజరైఆయన ఈ సూచనలు చేశారు.ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షాలు ఆలస్యంగాపడటం, మధ్యలో దీర్ఘకాలిక వర్ష విరామాలు, అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఈ పరిస్థితులు వరి, పత్తి, మొక్కజొన్న, కంది, పెసర, మినుము తదితర ఖరీఫ్ పంటల పెరుగుదలపై ప్రభావం చూపే అవకాశం ఉందనిపుల్లయ్యవివరించారు.వర్షాభావ పరిస్థితుల వలన వరి పంట ను తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు అయిన పెసర, మినుము, జొన్న, సజ్జ, రాగులు, నువ్వులు ఉలవ పంట లు సాగు చేయాలని అధిక నీటి వినియోగించే పంటలు నీ తగ్గించాలని ముఖ్యంగా చెరువులు కింద బోర్ బావుల కింద వరి పంట సాగు చేయొద్దని దీనివలన భూగర్భజలాలు అడుగంటి తాగు నీరు కూడా అందక ఇబ్బంది పడే ప్రమాదం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరుకుల్ల రాజేశ్వరి అప్పారావు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ సిహెచ్ లక్ష్మీనారాయణ, సహాయ వ్యవసాయ సంచాలకులు వి శ్రీనివాస రెడ్డి , మండల వ్యవసాయ అధికారి డీఎంకే శ్రీనివాసరావు, సొసైటీ సీఈఓ జగన్ మోహన్ రెడ్డి,ఏ ఈ ఓ డి నరేష్, గ్రామ ప్రముఖులు నరుకుల్లా అప్పారావు, కొలవనేని ధనుంజయ్, గ్రామస్తులు రైతులు హాజరైన వారిలో ఉన్నారు.

# కాకరవాయి గ్రామంలో భూ సర్వే నిష్పక్షపాతంగా చేయండి

**కాకరవాయి గ్రామంలో జరుగుతున్న భూ సర్వేను శుక్రవారం స్వయంగా సందర్శించిన ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్.**

*ప్రభాత వార్త న్యూస్ 17 జూలై తిరుమలాయపాలెం*

.తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం కాకరవాయి గ్రామంలో భూ సమస్యలు ఉండడంతో భూభారతి ద్వారా మండలంలోని కాకరవాయి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకొని భూ సర్వే కాకరవాయి గ్రామ



రెవెన్యూ కింద సుమారు 3000 ఎకరాలు సర్వే చేయడం జరిగింది. దానిలో భాగంగా కొంతమంది రైతుల యొక్క భూములు సర్వే ప్రకారంగా మా భూమి సరిగా సర్వే చేయలేదని కారణం చూపిస్తూ మా భూములను మరొకమారు సర్వే చేయించండి అని కలెక్టర్ ని కోరగా ఇంతకుముందు సర్వే కాకుండా మరో మారు ప్రస్తుతం ఎవరైతే కంప్లైంట్ చేశారో వారి భూములను రీ సర్వే చేయించుటకు శుక్రవారం కలెక్టర్ కాకరవాయి గ్రామానికి వచ్చి నిష్పక్షపాతంగా రైతుల యొక్క భూములను రి సర్వే చేయాలని సంబంధిత అధికారులకు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు మీ భూమి మీదికి వచ్చి గ్రామంలోని రైతుల భూమిని సర్వే చేస్తున్నప్పుడు చుట్టుపక్కల రైతులు సహకరించి విష్పక్షపాతంగా సర్వే చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాస్,, తిరుమలాయపాలెం మండలం తాసిల్దార్ లూథర్ విల్సన్, డిప్యూటీ తాసిల్దార్ సుధీర్, జి పి ఓ లు సర్వేయర్లు ఆ గ్రామ రైతులు , గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్ , కట్కూరు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

*నేలకొండపల్లి జూలై 17 ప్రభాతవార్త:*

కోనాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని నందిగామ బ్రాంచి కెనాల్ పై నూతనంగా నిర్మించనున్న బ్రిడ్జి పనులకు ఈనెల 18వ తేదీన రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



శంకుస్థాపన చేయనున్న దృష్ట్యా శుక్రవారం బ్రిడ్జి వద్ద జరుగుతున్న పనులను కోనాయిగూడెం గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పాకనాటి కన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి రాజేష్ లు పరిశీలించారు. ఆరెగూడెం,కోనాయిగూడెం గ్రామాల మధ్య వారధిగా ఉన్న వంతెన కు శంఖుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. ఆరెగూడెం, కోనాయిగూడెం. ఆచార్లగూడెం ప్రజలు మంత్రి కి రుణపడి ఉంటారని వారు పేర్కొన్నారు. మంత్రి పర్యటన ను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి వీరమ్మ, చెరుకుపల్లి వెంకటమ్మ, మేకల వెంకటేశ్వర్లు, కుమ్మరి నాగమణి, ఆనం వెంకటరెడ్డి, వడ్లమూడి నరసయ్య, మేకల ఆర్జున్, బోయిన కొండలు, తోట సురేష్, మందడి నాగశ్రీను, వుల్లోజి ప్రభుదాసు, కర్ల ఆశోక్, కొత్తపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# కిష్టాపురం చెరువులో కబ్జాల పర్వం..!!

**అడ్డుకున్న నీటిపారుదల శాఖ సిబ్బంది**

**గుంటగా మారిన గణేశుని కుంట..**

**లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు సమాచారం**

*కూసుమంచి, జూలై 17 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలం కిష్టాపురం చెరువు (గణేశుని కుంట) రోజురోజుకు కుచించుకుని పోతుంది. చెరువు శివారులోని రైతులంతా తమకు అనుకూలమైన వరకు కబ్జాచేసి ఏంచక్కా మడులు కట్టి సాగుచేసుకుంటున్నారు.





ఇదంతా పాత వ్యవహారమే అయినా..గత రెండు, మూడు రోజులుగా గుట్టుచప్పుడు కాకుండా నరసింహులగూడెం గ్రామానికి చెందిన ఓ రైతు రాత్రి పూట యంత్రాల సహాయంతో చెరువులో సుమారు రెండు ఎకరాల విస్తీర్ణం మడులు కట్టి, గట్లుపోయడంతో అధికారులు, కిష్టాపురం గ్రామస్తులు సైతం విస్తుపోతున్నారు. కిష్టాపురం రైతులు గతంలో చెరువు శిఖంలో సాగు అనుకూలముగా మడులు కట్టి సేద్యం చేస్తున్నామాట వాస్తవం. ఇప్పుడు ఆ గ్రామరైతులకే తెలియకుండా పొరుగు గ్రామానికి చెందిన రైతు గుట్టుచప్పుడు కాకుండా చెరువును కబ్జా చేసేందుకు సాహసం చేయడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. శుక్రవారం నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల సూచనమేరకు లస్కర్లు వెంకన్న, సైదా కబ్జాకు గురైన చెరువు ప్రాంతంలో పర్యటించి, ఉన్నతాధికారులకు వాస్తవ పరిస్థితి వివరించినట్లు తెలిపారు. సదరు రైతుపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. చట్టపరంగా గ్రామచెరువు వాస్తవ స్థితిని మార్చి, తన ఇష్టానుసారం వ్యవహరించిన వారిపై తగుచర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

# కౌన్సిలర్‌కు అండగా దయాకర్ రెడ్డి

**మంత్రి పొంగులేటి సూచనతో నివాసానికి వెళ్లి పరామర్శ**

**ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని ధైర్యం చెప్పిన క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి దయాకర్ రెడ్డి**

**ప్రభాతవార్త, ఖమ్మం రూరల్:** ప్రజాప్రతినిధుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ఆయన క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ ఏనుగు స్వరూపను ఆమె నివాసంలో పరామర్శించారు. గత 12 రోజులుగా తీవ్ర మోకాలి నొప్పితో బాధపడుతూ చికిత్స పొందుతున్న కౌన్సిలర్ స్వరూప ఆరోగ్య పరిస్థితిని దయాకర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సూచించిన చికిత్సను పూర్తిగా పాటించాలని సూచిస్తూ, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని హితవు పలికారు. త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవలో మళ్లీ చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తరఫున ఆమెకు ధైర్యం చెప్పిన దయాకర్ రెడ్డి, అవసరమైతే మెరుగైన వైద్యసేవలు అందేలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధుల ఆరోగ్యం కూడా ప్రజాసేవలో కీలకమని పేర్కొంటూ, ఎలాంటి అవసరం వచ్చినా మంత్రి కార్యాలయం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఏనుగు స్వరూప మాట్లాడుతూ, తన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ప్రత్యేకంగా నివాసానికి వచ్చి పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నాయకత్వం నుంచి లభిస్తున్న ఈ ఆత్మీయత మరింత ధైర్యాన్ని ఇచ్చిందని ఆమె పేర్కొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా ఈ సందర్భంగా కౌన్సిలర్ త్వరగా కోలుకుని తిరిగి ప్రజాసేవలో నిమగ్నం కావాలని ఆకాంక్షించారు. మంత్రి పొంగులేటి బృందం ప్రజలతో పాటు పార్టీ ప్రజాప్రతినిధుల సంక్షేమంపైనా నిరంతరం దృష్టి సారిస్తోందని వారు పేర్కొన్నారు.



# గ్రామ పంచాయతీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి

**టియుసిఐ తెలంగా ప్రగతిశీల గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ డిమాండ్**

*నేలకొండపల్లి, జూలై 17 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని టియుసిఐ తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టియుసిఐ తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు శుక్రవారం నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి సంపత్ కు వినతి పత్రం అందజేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల పై పని భారం తగ్గించాలని, ఆదివారం పండగ జాతీయ, అంతర్జాతీయ సెలవులుగా వర్తింప చేయాలని, మల్టి పర్పస్ విధానం రద్దు చేయాలని తదితర డిమాండ్స్ ను వారు ఆవినతి పత్రంలో పేర్కొన్నారు. అనంతరం, గ్రామ పంచాయితీ కార్మికులను ఉద్దేశించి తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న కార్మికులందరిని పర్మినెంట్ చేస్తానని కార్మికుల ఓట్లు తో గద్దెనెక్కి ప్రభుత్వం ఏర్పడి రెండు ఏళ్ళు దాటినా గ్రామ పంచాయతీ కార్మికులకు ఎటువంటి ఉద్యోగ భద్రత కల్పించపోగా పనిభారం పెంచి కనీస వేతనచట్టం అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన చెప్పారు. గ్రామ పంచాయతీ లలో కొనసాగుతున్న మల్టి పర్పస్ విధానంను వెంటనే రద్దు చేసి, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయుకులు పగిడికత్తుల శ్రీను, చిర్రా ప్రవీణ్, జానమ్మ, అమరావతి, సాలమ్మ, సూరమ్మ, విజయ, ఉదయమ్మ, మార్తమ్మ, లక్షయ్య, బాలయ్య, అక్కలక్షి మ్మ తదితరులు పాల్గొన్నారు.



# వేలంలో రూ.2.5 లక్షలకు మూటాపురం చేపల చెరువును దక్కించుకున్న వాసు

*నేలకొండపల్లి, జూలై 17 ప్రభాతవార్త:*



మూటాపురం గ్రామం లోని చెరువు చేపల వేలం పాట శుక్రవారం వాటాదారుల సమక్షంలో నిర్వహించారు. 2027 మృగశిర కార్తె వరకు చేపలు వేలం పాటదారుకు హక్కు కల్పించే విధంగా వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో అదే గ్రామానికి చెందిన బెల్లం వాసు రూ.2.5 లక్షల కు వేలం పాటలో చెరువు లోని చేపలను దక్కించుకున్నారు. మొదట విడతగా రూ.62,500 నగదు ను వాటాదారులకు చెల్లించారు. మిగతా సొమ్మును చేపల వేటకు ముందే చెల్లించే విధంగా ఒప్పందం చేసుకున్నారు. రూ.40 వేల విలువైన చేప పిల్లలు ఉచితంగా వచ్చినందున్న ఆ నగదును స్థానిక రామాలయం అభివృద్ధి కోరకు కమిటికి అందించారు. అందుకు కృషి చేసిన భాగం హనుమంతరావును కమిటి వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేలం పాటలో మూటాపురం గ్రాసర్పంచ్ రామారావు, కమిటి ప్రతినిధులు శేఖరరావు, బెల్లం పుల్లయ్య, బీ.రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు. వేలం పాటలో చెరువు చేపలను దక్కించుకున్న బెల్లం వాసును పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకుడు రావెళ్ల కృష్ణారావు అభినందించారు.

# ప్రకృతి సంపద మట్టిపై...కృష్ణ మాఫియా పంజా..!

**అక్రమ తవ్వకాలతో లక్షల వ్యాపారం..**
**అధికారుల మౌనం ఎందుకు..?**
**అనుమతులు లేని భూముల్లో యథేచ్ఛగా మట్టి తవ్వకాలు**
**పగలు-రాత్రి తేడా లేకుండా టిప్పర్లు, ట్రాక్టర్లతో మట్టి రవాణా**
**అక్రమాలను ప్రశ్నించిన గ్రామస్తులకు బెదిరింపులు**
**ఫిర్యాదులు చేసినా చర్యలు శూన్యం..**
**కలెక్టర్ స్పందించాలని కోరుతున్న ప్రజలు**




**ఇల్లందు, జూలై 17, ప్రభాతవార్త**

ఇల్లందు-కారేపల్లి మండలాల సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. అనుమతులు లేని భూముల్లో భారీ యంత్రాలతో మట్టిని తవ్వి టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా ఇల్లందు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలకు తరలిస్తూ కొందరు లక్షల రూపాయలు ఆర్జిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రకృతి సంపదను విచక్షణారహితంగా కొల్లగొడుతున్నా సంబంధిత శాఖలు పట్టించుకోకపోవడం వల్లే అక్రమ దందా రోజురోజుకూ విస్తరిస్తోందని గ్రామస్తులు మండిపడుతున్నారు.

**మూడునెలలుగా ఆగని అక్రమ మట్టి రవాణా**

గత మూడు నెలలుగా ఎలాంటి అనుమతులు లేకుండానే రాత్రింబవళ్లు మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. టిప్పర్కు రూ.3,500, ట్రాక్టర్కు రూ.800 చొప్పున వసూలు చేస్తూ భారీ స్థాయిలో మట్టిని విక్రయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. బడి, గుడి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మట్టి అవసరమనే పేరుతో అక్రమ రవాణా కొనసాగుతోందని, అయితే వాస్తవానికి ఇది భారీ వ్యాపారంగా మారిందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

**మైనింగ్-రెవెన్యూ శాఖల మధ్య బాధ్యతా రాహిత్యం...**

అక్రమ తవ్వకాలపై మైనింగ్, రెవెన్యూ శాఖలకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "అది మా పరిధి కాదు" అంటూ ఒక శాఖపై మరో శాఖ బాధ్యత నెట్టివేస్తోందని, కానీ చర్యలు తీసుకోవడంలో మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయని విమర్శిస్తున్నారు. అధికారుల అలసత్వం వల్లే మట్టి దందా మరింత విస్తరిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**పోలీసుల హెచ్చరికలు బేఖాతరు**

గతంలో స్థానికుల ఫిర్యాదుల మేరకు పోలీసులు కొన్ని ట్రాక్టర్లను సీజ్ చేసి హెచ్చరించినప్పటికీ అక్రమ రవాణా కొద్దిరోజులకే మళ్లీ ప్రారంభమైందని గ్రామస్తులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో భారీ సంఖ్యలో టిప్పర్లు, ట్రాక్టర్లు రహదారులపై తిరుగుతూ మట్టిని తరలిస్తున్నాయని, చట్టాన్ని సవాల్ చేస్తున్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. దుమ్ముతో ఉక్కిరిబిక్కిరి.. ప్రమాదాల బారిన ప్రజలుమట్టి రవాణా కారణంగా గ్రామ రహదారులపై దుమ్ము ధూళి విపరీతంగా ఎగసిపడుతూ ఇళ్లలోకి చేరుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. వేగంగా వెళ్తున్న టిప్పర్లు, ట్రాక్టర్ల వల్ల ఇప్పటికే పలు ప్రమాదాలు జరిగినా సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రశ్నిస్తే బెదిరింపులే సమాధానం**

అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న గ్రామస్తులను మట్టి దందా నిర్వాహకులు బెదిరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. "అడ్డొస్తే అంతు చూస్తాం" అంటూ హెచ్చరిస్తున్నప్పటికీ తాము వెనక్కి తగ్గేది లేదని, గ్రామ భవిష్యత్తు కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేస్తున్నారు.

**ఎమ్మెల్యేకు ఫిర్యాదు.. కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్**

ఈ వ్యవహారాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లామని, అక్రమ మట్టి తవ్వకాలపై వెంటనే చర్యలు తీసుకునేలా చూడాలని కోరామని గ్రామస్తులు తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వయంగా జోక్యం చేసుకుని మైనింగ్, రెవెన్యూ, పోలీసు, అటవీ శాఖలతో సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమ తవ్వకాలను పూర్తిగా అరికట్టాలని డిమాండ్ చేశారు.

**ప్రభుత్వ ఆదాయానికి గండి.. ప్రకృతి సంపదకు ముప్పు**

అక్రమ మట్టి తవ్వకాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం వాటిల్లడమే కాకుండా ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ రవాణాకు ఉపయోగిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తూ, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి మట్టి మాఫియాకు అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



## గ్రంథాలయంలో ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన

**పాల్గొన్న ఎంపీ లు రేణుక చౌదరి, రఘురాంరెడ్డి**

**కొత్తగూడెం టౌన్, జూలై 17 ప్రభాతవార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రాంగణంలో నిర్మించనున్న ప్రహరీ గోడకు రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రంథాలయాలు విజ్ఞాన వికాసానికి కేంద్రబిందువులని, విద్యార్థులు, యువత, పాఠకులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంలో గ్రంథాలయాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. గ్రంథాలయాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రఘురాం రెడ్డి, కొత్తూరు శ్రీనివాసరావు, మండే హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కే. కరుణ కుమారి, మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## గొత్తి కోయ గ్రామాన్ని సందర్శించిన తహసిల్దార్

**ఆళ్లపల్లి జూలై 17 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో భూసరాయి గ్రామాన్ని తహసిల్దార్ ఉమారాణి గురువారం సందర్శించారు. అక్కడ నివసించే గొత్తి కోయ వాసుల వారి జీవనశైలి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వారికి ప్రభుత్వం అందించే పథకాలు సంబంధించినటువంటి ఏవి లబ్ది పొందడం లేదని అన్నారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ఈ గ్రామం చుట్టూ దట్టమైన అరణ్యం అరణ్యంలో మీ జీవన శైలి విధానం చాలా ఇబ్బందికరంగానే ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరికి క్యాస్ట్ ఇన్కమ్ ఆధార్ కార్డ్ రెవెన్యూపరమైన సర్టిఫికెట్లను ప్రతి ఒక్కరికి అందజేస్తామని. ఎలాంటి పత్రాలు లేనటువంటి వాళ్ళకి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఇవ్వడం జరుగుతుందని చిన్నపిల్లలకు బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్పంచ్ ఉమా, ఉప సర్పంచ్ రాజేష్, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలకు విరామం

**వేడుకలకు వేదికగా మారిన మధిర ఏరియా ఆసుపత్రి**
**నర్సింగ్ సూపర్డెంట్కూతురు సీమంతాన్ని ఆస్పత్రిలో నిర్వహించిన సిబ్బంది**
**ఆటపాటలతో ఆనందాల నడుమ వేడుక**
**మృగ్యంగా మారిన వైద్య సేవలు**
**డిప్యూటీ సీఎం దృష్టికి ఏరియా ఆసుపత్రి వ్యవహారం**
**ఆలస్యంగా వెలుగు చూసిన సంఘటన**

**మధిర జూలై 17 ప్రభాతవార్త**

రోగులకు వైద్య సేవలు అందించేందుకు గాను ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఏరియా ఆసుపత్రి సిబ్బంది వేడుకలకు వేదికగా మారింది. ఆలస్యంగా వెలుగు చూసిన సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఆస్పత్రిలో నర్సింగ్ సూపర్ ఇంటెడెంట్గా పనిచేస్తున్న రాజరాజేశ్వరి కూతురుకు సంబంధించి గురువారం నాడు సీమంతాన్ని పురస్కరించుకొని మధిరలోని సాయిబాబా ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు ఆసుపత్రి లోని సూపరింటెండెంట్ గదిలో సీమంతపు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రికి చెందిన నర్సింగ్ స్టాఫ్ పూర్తిగా పాల్గొని



దంపతులను శాస్త్రోక్తంగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గానా బజానా కార్యక్రమాన్ని చేపట్టి తమలోని నటన కౌశల్యాలను కొంతమంది సిబ్బంది ప్రదర్శించడం చర్చనీయాంశంగా మారింది. ఆస్పత్రి ఆవరణ ప్రశాంతతకు అలాగే రోగులకు వైద్య సేవలను అందించేందుకు మాత్రమే వినియోగించాల్సి ఉంది.

**ఆమె స్ట్రిక్ట్ అందుకే ప్రసన్నం కోసం వేడుక**

విధి నిర్వహణ బాధ్యతలో సూపరెండెంట్ గా ఉన్న రాజరాజేశ్వరి స్ట్రిక్ట్గా వ్యవహరిస్తారని సిబ్బందిలో నెలకొన్న వాదన. ఆమెను ప్రసన్నం చేసుకునేందుకు కొంతమంది సిబ్బంది అప్పటికప్పుడు ఈ వేడుకను నిర్వహించాలనుకుని ఏర్పాట్లు కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లు తెలిసింది. సెంటిమెంటును ప్రభావితం చేసే ఈ అంశంలో ఊహించని విధంగా కార్యక్రమం నిర్వహించడం తో నర్సింగ్ సూపరెండెంట్ కూడా కాదనలేని పరిస్థితి నెలకొందని తెలిసింది.

**మృగ్యంగా మారిన వైద్య సేవలు**

ఆస్పత్రి లో జరిగిన వేడుక నేపథ్యంలో ఆస్పత్రిలో నెలకొన్న లోపాలు ఒకటొకటిగా వెలుగు చూస్తుండడం గమనార్హం. వంద పడకల ఏరియా ఆసుపత్రిగా నిర్మాణం పూర్తి చేసుకొని ఇటీవలనే డిప్యూటీ సీఎం చేతుల మీదుగా ప్రారంభించబడిన ఈ ఆస్పత్రిలో వైద్య సేవలు మృగ్యంగా మారాయి అన్న ఆక్షేపణలు తీవ్ర స్థాయిలో వెలువెత్తుతున్నాయి. సిబ్బంది వైద్యులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. కేవలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో మాత్రమే ఇక్కడ సేవలు అందుతున్నాయని ఏదైనా అత్యవసర కేసుకు వైద్యం చేయాలంటే వీలుకాని పరిస్థితి నెలకొన్నాయన్న ఆవేదన పేద బడుగు వర్గాల ప్రజల నుండి వినవస్తున్న విమర్శ. పేరుకి పెద్ద ఆసుపత్రి అన్న రీతిలో కొనసాగుతున్న వైద్య సేవలపై ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం ప్రత్యేకించి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టిసారించి పూర్తిస్థాయిలో ఆసుపత్రిలో సేవలు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ..

**డిప్యూటీ సీఎం దృష్టికి ఆసుపత్రి అంశం..**

మధిర ఏరియా ఆసుపత్రిలో నెలకొన్న వైద్య సేవల సమస్య పై ఇప్పటికే దృష్టి సారించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజకు మధిర అభివృద్ధి పనులు పర్యవేక్షణతో పాటు ఏరియా ఆసుపత్రి లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే బాధ్యతలను అప్పగించడం జరిగింది. ప్రస్తుతం ఆసుపత్రిలో జరిగిన వేడుక సమస్యపై స్థానిక ప్రజాప్రతినిధులు ఆయన దృష్టికి తీసుకువెళ్లడం జరిగినట్లు తెలిసింది. విచారణ చేస్తాను: (డాక్టర్ రవికుమార్ సూపరెంటెంట్)సీమంతం వేడుక నిర్వహణపై ఆసుపత్రి సూపరెంటెండ్ డాక్టర్ రవికుమార్ వివరణ ఇస్తూ విచారణ నిర్వహిస్తామని తెలిపారు.

# నేటి మంత్రి శ్రీనివాసరెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు పిలుపు**

*నేలకొండపల్లి, జూలై 17 ప్రభాతవార్త:*

ఈనెల 18వ తేదీన నేలకొండపల్లి మండలంలో పర్యటించనున్న రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కోరట్లగూడెం గ్రామంలో సీసీ రోడ్ల కు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంఖుస్థాపన చేస్తారని చెప్పారు. అనంతరం, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. కోనాయిగూడెం గ్రామం వద్ద నందిగామ బ్రాంచ్ కెనాల్ పై నూతనంగా నిర్మించనున్న బ్రిడ్జి పనులకు శంఖుస్థాపన చేస్తారని ఆయన పేర్కొన్నారు. సదాశివాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనంను మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రారంభిస్తారని చెప్పారు. అలాగే, అనాసాగారం, గువ్వలగూడెం గ్రామాలలో పలు కుటుంబాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# బడిబాట లక్ష్యం చేరుకోవాలి

**20 నుంచి ఉపాధ్యాయులకు శిక్షణ ఎంఈఓ బి.చలపతిరావు వెల్లడి**

*నేలకొండపల్లి, జూలై 17 ప్రభాతవార్త:*

బడి బాట లక్ష్యాలను, ప్రభుత్వం లక్ష ్యం ను చేరుకోవాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమావేశంను నిర్వహించారు. ఈ



సందర్భంగా ఎంఈఓ బి.చలపతిరావు మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంకు 3,090 మంది విద్యార్థుల సంఖ్య ఉండాలన్నారు. ఇప్పటి వరకు 2,892 మంది తో 94 శాతం చేరుకున్నట్లు తెలిపారు. అందరు సమన్వయంతో నూరు శాతం ప్రభుత్వం టార్గెట్ ను దాటాలని సూచించారు. 50 శాతం దాటని పాఠశాలల పై ప్రత్యేక దృష్టి సారించాలని, అందుకు కార్యచరణను రూపొందించినట్లు ఆయన తెలిపారు. వంద శాతం లక్ష ్యం చేరుకుని మండలం జిల్లాలోనే ఆదర్శంగా నిలవాలని ఆయన సూచించారు. ఈ నెల 20వ తేదీ నుంచి ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రెండు బృందాలకు మూడు రోజుల చొప్పున శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, జీ.నాగేశ్వరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ సి ఓ ను తొలగించాలి. తుడుందెబ్బ

*కొత్తగూడ జులై 17 ప్రభాతవార్త :*

తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ గురుకులాల మహబూబాబాద్జి జిల్లా కోఆర్డినేషన్ అధికారి ఆర్ సి ఓ జిల్లాలో ఉండబడిన గురుకులాల నుఏ మాత్రం పర్యవేక్షణ చేయకుండ కేవలం నామ మాత్రపు అధికారిగా కొనసాగుతున్నారని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల అధ్యక్షుడు ఈక విజయ్కుమార్ అన్నారు. ఏకలవ్య పాఠషాలకు వెళ్లిన అనేక సమస్యలు ఉన్నాయని విద్యార్థిని, విద్యార్థులకు అందవల్సిన మెనూ తో పాటు విద్యా, మౌలిక సదుపాయల పట్ల ఏమీ పట్టించుకోకుండా నిరక్ష ్యల్లి చేస్తున్నా.. ఆర్ సి ఓ ఉండి ఏమీ లాభమని, సదరు అయిన ఆర్ సి ఓ ని తక్షణమే, జిల్లా కలెక్టర్ తొలిగించి చిత్తశుద్ధితో పని చేసే అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శిడం రమేష్, వజ్జ జయందర్, తాటి ప్రశాంత్, ప్రవీణ్, శోభన్ లు పాల్గొన్నారు.

# గుట్కాతో ఆరోగ్యానికి ముప్పు

**క్యాన్సర్ ను ఆహ్వానించినట్లే..!**

**బానిసగా మారుతున్న యువత.**

**నిషేధించినా..అమ్మకాలు ఆగవు..**

*ఏన్కూరు, జూలై 17, ప్రభాతవార్త :*



గుట్కా తినడం ప్రాణాంతకమని తెలిసినా..క్యాన్సర్ ను పిలిచి మరీ..ఆహ్వానిస్తున్నట్లే..పరిస్థితులు మారాయి.నేటి యువత గుట్కాలకు బానిసలుగా మారుతున్నారు..నేడు ఎక్కడ చూసినా యువత నోటిలో గుట్కా..తంబాకు..ద ర్శనమిస్తున్నాయి.ప్రభుత్వం నిషేధం విధించినప్పటికీ యదేచ్ఛగా గుట్కా..తంబాకు అమ్మకాలు జోరుగా నడుస్తున్నాయి.గుట్కా..ఖైనీ..పాన్ మసాలా..జర్దా..తంబాకు ఇవన్నీ స్మోక్ లెస్ టొబాకోగా పరిగణిస్తారు.పొగరాదు..కానీ ప్రమాదం మాత్రం సిగరెట్ తో ఎక్కువగా ఉంటుంది.గుట్కాలో 28 రకాల క్యాన్సర్ కారకాలు ఉన్నాయి.నిత్యం నమి లితే నాలుక..బుగ్గ..చిగుళ్లు..గొంతు క్యాన్సర్ వస్తుంది.ప్రపంచంలో 90 నోటి క్యాన్సర్లు పొగాకు వల్లె వస్తాయి.నోరు తెలుసుకోలేని జబ్బు..బుగ్గ లోపల చర్మం గట్టిపడి ఒకవేలు కూడా పెట్టలేరు..తినడం..మాట్లాడడం కష్టం.ఇది క్యా న్సర్ కు మొదటి దశ సూచిక..పళ్లు పాడవడం..పళ్లు ఎర్రగా..నల్లగా మారిపోతాయి.చిగుళ్లు కుళ్ళిపోయి నోటి దు ర్వాసన వస్తుంది.పళ్లు ఊడిపోతాయి.లుకోప్లాకి యా నోటిలో తెల్లని మచ్చలు వస్తాయి.ఇవి క్యాన్సర్ గా మారే 20 శాతం ఉంటుంది.

**శరీరం మొత్తానికి జరిగే అనర్థాలు..**

**గుండె జబ్బులు :**

నికోటిన్ వల్ల బీపీ పెరుగుతుంది..గుండె వేగం పెరుగుతుంది.హార్ట్ ఎటాక్..పక్షవాతం రిస్క్ 2..3. రెట్లు ఎక్కువ.క్యాన్సర్లు: నోటి క్యాన్సర్ కాకుండా అన్నవాహిక..క్లోమం..కిడ్నీ..మూత్రాశయం..క్యాన్సర్లు కూడా వస్తాయి.గర్భిణీ స్త్రీలకు డేంజర్: బిడ్డ ఎదుగుదల లోపం..తక్కువ బరువుతో పుట్టడం..కడుపులోని చనిపోవడం జరు గుతుంది.జీర్ణవ్యవస్థ:అల్సర్..ఎసిడిటీ..ఆకలి మందగించడం..పోషకాహార లోపం..డయాబెటిస్: టైప్..2.షుగర్ వ చ్చే రిస్క్ 30..40 శాతం పెరుగుతుంది.ఎముకలు : ఎముకలు గుల్ల భారీ త్వరగా విరుగుతాయి.మానసిక సామా జిక అనర్థాలు: నికోటిన్ హెరాయిన్..కొకైన్ కంటే బలమైన వ్యసనం.మానేద్దాము అనుకున్న మాన లేరు.కుటుంబ సమస్యలు : నోటి దుర్వాసన వల్ల భార్య.. భర్త దూరం అవుతారు.పిల్లలు కూడా అలవా టు చేసుకునే ప్రమాదం. పని సామర్థం తగ్గుతుంది : ఏకాగ్రత ఉండదు..త్వరగా అలసిపోతారు.

**గుట్కాలో ఉండే విష పదార్థాలు..**

**నికోటిన్ :**

వ్యసనం కలిగించేది..సుపారి : క్యాన్సర్ కారకం..నోరు గట్టిపడేలా చేస్తుంది.సున్నం :నోటి లోపల పొరను కాల్చేస్తుంది.భారీ లోహాలు : సీసం..ఆర్సి నిక్..క్యాడ్మియం..ఇవి స్లోపాయిజన్.నైట్రో సమైన్స్ : అతి ప్రమాదకర క్యా న్సర్ కారకాలు.

**ఒక చేదు నిజం..**

భారత్ లో ప్రతి ఏటా 10 లక్షల మంది పొగాకు వల్ల



చనిపోతున్నారు.ప్రతి ఆరు సెకన్ల కు ఒకరు పొగాకు వల్ల చని పోతున్నారు.నోటి క్యాన్సర్ పేషెంట్లలో 80 శాతం మంది గుట్కా..ఖైని అలవాటు ఉన్నవారే.40 ఏళ్లలోపు వచ్చే గుండెపోటుకు ప్రధాన కారణం పొగాకు నమలడం.

**మానేస్తే లాభాలు..**

20 నిమిషాలలో బీపీ..గుండె వేగం..నార్మల్ అవుతుంది.24 గంటల్లో గుండెపోటు రిస్క్ తగ్గడం మొదలవుతుంది.. రెండు వారాలలో రుచి.. వా స న . . తె లి య ండ ం మొదలవుతుంది.నెలలో దగ్గు..ఆయాసం తగ్గుతాయి. ఏడాదిలో గుం డె జబ్బు రిస్క్ సగానికి తగ్గుతుంది.ఐదేళ్లలో నోటి క్యాన్సర్ రిస్క్ సగానికి తగ్గుతుంది.గుట్కా..తంబాకు యువత మానుకోవాలి.డాక్టర్ నంద్యాల బాలకృష్ణ..ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి.

**యువత గుట్కా..**

తంబాకు వంటి మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా ఉండాలి.గుట్కా..తంబాకు..సిగరెట్ వల్ల ఎన్నో అనర్థాలకు దారితీస్తుంది.ముఖ్యంగా గుట్కా..తినేవారికి గొంతు క్యాన్సర్..నోటి క్యాన్సర్ వస్తుంది.నేడు యు వత చాలావరకు గుట్కా తినడం వల్ల చిన్న వయస్సులోనే క్యాన్సర్ సోకుతుంది.దీంతో అనారోగ్యంతో చనిపోవడ ము జరుగుతుంది.ఇకనైనా యువత ఇలాంటి అలవాట్లను మానుకోవాలి.

# రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయండి

**నీటి కుంటలను నిర్మించండి ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ బి. సరిత,**

**ఖమ్మం ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు**

*కామేపల్లి, జూలై 17 ప్రభాత వార్త :*

వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, నీటి కుంటల నిర్మించుకోవాలని ఖమ్మం ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ బి.సరిత, ఖమ్మం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు, ఏవో బి. తారా దేవి కోరారు. శుక్రవారం కామేపల్లి మండల పరిధిలోని జగన్నాథ్ తండా, కొమ్మి నేపల్లి, కొత్త లింగాల,లాల్య తండా పంచాయతీలలో సర్పంచ్ ల ఆధ్వర్యంలో పంట నీటి కుంటలు, వర్షాభావ పరిస్థితుల వలన ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారు పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, వర్షాభావ పరిస్థితుల వలన రైతులు ఆరతడి పంటలు మినుము,పెసర, అలసందలు,నువ్వులు, ఆముదం,పొద్దు తిరుగుడు, వంటి పంటలు సాగు చేసుకోవాలని కోరారు. విత్తనాలభ్యత ను రైతులకు వివరించారు.పంట కుంటల పై అవగాహన కల్పిస్తూ లా భాలు,నిర్మాణం ప్రాధాన్యతను వివరించారు.ప్రభుత్వం రైతుల కోసం ఉచితంగా పంట కుంటల నిర్మాణానికి అవకాశం కల్పిస్తోందని,భూమిలో నీటిని నిల్వ చేసుకుని పంటలకు అవసరమైన సమయంలో సాగునీరు అందించుకోవడానికి ఈ పథకం ఎంతో ఉపయోగకరం అన్నారు.5 ఎకరాల లోపు వ్యవసాయ భూమి ఉన్న రైతులు,ఈజీఎస్ జాబ్ కార్డు కలిగి ఉంటే ఈ పథకానికి అర్హులని,పంట కుంట నిర్మాణానికి రూ.96,000 వరకు పూర్తిగా ప్రభుత్వ భరిస్తుందని తెలిపారు.పంట కుంటల వల్ల వర్షపు నీరు నిల్వ చేయవచ్చునని,పంటలకు అవసరమైన సమయంలో నీటిని అందించవచ్చు అని అన్నారు.చేపల పెంపకం కూడా చేపట్టవచ్చునని, అజోలా సాగు ద్వారా పశువులకు మేత అందించవచ్చు అని తద్వారా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని వివరించారు.అర్హులైన రైతులు వెంటనే గ్రామ వ్యవసాయ విస్తరణాధికారి లేదా ఫీల్డ్ అసిస్టెంట్ ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జగన్నాథ్ తండా సర్పంచ్ బానోత్ దీను,సెక్రెటరీ ఎల్. విజయ,రైతులు కే.రమేష్,కే.శేఖర్,బి. కిషన్,బి.వీరన్న,కే. రాంబాబు తదితర రైతులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ నిర్ధారణ చికిత్స రంగంలో సరికొత్త విప్లవం

**రోబోటిక్ శస్త్రచికిత్స, ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీతో క్యాన్సర్‌కు చెక్**

**రొమ్ము క్యాన్సర్లో ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీ**

**యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ సర్జికల్ ఆంకాలజీ**

**ఆంకాలజీ రోబోటిక్ సైన్సెస్ డాక్టర్ చిన బాబు**

**ఖమ్మం, జూలై 17 ప్రభాత వార్త:**

క్యాన్సర్ నిర్ధారణ చికిత్స రంగంలో సరికొత్త సాంకేతికతను అందుబాటులోకి తెచ్చిందని ,క్యాన్సర్‌ను నయం చేయడమే కాదు రోగి జీవితాన్ని మరింత మెరుగ్గా మార్చడం కూడా ఆనిక శస్త్రచికిత్సల లక్ష్యమని హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ సర్జికల్ ఆంకాలజీ ,ఆంకాలజీ రోబోటిక్ సైన్సెస్ డాక్టర్ చిన బాబు పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్యూమర్ బయాలజీపై మెరుగైఅవగాహన పెరగడంతో నేటి క్యాన్సర్ శస్త్రచికిత్సల లక్ష్యం కేవలం వ్యాధిని తొలగించడం మాత్రమే కాకుండా రోగికి మంచి జీవన నాణ్యతను అందిస్తూ పూర్తిగా నయం చేస్తుందన్నారు. అత్యంత ముఖ్యమైన సాంకేతిక ఆవిష్కరణలలో రోబోటిక్ శస్త్రచికిత్స, ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీ ఒకటి అని, ఈ ఆధునిక టెక్నాలజీలు అత్యంత ఖచ్చితత్వం, తక్కువ




టిష్యూడ్యామేజ్, తక్కువ రక్తనష్టం, వేగవంతమైన కోలుకునే అవకాశాలను అందిస్తున్నాయని అన్నారు. హైడెఫినిషన్ 3డి విజన్, ట్రెమర్ ఫ్రీ ఇన్స్ట్రుమెంట్స్, మనిషి చేతి కదలికలనుఅనుకరించే రైస్టెడ్ ఇన్స్ట్రుమెంట్స్ ద్వారా క్లిష్టమైన శస్త్రచికిత్సలను అత్యంత నైపుణ్యంతోనిర్వహించవచ్చునని తెలిపారు. సాధారణంగా చెప్పాలంటే పెద్ద కోతలు లేకుండా కేవలం 8 ఎంఎం చిన్న రంధ్రాల ద్వారా శస్త్రచికిత్స నిపుణుడు తన చేతులు శరీరం లోపల పనిచేస్తున్నట్లుగా ఆపరేషన్ చేయగలుగుతారని, దీని వలన రోగికి తక్కువ నొప్పి, చిన్న మచ్చలు , తక్కువ రక్తనష్టం కలుగుతుందని, ఇంకా స్మార్ట్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కలయికతోశస్త్రచికిత్సలు మరింత ఖచ్చితంగా, సురక్షితంగా మారుతున్నాయని అన్నారు. మహిళల క్యాన్సర్లలో రోబోటిక్ సర్జరీ ముఖ్యంగా గర్భాశయ, అండాశయ క్యాన్సర్లలో రోబోటిక్ శస్త్రచికిత్స గొప్ప ఫలితాలను ఇస్తోందని, రడీకల్ హైస్టెరెక్టమీ, లింఫ్ నోడ్ డిస్సెక్షన్ వంటి క్లిష్టమైన ఆపరేషన్లు సురక్షితంగా చేయవచ్చునని తెలిపారు. గతంలో 45 రోజుల ఆసుపత్రి ఉండాల్సి వచ్చేదని, ఇప్పుడు చాలామంది రోగులను 24 గంటల్లోనే డిశ్చార్జ్ చేయవచ్చునని తెలిపారు. రొమ్ము క్యాన్సర్లో ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీ రొమ్ము క్యాన్సర్ చికిత్సలో కూడా ఫ్లోరోసెన్స్ గైడెడ్ టెక్నాలజీ కొత్త దిశను చూపుతోందని, ప్రత్యేకమైన డై ఇంజెక్షన్ ఇచ్చిన తర్వాత, క్యాన్సర్ నుండి మొదట ప్రభావితమయ్యే సెంటినెల్ లింఫ్ నోడ్స్ ప్రత్యేక కెమెరా ద్వారా స్పష్టంగా కనిపిస్తాయని అన్నారు. ప్రోస్టేట్, బ్లాడర్, కిడ్నీ, అడ్రినల్ ట్యూమర్ల చికిత్సలో రోబోటిక్ టెక్నాలజీ పెద్దమార్పు తీసుకొచ్చిందని, ప్రోస్టేట్, బ్లాడర్ క్యాన్సర్లలో పెల్విక్ ప్రాంతం చాలా ఇరుగా ఉండటం వల్ల ఓపెన్ సర్జరీ క్లిష్టంగా ఉండేదని, ఇప్పుడు రోబోటిక్ సర్జరీ ద్వారా మెరుగైనేర్వ్ ప్రెజర్వేషన్ సాధ్యమై, ఉరినరీ కంటినయన్స్, సెక్సువల్ ఫంక్షన్ మెరుగ్గా కాపాడవచ్చునని తెలిపారు. కిడ్నీ క్యాన్సర్లలో రోబోటిక్ సర్జరీ వలన పార్టియల్ నీఫరెక్టమీ ఎక్కువగా చేయగలుగుతున్నామని, అంటే కేవలం ట్యూమర్ ఉన్న భాగాన్ని మాత్రమే తొలగించి , మిగిలిన ఆరోగ్యకరమైన కిడ్నీని కాపాడటం సాధ్యమవుతోందని, దీని వలన పూర్తి కిడ్నీ తొలగించాల్సిన అవసరం తగ్గి, క్యాన్సర్ నియంత్రణలో ఎలాంటి రాజీ లేకుండా మంచి ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. ఛాతి శస్త్రచికిత్సలలో కూడా ఇప్పుడు పెద్ద కోతలు వేసే రోజులు పోయాయి. గతంలోలాంగ్ సర్జరీస్ కోసం చెస్ట్ ఓపెన్ చేసి 710 రోజుల హాస్పిటల్ స్టే ఉండేది. ఇప్పుడు 8ఎంఎం చిన్న పోర్ట్స్ ద్వారానే సురక్షితంగా లాంగ్ సర్జరీస్ చేయవచ్చు. ఫ్లష్ టెక్నాలజీ క్యాన్సర్ను వెలుగులో చూపించే సాంకేతికత ఫ్లష్ ఫ్లూరెసెన్స్ ఇమగెంగ్ అనేది మరో అద్భుతమైన టెక్నాలజీ అన్ని డాక్టర్ చినబాబు తెలిపారు. . ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ మార్కెటింగ్ మేనేజర్ శ్రీకాంత్ దూడ, ఖమ్మం మార్కెటింగ్ మేనేజర్ బాలరాజు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ లో మొక్కలు నాటిన చిట్టి చేతులు

**నేడు చెట్టు నాటుదాం రేపటి కోసం పచ్చని భవిష్యత్తుని నిర్మిద్దాం అంటూ నినదించిన స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు.**

**ఆనంద ఉత్సవాలతో వన మహోత్సవ సంబురం**

**హాజరైన కార్పొరేషన్ హార్టికల్చర్ అధికారి రాధిక**

**ఖమ్మం విద్యా విభాగం జూలై 17, ప్రభాత వార్త :**





స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆవరణం శుక్రవారం చిట్టి చేతుల వన మహోత్సవ సంబరంలో మురిసిపోయింది. చిన్నారులు వనమహోత్సవ వేడుకను ఆనందోత్సవాలతో నిర్వహించారు. పాఠశాల చిన్నారులు పాఠశాల మైదానంలో, రహదారులకు ఇరువైపులా పలు రకాల మొక్కలను నాటారు. నీడనిచ్చే మొక్కలు, పండ్ల మొక్కలు, అందంగా పూలతో ఉండే మొక్కలు, తదితర వివిధ రకాల మొక్కలను నగరంలోని వేరువేరు ప్రాంతాలలో నాటారు. మొక్కలతో నగరంలో పాఠశాల విద్యార్థులు వనమహోత్సవ చైతన్య ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి ప్రారంభమైన విద్యార్థులు ర్యాలీ నగరంలోని ప్రధాన రహదారుల గుండా నిర్వహించి ప్రజలను వనమహోత్సవం గురించి చైతన్యపరిచారు. పాఠశాలలో మొక్కల ప్రయోజనాలను వివరిస్తూ ఇద్దరు విద్యార్థులు ప్రదర్శించిన లఘు నాటిక అందరిని ఆలోచింపజేసింది. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య వనమహోత్సవ ర్యాలీని ప్రారంభించగా ఖమ్మం కార్పొరేషన్ హార్టికల్చర్ అధికారిని రాధిక ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ హార్టికల్చర్ అధికారిని రాధిక మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సంకల్పంతో నిర్వహించాలని కోరారు. మొక్కలు పెంచడం ద్వారా మనకు దీర్ఘకాలంగా ప్రాణవాయువు లభిస్తుందని పేర్కొన్నారు. స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు వనమహోత్సవాన్ని వేడుకోగా నిర్వహించడం ద్వారా ఇతర పాఠశాలల విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం సామాజిక బాధ్యతతో నిర్వహిస్తున్నామని, ఈ ప్రాంతంలోని పెరిగిన చెట్లు తమ పాఠశాల విద్యార్థులు గతంలో నాటిన మొక్కల వల్లనే ప్రయోజనం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తమ ఇంటి ముందు తమ పుట్టినరోజున తప్పనిసరిగా మొక్కలు నాటి పెంచాలని కోరారు. అనంతరం విద్యార్థులందరికీ మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ ఫలితాలలో హార్వెస్ట్‌కు ఉన్నత శ్రేణి ఫలితాలు

**ఖమ్మం విద్యా విభాగం జూలై 17 ప్రభాత వార్త:**



నీట్ పరీక్ష ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి, మంచి ఫలితాలు సాధించినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్.పార్వతీరెడ్డి తెలిపారు. 202627 విద్యాసంవత్సరానికి గాను, వైద్య విద్యను అభ్యసించడానికి దేశవ్యాప్తంగా వివిధ మెడికల్ కళాశాలలో ప్రవేశాల కొరకు నిర్వహించిన నీట్ పరీక్షకు తమ కళాశాలనుండి 40 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరవగా ప్రకటించిన పరీక్షా ఫలితాలలో, తమ విద్యార్థులు 31మంది క్వాలిఫై మార్కులు సాధించి వైద్య కళాశాలలో విద్యను అభ్యసించడానికి అర్హత సాధించారన్నారు. తమ విద్యార్థిని పార్థవి బాణోత్ 604 మార్కులు సాధించి 61వ క్యాటగిరి ర్యాంకుతో కళాశాల అగ్రస్థానంలో నిలిచారన్నారు. పి.యామిని 484 మార్కులతో 55379 క్యాటగిరి ర్యాంకు, బాణోతు లక్షిత 473 మార్కులతో 1732 క్యాటగిరి ర్యాంకు, ఎం.రాహుల్ 445 మార్కులతో 3176 క్యాటగిరి ర్యాంకు, జర్పుల పూజిత 440 మార్కులతో 3507 క్యాటగిరి ర్యాంకు, కె. హర్షిత 416 మార్కులతో 112203 క్యాటగిరి ర్యాంకు, ఇ.ఉదయ్ కిరణ్ 413 మార్కులతో 114947 క్యాటగిరీ ర్యాంకు, ఎ. అన్విదా రెడ్డి 410 మార్కులతో 29175 క్యాటగిరీ ర్యాంకు, సిమ్రాన్ కౌనైన్ 402 మార్కులతో 31147 క్యాటగిరి ర్యాంకు, పి. భవిత 374 మార్కులతో 11108 క్యాటగిరీ ర్యాంకు సాధించడం హర్షణీయమన్నారు. 10మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఫ్రీ సీట్లు సాధించడం జరిగిందన్నారు. అదేవిధంగా అర్హత సాధించిన మిగతా విద్యార్థినీ, విద్యార్థులకు బి. క్యాటగిరిలో సీట్లు సాధించే అవకాశముందని వారు తెలిపారు. శుక్రవారం తమ కళాశాల ఆవరణలో హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్.పార్వతీరెడ్డి విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలషించారు.

# నీట్ ఫలితాలలో శ్రీచైతన్య కు ఓపెన్ కేటగిరి లో 19వ ర్యాంకు

**ఖమ్మం విద్యా విభాగం జూలై 17 ప్రభాత వార్త:**



జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక నీట్ 2026 పరీక్షా ఫలితాలలో శ్రీచైతన్య, ఖమ్మం విద్యార్థులు బి. సాయి శరణ్ (ఏ.పి.నే. 260410265143) 701/720 మార్కులతో ఆలిండియా 19వ (ఓపెన్ కేటగిరిలో) ర్యాంకును ఆన్.సాధ్య (ఏ.పి.నే 260410237539) 611/720 మార్కులతో 2662వ (ఓపెన్ కేటగిరిలో) ర్యాంకును సాధించి ప్రభంజనం సృష్టించారని శ్రీ చైతన్య కళాశాల నిర్వాహకులు తెలిపారు. దీనితో పాటుగా వివిధ కేటగిరిలలో ఆలిండియా 5, 19, 255, 2662, 3456, 3491, 3737, 3942, 4666, 5683, 5862, 6421, 7141, 7505, 7890, 8162, 8342, 9438, 9728, 10622 , 105, 100, 1000లోపు ఆలిండియా అత్యుత్తమ వరుస ర్యాంకులతో ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. అదే విధంగా ఆలిండియా 10లోపు 1 ర్యాంకు, 100లోపు 2 ర్యాంకులు, 1000లోపు 3 ర్యాంకులు, 5000లోపు 9 ర్యాంకులు, 10000 లోపు 19 ర్యాంకులు, 15000లోపు 42 ర్యాంకులు మరియు సూమరుగా 45 యమ్.బి.బి.యస్ సీట్లును టాఫ్ మెడికల్ కాలేజిలలో సాధించే అత్యుత్తమ ఫలితాల విశ్లేషణతో ఖమ్మం శ్రీ చైతన్య అగ్రస్థానంలో నిలిచింది. ఈ పోటీ పరీక్షలో ఆలిండియా స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు 25 మంది. వంటి అత్యుత్తమ మార్కులుతో తెలంగాణ ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేశారు. తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ మారుతున్న పరీక్షా విదానలకు అనుగుణంగా విద్యార్థుల ప్రతిభను వెలికితీసె తులనాత్మక విదా ్యప్రణాళికతో పాటు రాష్ట్రంలోనే బెస్ట్ అనదగ్గ లెక్చరర్లో విద్యాబోధనను అందిస్తూ, నిరంతరం విద్యార్థులకు అందుబాటులో ఉంచుతూ ఎప్పటికప్పుడు సమిక్షించడం వల్లనే తమ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులను సునాయాసంగా సాధించగలిగారని తెలిపారు. విద్యాసంస్థల డైరెక్టస్ శ్రీ విద్య మాట్లాడుతూ.. మారుతున్న విధానాలకు అనుగుణంగా విద్యా ప్రణాళికను తయారు చేసి దానికి తగిన అత్యుత్తమ స్థాయి బోధన సిబ్బందిని విద్యార్థులకు కల్పించడం వలన తమ విద్యార్థులకు జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మకమైన పోటీ పరీక్షలలో సునాయాసంగా ఆలిండియా అత్యుత్తమ ర్యాంకులను సాధించగలుగుతున్నారని అన్నారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టస్ డా. బి. సాయిగీతిక, ఎ.జి.యం.లు సి.హెచ్. బ్రహ్మం, జి. ప్రకాష్, జి. గోపాలక్రిష్ణ, ప్రిన్సిపాల్స్ డీన్స్, అధ్యాపక బృందం అభినందనలు తెలియజేసారు.

# పిల్లల ప్రాణాలకు విలువ లేదా..?

ప్రైవేట్ విద్యాసంస్థల బస్సుల్లో నిబంధనలకు తూట్లు..

భద్రతను గాలికొదిలేసిన యాజమాన్యాలు..!

మద్యం మత్తులో రెండు కళాశాల కేఎల్ఆర్, ఎస్ ఆర్ డి జి కళాశాల బస్సు డ్రైవర్లు పట్టివేత..

కేసులు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు...












**కొత్తగూడెం క్రైమ్, జూలై 17 ప్రభాతవార్త:** ఉదయం పిల్లలను ఇంటి వద్ద నుంచి కళాశాలలు, పాఠశాలలకు తీసుకెళ్లే బస్సుల్లో వారి భద్రత ఎంత మేర ఉందన్న ప్రశ్న ఇప్పుడు జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల పాల్వంచలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ప్రైవేట్ కళాశాలకు చెందిన బస్సు డ్రైవర్ మద్యం సేవించి విద్యార్థులతో ప్రయాణిస్తుండగా పట్టుబడిన ఘటనతో ప్రైవేట్ విద్యాసంస్థల బస్సుల నిర్వహణపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో వందలాది ప్రైవేట్ స్కూల్, కాలేజీ బస్సులు ప్రతిరోజూ వేలాది మంది విద్యార్థులను తరలిస్తున్నాయి. అయితే నిబంధనల ప్రకారం డ్రైవర్ల అర్హతలు, అనుభవం, వైద్య పరీక్షలు, వాహనాల ఫిట్‌నెస్, భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేస్తున్నారా అనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం కనిపించడం లేదు.

### పిల్లల ప్రాణాలకు విలువ లేదా..?

తాజా ఘటనలో డ్రైవర్ మద్యం సేవించి విధులు నిర్వహించడమే కాకుండా విద్యార్థుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. ఇలాంటి ఘటనలు బయటపడకపోతే ఇంకా ఎన్ని బస్సులు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయనే అనుమానాలు తల్లిదండ్రుల్లో వ్యక్తమవుతున్నాయి. పలు విద్యాసంస్థల్లో అనుభవం తక్కువ ఉన్న డ్రైవర్లను నియమించడం, డ్రైవర్ల ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయడం, బస్సుల ఫిట్‌నెస్‌పై సరైన పర్యవేక్షణ లేకపోవడం వంటి ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. లాభాల కోసం విద్యార్థుల భద్రతను పక్కన పెట్టే ధోరణిపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రతి విద్యాసంస్థ బస్సు భద్రతా ప్రమాణాలు పాటించాల్సిన బాధ్యత యాజమాన్యానిదే. డ్రైవర్ విధులకు హాజరయ్యే ముందు అతని సామర్థ్యం, ఆరోగ్య పరిస్థితి, మద్యం సేవించలేదని నిర్ధారించే వ్యవస్థ ఉండాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### భద్రతను గాలికొదిలేసిన యాజమాన్యాలు..!

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడేలా మద్యం మత్తులో వాహనాలు నడిపే డ్రైవర్లపై ఎలాంటి రాజీ ఉండదని, ఇలాంటి ప్రత్యేక తనిఖీలు జిల్లాలో నిరంతరం కొనసాగుతాయని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. అలాగే పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు తమ డ్రైవర్లపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ నిర్వహించి, విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని తల్లిదండ్రులు సూచించారు. ఈ ఘటనను దృష్టిలో ఉంచుకుని జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రైవేట్ స్కూల్, కాలేజీ బస్సులపై ఆర్టీఓ, ట్రాఫిక్ పోలీసులు, విద్యాశాఖ అధికారులు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే విద్యార్థుల భద్రతకు భరోసా కలుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### మద్యం మత్తులో రెండు కళాశాల బస్సుల డ్రైవర్లు పట్టివేత..

విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు చెందిన బస్సులపై ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ మెరుపు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి విధులు నిర్వహించేందుకు వచ్చిన ఇద్దరు బస్సు డ్రైవర్లు పట్టుబడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం... పాల్వంచలోని కేఎల్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల బస్సు డ్రైవర్ సనప భాస్కర్, అలాగే కొత్తగూడెంలోని ఎస్ఆర్‌డీజీ కళాశాల బస్సు డ్రైవర్ మేడి అజయ్ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో మద్యం సేవించినట్లు తేలింది. దీంతో ఇద్దరు డ్రైవర్లపై మోటార్ వెహికల్స్ చట్టం సెక్షన్ 185 కింద కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్ తెలిపారు.



**జిల్లా రవాణా అధికారి వెంకటరమణ వివరణ కోరగా..** ఈ విషయం ఇంకా తమ దృష్టికి రాలేదని, కచ్చితంగా పూర్తి విచారణ జరిపించి ఆయా పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మద్యం మత్తులో స్కూల్ కాలేజీ బస్సులను నడిపితే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు విద్యాసంస్థలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉన్నత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు.

# జిల్లా గ్రంథాలయ చైర్మన్ నోటా బూత్ పురాణం

అవాక్కైన, రేణుక, రఘురాం, జారే,...



**చంద్రుగొండ ప్రభాతవార్త** చంద్రుగొండ మండలంలో శుక్రవారం రాజ్య సభ సభ్యురాలు రేణుకా చౌదరి ఖమ్మం ఎంపీ రఘురాం రామ సహాయము అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినారు అందులోనే భాగంగానే చంద్రుగొండ మండల కేంద్రంలోని 35 లక్షల నిధులతో గ్రంథాలయం భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చి న ఫైర్ బ్రాండ్ రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి మరియు ఎంపీ రఘురాం ,ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు. శంకుస్థాపన చేసిన అనంతరం వేదికపై సాక్షాత్ ఢిల్లీ నాయకుల సమక్షంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయం చైర్మన్ మాట్లాడుతున్న క్రమంలో బూత్ పురాణం ఎత్తారు తనది ఈ మండలం కాదని కొత్తగూడెం మండలం. అయినా ఈ మండలం అని చెప్పు కుంటున్నాడు అంటూ మండలంలో కొంతమంది బేవర్స్ నా కొడుకులు విమర్శిస్తున్నంత మాత్రాన ఊరుకునేది లేదు అంటూ వేదికపై మాట్లాడడంతో వేదికపై ఉన్న ముగ్గురు నాయకులు ఒకరి మొఖం ఒకరు చూసుకుంటూ తలలు పట్టుకోవడం అనంతరం రేణుక చౌదరి మైక్ అందుకొని అందరి మైండ్ మార్చేలా మాటల్లో పెట్టి పుష్ప సినిమా డైలాగ్ తగ్గేదేలా అంటూ సినిమా సెట్టుకు పోసిచ్చిన కొందరు మాత్రం జిల్లా గ్రంథాలయం చైర్మన్ అయి ఉండి ఢిల్లీ నాయకుల ముందే అదేవిధంగా ప్రారంభోత్సవానికి వచ్చిన విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో చైర్మన్ నోటా బూతు పురాణం రావడంతో మొఖం చాటేసుకొని అక్కడి నుంచి విద్యార్థులు జారుకున్నారు ఇది ఇలా ఉండగా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో అధికార పార్టీ ప్రోటోకాల్ పాటించలేదు అంటూ వాట్సప్ గ్రూపులో పోస్టు హల్ చల్ చేస్తున్నాయి కనీసం మండల మరియు జిల్లా నాయకులు ను సైతం నిలబెట్టే మాట్లాడడం అధికార పార్టీ నాయకులకు కొందరు మింగుడు పడటం లేదంటూ సమాచారం పార్టీ కార్యక్రమం కాకపోయినా ప్రభుత్వ కార్యక్రమం కాబట్టి ప్రభుత్వం నియమించిన పదవులకు సైతం విలువ ఇవ్వలేదంటూ అక్కడే ఉన్న కొందరు అసంతృప్తి వ్యక్తం చేసినారు



# స్కూల్ బస్సులు, భారీ వాహనాలపై ప్రత్యేక తనిఖీలు

కేఎల్ఆర్ కాలేజ్,

ఎస్ఆర్డిజి స్కూల్ బస్సుల డ్రైవర్లపై కేసు నమోదు

కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్

**కొత్తగూడెం క్రైమ్, జూలై 17 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు, విద్యార్థుల భద్రత మరియు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా కొత్తగూడెం ట్రాఫిక్ పోలీసులు స్కూల్ బస్సులు, భారీ వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ బస్సులు, భారీ వాహనాలను తనిఖీ చేసి డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఫిట్‌నెస్, పర్మిట్, ఇన్సూరెన్స్ మరియు ఇతర సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కేఎల్ఆర్ కాలేజ్ పాల్వంచ బస్సు డ్రైవర్ ఎస్ భాస్కర్, ఎస్ఆర్డిజి జూనియర్ కాలేజ్ కొత్తగూడెం బస్ డ్రైవర్ అజయ్ కుమార్ మద్యం సేవించి వాహనం నడుపుతూ ఈ తనిఖీల్లో పట్టు పడడం జరిగింది. వారిపై సెక్షన్ 185 యమ్.వి యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి చట్టపరమైనచర్యలు తీసుకున్నారు. ఈ తనికెల్లో మొత్తం 185 కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపినట్లయితే మోటారు వాహనాల చట్టం సెక్షన్ 185 యమ్.వి యాక్ట్ ప్రకారం నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అలాగే డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, వాహనాలను అతివేగంగా నడపరాదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించరాదని, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, వాహనాలను నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు.



## ఎంపీ లను సన్మానించిన కొత్వాల

పాల్వంచ, జూలై 17 ప్రభాతవార్త:





కొత్తగూడెం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్స వానికి వచ్చిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి రాజ్యసభ సభ్యురాలు జి. రేణుకాచౌదరి లను డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. శుక్రవారం చుంచుపల్లి మండలం విద్యానగర్ పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పార్లమెంటు సభ్యులను కొత్వాల శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీ ల పర్యటనలో పాల్గొన్న కొత్వాల

పాల్వంచ, జూలై 17 ప్రభాతవార్త:



ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి లు శుక్రవారం కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని ప్రాంతాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. కొత్తగూడెం లక్ష్మీదేవి పల్లి మండలం పరిధిలోని అనిశెట్టి పల్లి గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. కొత్తగూడెం పట్టణంలోని జిల్లా గ్రంధాలయం కార్యాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణపు పనులను ప్రారంభించారు. కేంద్రంలో బి.జె.పి ప్రభుత్వ విధానాలపై విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చుంచుపల్లి మండలం విద్యానగర్ లోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సుజాతనగర్ లోని గ్రంధాలయ భవన ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో పార్లమెంటు సభ్యులతో పాటు డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మద్యం సేవించి బస్సులు నడిపితే కఠిన చర్యలు

**: ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్**

**ప్రైవేట్ యాజమాన్యాలు శ్రద్ధ వహించాలి..**



**కొత్తగూడెం క్రైమ్, జూలై 17:..ప్రభాతవార్త:** పట్టణంలోని అన్ని ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల బస్సు డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలు, కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ సూచనల మేరకు శుక్రవారం పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులను తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రఫీతో కలిసి వివరాలు వెల్లడించారు. "ప్రతి పాఠశాల యాజమాన్యం తమ బస్సు డ్రైవర్లకు ప్రతిరోజూ బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షలు నిర్వహించిన తర్వాతే బస్సులు అప్పగించాలి. మద్యం సేవించి బస్సు నడిపినట్లు తేలితే సంబంధిత డ్రైవర్‌తో పాటు యాజమాన్యంపై కూడా చర్యలు తీసుకుంటాం" అని ఎస్ఐ స్పష్టం చేశారు. శుక్రవారం నిర్వహించిన తనిఖీల్లో కేఎల్ఆర్ కళాశాల బస్సు డ్రైవర్, ఎస్ఆర్డీజీ స్కూల్ బస్సు డ్రైవర్ మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో వారిపై కేసులు నమోదు చేశామన్నారు. విద్యార్థులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు యాజమాన్యాలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశాయని తెలిపారు. "ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతమైతే డ్రైవర్లతో పాటు ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవు" అని ఎస్ఐ ప్రవీణ్ హెచ్చరించారు.

# గ్రంథాలయాలు విద్యార్థులకు ఆసుపత్రి లాంటివి

**ఎంపీ రేణుక చౌదరి**

**విద్యార్థులను తీర్చిదిద్దే అమూల్యమైన ప్రదేశం గ్రంథాలయం**

**ఎసఐఆర్ సర్వే పై కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి**

**చంద్రుగొండ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీలు ఎమ్మెల్యే**



చంద్రుగొండ ప్రభాతవార్త గ్రంథాలయాలు విద్యార్థులకు ఆసుపత్రి లాంటివని ఇక్కడ విద్యతో పాటు జ్ఞానాన్ని కూడా అందిపుచ్చుకోవచ్చని రాజ్యసభ సభ్యురాలు ఎంపీ గారపాటి రేణుక చౌదరి అన్నారు. శుక్రవారం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో కలిసి ఖమ్మం ఎంపీ రఘురాం సహాయం, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి చంద్రుగొండ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. ముందుగా తుంగారం గ్రామంలో ఎంపీ నిధులతో వేసిన సిసి రోడ్లను ఆమె ప్రారంభించారు. అక్కడి నుంచి చంద్రుగొండ మండల కేంద్రంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ను మరమ్మత్తులు చేయించి పునః ప్రారంభించారు. అనంతరం స్థలదాతలైన కాపుగంటి సత్తిబాబు కుటుంబ సభ్యులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం చంద్రుగొండ మండల కేంద్రంలో రూ 35 లక్షలతో ఐటీడీఏ నిధులతో నిర్మిస్తున్న గ్రంథాలయం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత అభివృద్ధి పదంలో దూసుకుపోతుందన్నారు. దానిని చూడలేక కొంత మంది బిఆర్ఎస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అలాంటి అసత్య ఆరోపణలను ఎవరు పట్టించుకోరని, ఈ సందర్భంగా పుష్ప డైలాగ్ ను తగ్గేదేలే అంటూ చేసి చూపించారు. ఎవరెన్ని అసత్య ప్రచారాలు చేసిన వాటిని ఎవరూ పట్టించుకోవద్దని సూచించారు. అలాగే తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎస్ఐఆర్ సర్వే పై కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ బిఎల్ఎలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఉన్న ఏ ఒక్క ఓటు పోకుండా ప్రతి ఒక్కరు ఇంటింటికి వెళ్లి ఎస్ ఐ ఆర్ సర్వే పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎస్ ఐ ఆర్ పేరుతో ఓట్లు తొలగింపు కార్యక్రమం చేపట్టిందని దీనిని ప్రతి ఒక్కరు సవాలుగా తీసుకొని ఏ ఒక్క ఓటు పోకుండా చూడాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఐటిడిఏ పివో రాహుల్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, చంద్రుగొండ గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, ఉపసర్పంచ్ అంతటి రామకృష్ణ, జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి మాలోత్ బోజ్యానాయక్ సారేపల్లి శేఖర్, చంద్రుగొండ గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్, దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, ఎస్కే ఇమ్రాన్, చిన్నంశెట్టి మహేష్, రాయల రమేష్, నన్నక సంపత్, అన్వర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన గ్రంథాలయ భవనం శంకుస్థాపన

**35 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రంథాలయ భవనం ..**

**ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాజ్యసభ మెంబర్ రేణుక చౌదరి చేతుల మీదుగా శంకుస్థాపన**

**టేకులపల్లి, ప్రభాతవార్త:** టేకులపల్లి మండల వ్యాప్తంగా పేద మధ్యతరగతి గిరిజన విద్యార్థినీ విద్యార్థులు సంబంధిత గ్రూపులకు సంబంధించిన పోటీ పరీక్షలకు సన్నద్ధం అవడానికి వారికి ఇతర జనరల్ నాలెడ్జ్ కి సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉండేలా అధునాతన సౌకర్యాలతో గ్రంథాలయం నిర్మాణం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని గిరిజన విద్యార్థినీ విద్యార్థులే కాకుండా గ్రూప్స్ ప్రిపేర్ అయ్యే విద్యార్థులు ఎవరైనా గ్రంథాలయంకు వచ్చి అందుబాటులో ఉన్న పుస్తకాలు చదువుకొని పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి అన్నారు ఐటీడీఏ నిధుల నుండి 35 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టే నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఐటీడీఏ పీవో బి రాహుల్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రంథాలయాలు సమాజ అభివృద్ధికి, విద్యార్థుల విజ్ఞాన వికాసానికి, యువత పోటీ పరీక్షల సన్నద్ధతకు ఎంతో కీలకమైన కేంద్రాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన గ్రంథాలయ సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్యార్థులు, యువత, ఉద్యోగార్థులు, పుస్తక ప్రియులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు ప్రజలకు మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించడంలో భాగంగానే ఈ నూతన గ్రంథాలయ భవన నిర్మాణాన్ని చేపట్టామని, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. మారుమూల ప్రాంతాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు ఇతర పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవడానికి అధునాతన సౌకర్యాలతో ముఖ్యంగా ఐటిడిఏ నిధులతో గ్రంథాలయం నిర్మాణానికి చేయూత అందించిన ఐటీడీఏ పిఓ రాహుల్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆమె అన్నారు. ఇతర కాంపిటేటివ్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థులు తప్పనిసరిగా గ్రంథాలయంలో అందుబాటులో ఉంచిన కాంపిటేటివ్ పరీక్షల పుస్తకాలను ప్రతిరోజు ఒక గంట సమయం కేటాయించుకొని చదువుకొని కాంపిటేటివ్ పరీక్షలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వీరబాబు, ఎమ్మార్వో వీరభద్రం, ఎంపీడీఓ శ్రీదేవి ,ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్ ప్రజా ప్రతినిధులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఉద్యోగులకు హెచ్ఆర్ఏ పెంపు, సిటీ అలవెన్స్ ఇవ్వాలి

**కలెక్టర్‌కు టీఎన్జీఓఎస్ వినతిపత్రం**

**కొత్తగూడెం, జూలై 17 ప్రభాతవార్త:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రస్తుతం అమలులో ఉన్న 13 శాతం ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ)ను 17 శాతానికి పెంచాలని, అలాగే సిటీ కాంపెన్సేషన్ అలవెన్స్ (సీసీఏ) మంజూరు చేయాలని కోరుతూ టీఎన్జీఓఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎ. రామారావు మాట్లాడుతూ, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌గా మారిన తర్వాత జీవన వ్యయం, ఇంటి అద్దెలు గణనీయంగా పెరిగాయని తెలిపారు. పెరిగిన ఖర్చులకు అనుగుణంగా హెచ్ఆర్ఏను 13 శాతం నుంచి 17 శాతానికి పెంచడంతో పాటు అర్హులైన ఉద్యోగులకు సిటీ కాంపెన్సేషన్ అలవెన్స్ అమలు చేయాలని కోరారు. ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓఎస్ జిల్లా నాయకులు ఉష, జాన్మియా షేక్, డి.వి.వి. రాజు తదితరులు పాల్గొన్నారు.

